**కాణిపాకం, అక్టోబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి, క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌లు అన్నారు. కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న 43వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలు 2024-2025 ఆదివారం ఘనంగా ముగిశాయి. జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు నల్లబోతుల ప్రవీణ్ ఆధ్వర్యంలో రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కట్టుబడి వున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జాతీయస్థాయిలో క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు రైల్వేలో రాయితీ పాసులు ఇప్పించేందుకు కృషి చేసా_మన్నారు. అలాగే శాఫ్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 4,039 పాఠశాలలకు క్రీడామైదానాలు లేవని తెలిపారు.గత వైకాపా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుగతో 119 కోట్లు రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేసిందన్నారు. అలాగే ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి అన్ని విధాలా తోడ్పాడునందిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశముందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రఖోఖో సంఘం కార్యదర్శి సీతారామరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,కార్యదర్శి శరత్, డీఎస్‌డీఓ బాలాజీ, కో కన్వీనర్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు గిరిధర్‌బాబు, ఐరాల జడ్పీటీసీ సుచిత్ర, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధు సూధన్ రావు, టీడీపీ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు హరిబాబునాయుడు, మాజీ జడ్పీటీసీ లతతో పాటు పలువురు పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా బాలుర జట్టు ప్రధమస్థానం**

కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలో ప్రకాశం జిల్లాకు చెందిన బాలుర జట్టు ప్రధమస్థానం సాధించింది.అలాగే అలాగే కృష్ణాజిల్లా బాలుర జట్లు ద్వితీయ స్థానం సాధించింది. అలాగే బాలికల జట్లులో తూర్పు గోదావరి జిల్లా ప్రధమస్తానం, శ్రీకాకుళం జిల్లా జట్లు ద్వితీయస్థాన సాధించింది.వీరికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌ల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

# ఇకపై అయ్యప్పభక్తులు విమానాల్లోను ఇరుముడి తీసుకెళ్లవచ్చు

## విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** అయ్యప్ప దీక్షాసమయంలో స్వామి వారి దర్శనంకోసం విమానంలో ప్రయాణించే భక్తులు ఇకపై ఇరుముడిని చెకిన్ బ్యాగేజిలో కాకుండా తమ వెంట తీసుకెళ్లవచ్చని కేంద్ర పౌరవిమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటివరకూ భద్రతా కారణాల రీత్యా ఇరుముడిని వెంట తీసుకెళ్లేందుకు అనుమతించలేదు. అయితే భక్తుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకుని వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకూ ఈ నిబంధననుంచి మినహాయింపునిస్తున్నట్లు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టుచేసారు. ఆ తర్వాత మీడియా సమావేశంలో కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసారు.

28-10Pg6exHMNWJQE.qxd:28-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:53 AM Page 1





# అతివేగంతో ఇంటిలోకి దూసుకెళ్లిన కారు

## ఇద్దరు దుర్మరణం, బిఎస్‌ఎఫ్ జవాన్‌కు తీవ్రగాయాలు

**హిందూపురం, అక్టోబరు 27 ప్రభాతవార్త:** స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో మోతుకపల్లి వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం సమీపంలోని పరిగి మండలం కాలువపల్లికి చెందిన బిఎస్‌ఎఫ్ జవాన్ ప్రవీణ్ కుమార్ తన కుమారుడి పుట్టువెంట్రుకలు తీయించే ఫంక్షన్ ఆదివారం ఏర్పాటు చేసుకుని సరుకులు తీసుకొనేందుకు తమ బంధువులైన బొజ్జప్ప, హిందూపురంకు చెందిన నరహరితో పట్టణానికి వచ్చారు. తిరిగి గ్రామానికి రాత్రి 11 గంటలు దాటిన తరువాత ఇండికా కారులో బయలుదేరగా మార్గమధ్యంలో మోతుకపల్లిలోని మలుపు వద్ద అతివేగంగా వస్తున్న వాహనం అదుపుతప్పి అశ్వత్థం కట్టను ఢీ కొని దాని వెనుక వున్న ఇంటిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో నరహరి అక్కడికక్కడే మృతి చెందగా బొజ్జప్పను



మృతి చెందిన నరహరి, బొజ్జప్ప(ఫైల్)

ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయాడు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్‌కుమార్‌ను బెంగుళూరుకు తరలించారు. కారు ఢీ కొని ఇళ్లు దెబ్బతినగా అందులో నివసిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. రోడ్డు మలుపులో స్పీడ్ బ్రేకర్లు వున్నప్పటికి కారు అతివేగంగా రావడంతో ఈ దుర్ఘటన జరిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నర్సుల సంఘం నాయకులు

# నర్సుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఏపిఎన్‌జిఓ అధ్యక్షుడు శివారెడ్డి

**గన్నవరం(కృష్ణా), అక్టోబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి చిత్తశుద్దితో కృషిచేస్తామని ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కె.వి.శివారెడ్డి హామీ ఇచ్చారు. ఏపిఎన్‌జిఓ సహకారంతో రాష్ట్రప్రభుత్వ నర్సుల సంఘం ఎన్నికల్లో ఏపిఎన్‌జివో అసోసియేషన్ బలపరచిన ప్యానల్ అభ్యర్ధులు విజయం సాధించటంతో ఆదివారం విజయవాడలోని గాంధీనగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్ళుగా ఎన్నికలు నిర్వహించుకోవటానికి అవకాశంలేని అస్తవ్యస్త పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రప్రభుత్వ నర్సుల సంఘం ఎన్నికలు సజావుగా నిర్వహించటం అనందాన్నిచ్చిందన్నారు. ఎన్నికలు నిర్వహించుకునేందుకు వస్తున్న ఇబ్బందులను సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకురాగా, సంబందిత అధికారులతో చర్చించి ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు తెలిపారు. సంఘంలోని పలువురు నిస్వార్ధనాయకులకు ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ మద్దతు తెలిపిందని, తమ అసోసియేషన్‌పై ఉన్న నమ్మకంతో తాము బలపరచిన అభ్యర్ధులను గెలిపించిన నర్సుళ్ళకు ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఏపిఎన్‌జిఓ రాష్ట్ర సహాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, ఉపాధ్యక్షులు జే. మాధవ్, డివి.రమణ, ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షులు ఏ.విదాసాగర్, కార్యదర్శి డిఎస్ఎన్.రెడ్డి, చిత్తూరుజిల్లా జేఏసి అధ్యక్షులు సురేష్ వివిధ జిల్లాల నర్సింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**నర్సుల సంఘం నూతన కార్యవర్గం:** నర్సుల సంఘం రాష్ట్రఅధ్యక్షురాలిగా ఎస్.రాధమ్మ (చిత్తూరుజిల్లా), ప్రధానకార్యదర్శిగా ఎస్.కోటమ్మ (నరసరావుపేట జిల్లా), ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి ముంజేష్(ఒంగోలు), గోవిందుశాంతిభవాని (కర్నూలు), పుప్పాల లత(అనంతపురం), విపి చంద్రసాయి (విజయ నగరం), సంయుక్తకార్యదర్శిగా యం.దయా వతమ్మ(పశ్చిమగోదావరి), కార్యనిర్వాక కార్యదర్శిగా పి.జాన్సన్‌రాణి(విజయవాడ), కోశాధి కారిగా టి.గంగాభవాని(విశాఖ)లు ఎన్నికయ్యారు. వీరితోపాటు ఇంతకుముందు ఉన్న పాతజిల్లాల పరిధిలోని 13 జిల్లాలకు ఎగ్జిక్యూటివ్ సభ్యులు కూడా ఓటింగ్ ద్వారానే ఎన్నికయినట్లు నాయకులు తెలిపారు.

# శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 20వేల మంది దర్శనం

## సత్ఫలితాలనిస్తున్న సంస్కరణలు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆలోచనలు, ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సంస్కరణలు సత్ఫలితాలనిస్తుంది. రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జనం సందడి

గతంలో మ్యానువల్ విధానాలకు స్వస్తి చెప్పారు. అంతేకాకుండా దళారుల దందాకు అడ్డుకట్ట వేసారు. అన్ని సేవలను ఆన్‌లైన్ చేసారు. దాంతో వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకుంటున్నారు. భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నారు.

**భక్తులతో కిట కిట:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో చేస్తున్నట్లు ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 4వేల మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేలు మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 95 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 13 జరిగాయి. అర్చనలు 155, గోపూజలకు 65 మంది దీపారాధన 50 హో మాలు 8 జరిగినట్లు అధికారులు వివరించారు.

# ఎవ్వరికి ఇబ్బంది లేకుండా రహదారుల నిర్మాణం

## ఫ్లై ఓవర్లు, లిఫ్ట్ ద్వారా ఆలయానికి చేరుకునే అవకాశం

### పరిశీలించిన ఇఓ, ఇంజనీరింగ్ అధికారులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు సన్నిధివీది నుంచి నాలగవగేటు ద్వారా ఆల యానికి వస్తున్నారు. అయితే సన్నిధివీధిలో మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది. కాబట్టి ఇప్పటినుంచే ప్రత్యామ్నాయంను తిరుపతి ఆర్‌జెసి, శ్రీకాళహ స్తీశ్వరాలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలిస్తున్నారు. గతం లో ఇఓగా భ్రమరాంబ ఉన్నపుడు పరిశీలించిన రహదారిని ఆదివారం ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ ఇఇ




కొత్తగా దేవస్థానం రోడ్డు నిర్మించే స్వర్ణముఖి నదీ తీరం

మురళీధర్‌రెడ్డి, డిఇఇశ్రీనివాసులురెడ్డి వారి సహచరులతో కలసి స్వర్ణముఖి తీరం, భక్తకన్నప్ప కొండ, సన్నిధివీధుల్లో పరిశీలనలు జరిపారు. సన్నిధివీధికి ఇబ్బంది లేకుండా దళారుల బారిన భక్తులు పడకుండా సరాసరి ఆలయానికి వచ్చే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. ఈ నేపధ్యంలో జలవినాయకుని ఆలయం సమీపంలోని వంతెన దక్షిణాన స్వర్ణముఖి నదీ తీరాన పూర్వ కాలం ఆనకట్ట నిర్మించి ఉన్నారు. దాని పక్కన ఓ స్టార్ హోటల్ నిర్మించారు. ఈ ఆనకట్టపై నుంచి టూరిస్టుబస్టాండు వరకు ఆనకట్టపైనే 56 అడుగుల రోడ్డును నిర్మించాలని పరిశీలించారు. ఆనకట్ట వెంబడి సుమారు ఒక కిలో మీటర్‌కు పైగా అధికారులు నడచి పరిశీలించారు.

**ఫ్లై ఓవర్ నిర్మాణానికి ప్రతిపాదన:** శివం టు శివం రోడ్డు నిర్మాణం జరిగే బైపాస్ రోడ్డు నుంచి జలవినాయక ఆలయం సమీపంలోని వంతెన వరకు రోడ్డు వస్తుంది. అక్కడ నుంచి దక్షిణంవైపు రోడ్డు నిర్మించాలని అలా టూరిస్టుబస్టాండు వరకు తెచ్చి అక్కడ నుంచి ఫ్లైఓవర్ నిర్మాణానికి పరిశీలించారు. టూరిస్టుబస్టాండునుంచి కన్నప్ప కొండ మీదకు ఫ్లైఓవర్ నిర్మించి అక్కడ నుంచి త్రినేత్ర అతిధి గృహం వద్దకు ప్రత్యేకంగా లిఫ్టులు ఏర్పాటు చేయుటకు పరిశీలించారు. ఆలయం వద్ద నిత్యం దళారుల దందా ఆరోపణలు చోటు చేసుకున్నాయి. ఈ ఆరోపణలను పరిష్కరించుటకు ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తామని భరోసా ఇస్తున్నారు. ఇక వాహనాలు కొండపైకి మళ్ళించి అక్కడ వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ నుంచి దక్షిణ గోపురం నుంచి ఆలయం లోని వెళతారు. అయితే వివిఐపిలు మాత్రం నాలగవ గేటు నుంచే ప్రవేశిస్తారు. ఇలా రూపకల్పన చేస్తున్నారు. ఇక్కడ భక్తుల సదుపాయాలు, అలాగే వివిఐపిలకు అనుకూలంగా ఏర్పాట్లుపై దృష్టి సారించారు.

# దుర్గమ్మఆలయంలో 30న శ్రీ మహాలక్ష్మి యాగం

## వేదోక్తంగా సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఈనెల 30న ధనత్రయోదశి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రు.1000ల రుసుము గల ఈటికెట్లతో ఉదయం 8గంటలకు దంపతులు నూతన యాగశాలలో జరిగే ఈ యాగంలో పాల్గొనాలని తెలిపారు.

**దుర్గమ్మవారి సేవలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి:** దుర్గమ్మవారిని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పీయూష్‌కుమార్ తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన సేవలను అర్చకస్వాములు నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణం వంటి మంత్రోచ్ఛారణలతో స్వామివారికి పూజాదికాలు



దాతల వద్ద నక్లెస్‌ను అందుకుంటున్న ఇఓ కెఎస్ రామారావు,రాష్ట్ర ఆర్థికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పీయూష్‌కుమార్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమరి ్పంచారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మకు నెక్లెస్ కానుక:** బెజవాడ దుర్గమ్మవారి అలంకరణ నిమిత్తం విజయవాడకు చెందిన మురిగిపూడి వేంకటేశ్వరరావు, మరియు కుటుంబ సభ్యులు 22.5 గ్రాముల బరువైన బంగారు ఫ్యాన్సీ నెకె ్లస్‌ను ఆదివారం ఇఓ కెఎస్ రామారావు కు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**అలరించిన గానామృత నీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై ఆదివారం హైదరాబాద్‌కు చెందిన వాగ్దేవి మ్యూజిక్ అకాడమి ఆచార్యులు నాదెళ్ళ సీతారత్నం తమ శిష్యబృందంతో కలిసి అందించిన గానామృత నీరాజనం భక్తులను అలరించింది. జయజయవైష్ణవి, దుర్గాదేవి మాతా, హిమగిరి తనయే, ఎందుకయా సాంబ శివా తదితర కీర్తనలను హృద్యంగా ఆలపిస్తూ ఆహుతుల మన్ననలందుకున్నారు.

# భక్తుల ఇలవేల్పు వాడపల్లి వెంకటేశ్వర స్వామి

## స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

### వాడపల్లి వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** భక్తుల ఇలవేల్పే కాకుండా కోరిన కోర్కెలు తీర్చే ఏడు శనివారాల దేవుడు వాడపల్లి వెంకటేశ్వర స్వామి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపల్లి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణోత్సవానికి సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

అంగరంగ వైభ వంగా స్వామి బ్రహోత్సవాలు నిర్వహించడానికి కృషి చేసు ్తన్న నాయకులకు, దేవస్థానం అధి కారులకు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెం కటరాజు, కాయ జగన్నాథం, ఏపుగంటి వెంకటే శ్వరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, మైగపుల గురవయ్య రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి

## తెలంగాణ నుంచి ఏపి క్యాడర్‌కు వెళ్లిన ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు27:** తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వెళ్లిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కాటా ఆమ్రపాలిని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీ ఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి జిఏడీ శాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమిం చారు. కార్మిక శాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవన చేశారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ నుంచి ఏపీ కేడర్‌కు వచ్చిన రోనాల్డ్ రోజ్‌కు పోస్టింగ్ ఇంకా దక్కలేదు.

# వరద సహాయనిధికి 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ కోటి విరాళం

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబును 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రవేట్ లిమిటెడ్ ఎండీ సంజయ్ గోయెంకా సంస్థ డైరెక్టర్ అశిష్: గోయెంకా ఆదివారం కలుపుకున్నారు.

ఇటీవల ఏపీలో వరద భీభత్సం సృష్టించిన నేపథ్యంలో వరదబాధితుల సహాయార్థం వారు రూ.1కోటిని విరాళంగా చెక్ రూపంలో అందించారు.

చంద్రబాబు తన ఎక్స్ వేదికలోని ఖాతా తెలియజేసారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ పామాయిల్ శుద్ధిరంగంలో అగ్రగామి కంపెనీగా ఉందని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ సౌకర్యం తో రూ.300కోట్లు పెట్టుబడి పెట్టెందుకు సిద్దంగా ఉన్నారని, తద్వారా రాష్ట్రంలో తమ వ్యాపార విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నారని వివరించారు.



ఏపీ సీఎం చంద్రబాబు వరద సహాయనిధికి కోటి విరాళం 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రవేట్ లిమిటెడ్ కోటి విరాళం అందిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత ఇంద్రసేన్‌రెడ్డి కన్నుమూత

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో తీవ్రవిషాదం చోటు చేసుకుంది. ఆపార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి(81) కన్ను మూశారు. ఆయనకు భార్య అరుణ, కుమారుడు డాక్టర్ వెంకటప్రసాద్‌రెడ్డి, కుమార్తె డాక్టర్ అంజన ఉన్నారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరి స్థితి విషమించి ఆదివారం మధ్యాహ్నం సోమాజిగూడలోని ఓ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ విష యాన్ని కుటుంబసభ్యులు ప్రకటించారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన ఇంద్ర సేనారెడ్డికి ఇందిరాగాంధీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఎన్నికై అనంతరం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక



పదవులు నిర్వహిస్తూ తుదిశ్వాస వరకు ఆపార్టీలో కొనసాగారు. ఆయన యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఎపి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, ఎఐసిసి మెంబర్‌గా, ఎపి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా, ఎపిఐడిసి చైర్మన్‌గా పలు బాధ్యతలు నిర్వహించారు. కాగా ఇంద్రసేనారెడ్డి మరణవార్త తెలిసిన కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు మంగళవారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్.హరినాథ్‌రెడ్డి తెలిపారు. అంతకు ముందు నల్లకుంటలోని ఆయన స్వగృహంలో ఉదయం 8గంటలకు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం అయన అంతిమయాత్ర మహాప్రస్థానం వరకు కొనసాగనుంది.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిపిన ప్రఖ్యాత తమిళ దర్శకుడు,నటుడు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను తమిళ నటుడు, దర్శకుడు, నిర్మాత పార్దిబన్ ఆదివారం జనసేన కార్యాలయంలో కలుసుకున్నారు. వ్యక్తిగతంగా పార్దిబన్‌కు పవన్ అభిమాని, సన్నిహితుడు, విజయవాడకు తరచు వివిధ పనులపై వచ్చే పార్దిబన్ పవన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నారని తెలిసి, అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్దిబన్‌ను పవన్ కళ్యాణ్‌ను ఘనంగా సత్కరించారు. పలు జ్ఞాపికలు బహుకరించారు. పార్దిబన్ కుడా పవన్‌కు జ్ఞాపికను అందించారు. అంతే కాకుండా తన ముఖ చిత్రంతో కూడిన ఓ పుస్తకాన్ని కుడా బహుకరించారు. ఈ బేటీకి సంబంధించిన ఫోటొలను జనసేన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.





# నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబరు 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తున్నాయి. 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాలులోనే ఉభయసభల సభ్యులు సమావేశం అవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటినుంచి ఇప్పటివరకూ వివిధ అధికరణాలు చట్టాల్లో జరిగిన మార్పులు చేర్పులకు సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గతంలో నవంబరు 26వ తేదీని జాతీయ న్యాయదినోత్సవంగా నిర్వహించేవారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని ఆరోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబరు 26 నాటికిరాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75ఏళ్లు పూర్తవుతుంది. ఈనేపథ్యంలో ఆరోజున పార్లమెంటు ఉభయసభలను ప్రత్యేకించి సమావేశపరచాలని కేంద్రం నిర్ణయించింది.

# యువ న్యాయవాదులకు సరైన జీతాలివ్వాలి

## సీనియర్లకు చీఫ్ జస్టిస్ సూచన

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** న్యాయవాదులు తమ వద్దకు శిక్షణ నిమిత్తం వచ్చే యువ లాయర్లకు సరైన పారితోషికాలు ఇవ్వడంనేర్చుకోవాలని సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తిజస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. న్యాయరంగం అత్యం



త క్లిష్టమైనదని, యువ లాయర్లకు తొలిరోజుల్లో పడే పునాదే వారి భవితను చివరివరకూ నడిపిస్తుందని అన్నారు. న్యాయవాద వృత్తిలోకి వస్తే తొలిరోజుల్లోనే పెద్దమొత్తాల్లో జీతాలు రావని, కష్టపడటం చేసేపనిలో చిత్తశుద్ధి కనిపించడం వంటివినేర్పించి ఈ రంగంలో నిలబడలేఆ యువ లాయర్లనుప్రోత్సహించడం అవసరం. ఎంతో నేర్చుకోవాలనే తపనతో వారు వస్తారు. ఎన్నో విషయాలను వారు పంచుకోవాలనుకుంటారని, ఈవిషయంలో ఒకరికొకరు సహకరించుకుంటూ వెళ్లాలని, వారి వేతనాలు పారితోషికాల విషయంలో వ్యవస్థాపరంగానూ తప్పనిసరిగా కొన్ని మార్పులు రావాలన్నారు. శాస్త్రీయ సంగీత కళాకారిణి అయిన మా అమ్మ నన్ను అప్పు డప్పుడూ ముంబయిలోని ఆకాశవాణి స్టుడియోకు తీసుకెళ్లేదని, అప్పుడు తాను మూడు, నాలుగు తరగతుల్లో ఉన్నానని గుర్తుచేసుకున్నారు. మా కుటుంబం ఢిల్లీకి వచ్చాక కాలేజి రోజుల్లో అక్కడి ఆకాశవాణిలో స్వర పరీక్షలో ఎంపికై హిందీ, ఆంగ్లభాషల్లో వ్యాఖ్యాతగా కార్యక్రమాలు నిర్వహించానని చీఫ్ జస్టిస్ తెలిపారు. ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అంటూ ప్రముఖ న్యూస్ ప్రెజెంటర్లు దేవకీ నందన్‌పాండే,పమేలా సింగ్, లోతికా రత్నం వంటి వారు చదువుతుంటే ఆసక్తిగా వినాలనిపించేదని ఆ గాత్రాలు మనం ఎప్పటికి మరువలేమన్నారు.

# బెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యం

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**కోల్‌కత్తా, అక్టోబరు 27:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేయడమే తమకు ముందున్న పెద్ద లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. కోల్‌కత్తాలో పర్యటన సందర్భంగా బిజెపి క్రేజులోని నిర్మించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తక్షణమే అరికట్టాలని కోరారు. బంగ్లాదేశ్‌నుంచి చొరబాట్లు, అవినీతి ఆగాలంటే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. బెంగాల్‌లో మహిళలకు భద్రత లేదని చెప్పడానికి సందేశ్‌ఖాళీ హింస, ఆర్జీకర్ ఆసుపత్రి సంఘటనలే నిదర్శనమన్నారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు అక్రమ వలసలను పెరగడం వల్ల దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేసారు. అక్రమ చొరబాట్లను ఆపినప్పుడే



పశ్చిమబెంగాల్‌లో శాంతి నెలకొంటుం దన్నారు. అక్రమ వలసలు ఇండో బంగ్లా శాంతిని భగ్నం చేస్తాయని వీటిని నివారించాలంటే బెంగాల్ ప్రజలు 2026 ఎన్నికల్లో బిజెపిని గెలిపిం చాలని మా ప్రభుత్వం మాత్రమే అక్రమ వలసలను నిరోధించగలదని అమిత్‌షా పేర్కొన్నారు. బెంగాల్‌లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్టులు ముఖ్యమన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీనిసంబంధాలు మెరుగుపరచడంలో ఈ రేవులు కీలకపాత్ర పోషిస్తాయని, వాణిజ్య సంబంధాలు మెరుగుపరుస్తాయన్నారు. బెంగాల్ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం దోచుకుంటున్నదన్నారు.గత పదేళ్లలో కేంద్రం 56వేల కోట్ల నిధులను రాష్ట్రానికి ఇచ్చిందన్నారు. పశ్చిమబెంగాల్‌లోని భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని పెట్రాపోల్ ల్యాండ్‌పోర్టులో కొత్త ప్యాసింజర్‌టర్మినల్ భవనం, కార్గోగేట్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్టువద్ద ట్మెనల్ భవన నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చించారు.

# దీపావళి తర్వాతే జార్ఖండ్‌లో మోడీ ప్రచారం

**రాంచి, అక్టోబరు 27:** జార్ఖండ్‌లోజరిగే అసెంబ్లీ ఎన్నికలకు దీపావళి తర్వాతనుంచే ప్రధానిమోడీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టనున్నారని బిజెపి చెపుతోంది. నవంబరు ఒకటినుంచి నవంబరు 10వరకూ ఎన్నికల ర్యాలీలకోసం ప్రధాని మోడీతో సహా అందరు స్టార్ క్యాంపెయినర్లకు సమయం కేటాయించాలని పార్టీ సన్నాహాలు చేస్తోంది. జార్ఖండ్‌లో దీపావళి తర్వాత బిజెపి స్టార్ క్యాంపెయినర్ ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాలు ఎన్నికల ర్యాలీలు జరుగుతాయి. ప్రధానమంత్రి ఆరు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనేలా బిజెపి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పార్టీలోని ఆరు సంస్థాగత విభాగాల్లోను ప్రధాని



ఎన్నికల సభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. కొంతకాలం క్రితమేప్రధానిమోడీ రాష్ట్రంలో రెండుర్యాలీలు నిర్వహించారు. గడచిన నవంబరు 15న జంషెడ్‌పూర్‌లో ప్రధాని మోడీ తన మొదటి ర్యాలీ నిర్వహించారు. రెండో ర్యాలీ అక్టోబరు రెండున హజారీబాగ్‌లో జరిగింది. బిజెపి పరివర్తన్ యా త్రను ఆయన రాష్ట్రంలో ముగించారు. బిజెపి అగ్రనేత అమితషా సాహిబ్‌గంజ్, గిరిడిలో ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు.రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం అవినీతి బంగ్లాదేశ్ చొరబాట్లు వంటి వివిధ సమస్యలు ప్రధాని మోడీ అమిత్‌షాల ప్రచారాస్త్రాలుగా ఉండనున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దీనితోపాటు పేపర్ లీక్ ఉదంతం కూడా ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఉంది.

# మహారాష్ట్రలో కాంగ్రెస్ మూడో జాబితా విడుదల

## 16 మందితో కలిపి మొత్తం 85 మంది అభ్యర్థుల వెల్లడి

**ముంబయి, అక్టోబరు 27:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే దేశవ్యాప్తంగా అందరి ఫోకస్ ఇక్కడే ఉంటుంది. రాష్ట్రంలోని మహావికాస్ అగాఢి, మహాయుతి పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమతమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించేసాయి. కాంగ్రెస్ పార్టీ తమ తరపున పోటీచేసే అభ్యర్థులమూడోజాబితాను విడుదలచేసింది. ఈ జాబితాలో16 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించారు. మొత్తం మూడుజాబితాలతో కలిపి కాంగ్రెస్ ఇప్పటివరకూ 87 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. మూడో జాబితాలో డిగ్రాస్ నుంచి మాణిక్‌రావ్ ఠాక్రే పోటీలో ఉన్నారు. బాంద్రా వెస్ట్‌నుంచి ఆసిఫ్‌జకారియా, అంధేరి వెస్ట్‌నుంచి సచిన్ సావంత్‌లకు పార్టీ టికెట్లు ఇచ్చింది. మాలెగాంవ్ సెంట్రల్‌నుంచి కాంగ్రెస్ ఎజాజ్‌బేగ్‌కు ఛాన్స్ ఇచ్చింది. సమాజ్‌వాదీపార్టీ ఈ సీటుకోసం పట్టుబడుతోంది.గతంలో కాంగ్రెస్ తన జాబితాలో 23 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించగా తొలిజాబితాలో 48 మందిని ప్రకటించింది. మరోవైపు ఎంవిఎ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకానికి సంబంధించి, ఫార్ములా ప్రకటించింది. ఠాకరే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ శరద్‌చెరో 85 స్థానాల్లో పోటీ చేస్తాయి,కొన్ని సీట్ల విషయంలో ఇంకా ప్రతిష్టంభన నెలకొంది. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబరు 20న జరుగుతుంది. ఓట్ల లెక్కింపు అదేనెల 23న జరిపి ఫలితాలు కూడా అదేరోజు వెల్లడిస్తారు.



# క్షీణిస్తున్న ఖమైనీ ఆరోగ్యం.. వారసత్వ పగ్గాలపై మెజ్తాబా పేరు..

**టెహ్రాన్, అక్టోబరు 27:** ఇరాన్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధవిమానాలతో విరుచుకుడుతున్న క్రమంలో ఇపుడు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనికి సంబంధించిన ఆరోగ్య సమాచారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించిందన్న ప్రచారం భారీగా సాగుతోంది. వారసుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేదానిపై చర్చలుజరుగుతున్నట్లు సమాచారం. 1989లో రుహోల్లా ఖొమైనీ మృతి తర్వాత ఆ దేశ సుప్రీం లీడర్‌గా అలీఖమేనీ బాధ్యతలుచేపట్టారు. ఆయనకు ప్రస్తుతం 85 ఏళ్లు. వాస్తవానికి ఆయన వారసుడిగా భావించినిబ్రహీం రైసీ ఇటీవల హెలికాప్టర్‌ప్రమాదంలో మరణించారు. దీనితో ఖమేనీ తర్వాత ఎవరు అనే చర్చ రాజుకుంది. తాజాగా ఆలిఖమేని రెండోకుమారుడు మెజ్తాబా(55) వారసుడిగా బాధ్యతలు స్వీకరించవచ్చని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ఎలా స్పందించాలనే దానిపై జరుగుతున్న చర్చల సమ



యంలో ప్రచారం మొదలయింది. దీనిపై ఇరాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన దాడులపై స్పందించిన ఖమేనీ ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలని, ప్రజలు దేశానికి మేలుజరిగే అనువైన మార్గం అధికారులే నిర్ణయించాలని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్‌చేస్తున్న దారుణ చర్యలను తక్కువచేసి చూడవద్దనిఅదే సమయంలో అతిగా భావించవద్దని చెప్పారని సమాచారం. టెహ్రాన్ తోపాటు ఇలామ్, కుజెస్థాన్‌ప్రావిన్సుల్లోని 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్‌దళాలు దాడులుచేసాయి. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా 100 యుద్ధవిమానాలు, డ్రోన్లతో అక్కడి క్షిపణి డ్రోన్ వ్యవస్థలకు భారీ నష్టం కలిగించినట్లు ఇజ్రాయెల్ ఐడిఎఫ్‌ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. అలాగే దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయల్ రాజధాని సమీపంలో ఉగ్రదాడి జరిగింది. టెల్ అవీవ్‌దగ్గర ఒకబస్టాండ్‌లోకి ట్రక్కుదూసుకువచ్చి పలు వాహనాలను ఢీకొన్నది. సుమారు 35 మంది గాయపడగా పలువురు విషమపరిస్థితిలో ఉన్నారు. గిల్లాట్‌బేస్ బయట జరిగిన ఈచర్యతో అక్కడే ఉన్న సాయుధ బలగాలు ట్రక్కుడ్రైవర్‌ను మట్టుబెట్టాయి.



# మెక్సికోలో ఘోర ప్రమాదం

## 19 మంది మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**మెక్సికోసిటీ, అక్టోబరు 27:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 19మంది మృతిచెందారు. మెక్సికోలోని సెంట్రల్ స్టేట్ జకాటెకాస్‌లోని హైవేపై ఒక బస్సు ప్రమాదానికి గురైందని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో 19మంది అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రయాణీకులతో వెళుతున్న ఈ బస్సు మక్కా వెళుతున్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి ఢీకొంది. వెంటనే బస్సు, ట్రాక్టర్ రెండూ కూడా కాలువలో పడిపోయాయి. జకాటెకాస్ గవర్నర్ డేవిడ మాన్రియల్ ప్రమాదంలో ముందు 24 మంది మృతి చెందారని చెపితే రాష్ట్ర అటార్ని జనరల్ కార్యాలయం తర్వాత ఈ ఘటనలో 19 మంది మాత్రమే మరణించారని, ఆరుగురు గాయపడినట్లు వెల్లడించింది.

స్థానిక ప్రభుత్వ అధికారి మాట్లాడుతూ ప్రమాదం దరిమిలా కాలువలో నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అటార్నిజనరల్ కార్యాలయం వివరాల ప్రకారం ప్రమాదానికి గురైన బస్సు యుఎస్ మెక్సికో సరిహద్దులోని చివావా రాష్ట్రంలోని క్యూడాడ్ జువార్జ అనే నగరానికి వెళుతున్నట్లు తేలింది.



# ట్రామీ తుఫాన్‌తో ఫిలిప్పీన్స్ అతలాకుతలం

## 130కి చేరిన మృతుల సంఖ్య

**మనీలా, అక్టోబరు 27:** ఫిలిప్పీన్స్‌లో ట్రామీ తుఫాను బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. జలమయమైన పలు ప్రాంతాలకు ప్రధాన భూభాగంతో సంబంధాలు తెగిపోయాయి. టెలిఫోన్ లైన్లు ధ్వంసమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు ప్రాంతాలు అంధకారంతో మగ్గుతున్నాయి. అయితే, ఈ పరిస్థితి సహాయక చర్యలకు కూడా ఆటంకంగా మారింది. ట్రామీ ప్రభావంతో వరదల్లో కొట్టుకుపోయి కొందరు, కొండచరియలు విరిగిపడి మరికొందరు, విద్యుత్ షాక్ తదితర ప్రమాదాలతో ఇంకొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు ట్రామీ కారణంగా మరణించిన వారి సంఖ్య 130కి చేరింది. పలువులు గల్లంతయ్యారు. లక్షలాది మంది ఇళ్లు, వాకిళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ ప్రకృతి విపత్తు తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం సహాయక చర్యలు వేగవంతం చేసింది. పలు ప్రాంతాల్లో దాదాపు 10 అడుగుల బురదమట్టి పేరుకుపోయింది. బండరాళ్లు, శిథిలాలు గుట్టల్లా పోగయ్యాయి. ఆ బురద, శిథిలాలను తొలగిస్తూ తప్పిపోయిన వారి కోసం వెతుకుతున్నారు. దాంతో శవాలు బయట పడుతున్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు: 45 మంది మృతి

**టెల్అవీవ్, అక్టోబరు 27:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు ఉత్తర గాజాపై విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో సుమారు 45 మంది మృతి చెందినట్లు సమాచారం. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 35 మంది మృతి చెందారు. అదేవిధంగా ఓ ఇంటిపై జరిగిన మరో దాడిలో 10 మంది మృతి చెందగా.. అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. తాజా దాడులపై కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ (సిఎఐఆర్) స్పందించింది. గాజాపై దాడులను విరమించి, సాధారణ పౌరుల ప్రాణాలు కాపాడాలని అమెరికాను కోరింది. ఈ దాడులను ఐడిఎఫ్ సైతం ధ్రువీకరించింది. హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఈ దాడులు చేసినట్లు తెలిపింది. మరోవైపు.. ఈ దాడులను జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. 'ఈ దాడులు అంతర్జాతీయ



మానవతా చట్టాలకు కఠోరమైన సవాలు. అమాయక పౌరులు లక్ష్యంగా దాడులు చేయడం దారుణం' అని ఎక్స్ వేదికగా పేర్కొంది. మరోవైపు బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని రెండు భవనాలను ఖాళీ చేయాలని లెబనాన్ నివాసితులకు ఇజ్రాయెల్ దళాలు సూచించాయి. ఆ ప్రాంతం లక్ష్యంగా వైమానిక దాడులు చేయనున్నట్లు తెలిపాయి.

# సల్మాన్ బహిరంగ క్షమాపణ చెపితే సరిపోతుంది

## రైతునేత రాకేష్ తికాయత్ సూచన

**ముంబయి, అక్టోబరు 27:** బాలివుడ్‌స్టార్ హీరో సల్మాన్‌ఖాన్‌కు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి వస్తున్న బెదిరింపుల క్రమంలో రైతు నాయకుడు రాకేశ్ తికాయత్ మాట్లాడుతూ బిష్ణోయ్ తెగకు బహిరంగ క్షమాపణలు చెపితే ప్రమాదం తప్పేఅవకాశం ఉంటుందని అన్నారు. బిష్ణోయ్ తెగతో సల్మాన్‌కు ఎప్పటినుంచో వివాదం నడుస్తోందని, ఇదొక వ్యక్తి సమస్యకాదని, ఒక తెగ నమ్మకాలకు సంబంధించినదని అందుకే సల్మాన్ ఇప్పటికైనా బిష్ణోయ్‌లకు సంబంధించి ఏదైనా ఆలయానికి వెళ్లి గతంలో తానుచేసిన తప్పునకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. దీనివల్ల వారిలో ఆయనపై ఉన్న కోపం పోతుందని, లేదంటే ఈ సమస్య ఆగదని ఆయన ప్రాణాలకు ముప్పుతెస్తుందని తికాయత్ ఆం



దోళన వ్యక్తంచేసారు. లారెన్స్ గ్యాంగ్ దుర్మార్గులని జైల్లో ఉండి అంతా నడిపిస్తున్నారన్నారు. ఆతడు ఎప్పుడు ఎవరికి ఏరకంగా హాని తలపెడతాడో తెలియదని క్షమాపణ కోరితే విభేదాలు సమసిపోయి ప్రశాంతంగా ఉండవచ్చని సల్మాన్‌కు సూచించారు. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే లారెన్స్ గ్యాంగ్‌నుంచి సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్నాయని తెలిసిందే. బాంద్రాలోని గెలాక్సీ అపార్టుమెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులుజరిపారు.

ఇటీవల ఎన్సీపీనేత బాబా సిద్ధికీ దారుణ హత్యకు గురయ్యారు. మేమే చేసామని లారెన్స్ ముఠా ప్రకటించుకుంది. సల్మాన్ నివాసం వద్ద మహా రాష్ట్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. ఇపుడు సల్మాన్ బుల్లెట్ ప్రూఫ్ కారు కొనుగోలు చేసాడు. సల్మాన్ తండ్రి సలీమ్‌ఖాన్ మాట్లాడుతూ బొద్దింకలను చంపడం కూడా సల్మాన్‌కు తెలియదని, జంతువులను ప్రేమిస్తాడని, క్షమాపణ చెపితే తప్పుచేసినట్లు అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించడంతో మరింత ఉద్రిక్తతలు పెరిగాయి.

# బాంద్రా స్టేషన్‌లో తొక్కిసలాట

## తొమ్మిది మందికి తీవ్ర గాయాలు

**బాంద్రా టెర్మినస్(ముంబయి), అక్టోబరు 27:** దీపావళి పండుగ కోసం జనం సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వే స్టేషన్లకు పోటెత్తారు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని రైల్వేస్టేషన్లు క్రిక్కిరిసిపోయాయి. దాంతో ముంబయిలోని బాంద్రా టెర్మినస్‌లో ఆదివారం ఉదయం భారీ తొక్కిసలాట జరిగింది. ఈఘటనలో తొమ్మిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వందలాదిమంది ప్రయాణీకులు బాంద్రా టెర్మినస్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్‌వన్‌పై వేచి ఉండగా బాంద్రానుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు వెళ్లాల్సిన నంబరు 22921 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫామ్ మీదికి వచ్చింది.

దాంతో జనం ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పరుగులు తీసారు. దాంతో తొక్కిసలాట జరిగింది. ఈ తెల్లవారుఝామున 5.56 గంటలకు ఈ సంఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన తొమ్మిదిమందిని రైల్వే భద్రతా సిబ్బంది, జనరల్ పోలీసులు హుటా హుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరిద్దరి ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉంది. ప్లాట్‌ఫామ్ నంబర్‌వన్‌పై ప్రయాణీకులు పోటెత్తడం, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్కడికి రాగానే తోపులాట జరిగిన విడియోలు ఎకుకవ సంఖ్యలో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ప్రయాణీకుల్లో మరింత అలజడి చోటుచేసుకుంది.

# కాన్పూర్‌లో శవమై తేలిన ఢిల్లీ బిజినెస్‌మెన్ భార్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** కాన్పూర్‌లో ఒక మేజిస్ట్రేట్ బంగ్లా సమీపంలో ఒక మహిళ మృతదేహానిన బయటపడటం తీవ్ర కలకలం సృష్టించింది. సదరు మహిళ ఢిల్లీ వ్యాపారవేత్త భార్యగా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను హత్యచేసిన జిమ్‌ట్రైనర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. నార్త్‌కాన్పూర్ డిసిపి శ్రవణకుమార్‌సింగ్ మాట్లాడుతూ కాన్పూర్‌లోని రాయ్ పూర్వాలో ఉన్న ఒక మేజిస్ట్రేట్ ఇంటివద్ద తాజాగా ఓ పనికోసం తవ్వకాలు చేపట్టారు. ఈ సందర్భంగానే ఒక మహిళ మృతదేహం కనిపించింది. పోస్టుమార్టం చేయగా ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త భార్య ఏక్తాగా గుర్తించామని, అయితే ఏక్తా కనిపించడంలేదని భర్త గత జూన్‌లో పోలీస్ ఫిర్యాదు చేసారని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. జిమ్‌ట్రైనర్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు గుర్తించామని, పోలీసుల దర్యాప్తులో భాగంగా అతడే ఆమెను హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఏక్తాజూన్ నాలుగో తేదీన నిందితుడు విమల్‌సోనీని కలిసేందుకు జిమ్‌కు వచ్చింది. విమల్‌సోనికి పెళ్లి నిశ్చయం అయినట్లు తెలుసుకుంది. దీనితో వీరిమధ్య వాగ్వాదంజరిగింది. ఇద్దరుకలిసి కారులో బయటకు వెళ్లారు. అప్పటికి కొనసాగడంతో ఆగ్రహానికి లోనైన విమల్ ఆమెను తలపై కొట్టడంతో స్పృహకోల్పోయింది. తర్వాత ఆమెను హత్యచేసి అక్కడ పాతిపెట్టినట్లు అంగీకరించాడని డిసిపి తెలిపారు. నిందితుడివద్ద ఫోన్ లేకపోవడంతో దర్యాప్తు ఆలస్యం అయిందని, ఇదే సమయంలో మహిళ ధరించినాభరణాలు ఆతడు తీసుకున్నాడా లేదా అనేది నిర్ధారణ జరగాలని, అసలు వీరి పరిచయంపైనా వివరాలు సేకరించాల్సి ఉందని డిసిపి తెలిపారు.

# ఇంధన తయారీ కేంద్రాలే టార్గెట్.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ కీలకదాడులు



**జెరూసలేం, అక్టోబరు 27:** ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు శనివారం తెల్లవారుజామున జరిపిన దాడుల్లో ఇరాన్ క్షిపణి కార్యక్రమాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఆ దేశ క్షిపణుల్లో వినియోగించే ఘన ఇంధన మిశ్రమాన్ని తయారుచేసే డజనుకుపైగా ప్రదేశాలను ధ్వంసం చేశాయి. ఇక్కడి పరికరాలను ఇరాన్ సొంతంగా తయారుచేయలేదు. వీటిని చైనా లేదా మరేదైనా దేశం నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. టెహ్రాన్‌లోని అణుశక్తి కేంద్రానికి రక్షణగా ఉన్న ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థను కూడా దారుణంగా దెబ్బతీసినట్లు సమాచారం. ఇక పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్ లో డ్రోన్ల తయారీ యూనిట్‌ను ధ్వంసం చేశాయి. అరబ్‌కు చెందిన ఎల్భా కథనం ప్రకారం ఖైబర్, హాజ్ ఖాసీం బాలిస్టిక్ మిసైల్స్‌లో వినియోగించే ఘన ఇంధనాన్ని తయారుచేసే కర్మాగారం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇవే క్షిపణులను ఇజ్రాయెల్‌పై దాడికి గతంలో ఇరాన్ వినియోగించింది. ఈ కర్మాగారం ఇరాన్ మిసైల్ ప్రోగ్రామ్‌కు వెన్నెముకగా భావిస్తారు. దాడి దెబ్బకు ఆది పనికిరాకుండా పోయింది. ఇక్కడ దాదాపు 20 హెవీ ఫ్యూయల్ మిక్సర్లు ధ్వంసమయ్యాయి. ఒక్కోదాని ఖరీదు 2 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఇక్కడ ఆ మిక్సర్లను తిరిగి అమర్చాలంటే కనీసం యేడాది సమయం పడుతుందని ఎల్భా కథనంలో పేర్కొంది. ఉత్పత్తి పాత స్థితికి చేరాలంటే మాత్రం రెండేళ్లు పట్టొచ్చని తెలిపింది. మరోవైపు పర్చిన్‌సహా మరోచోట బాలిస్టిక్ మిసైల్ కాంప్లెక్సులు దెబ్బతిన్నట్లు ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించిన ఐరాస ఆయుధ ఇన్‌స్పెక్టర్ డేవిడ్ అల్బర్ట్, డెకర్ ఎవలెంత్ అనే సిఎన్ఎ పరిశోధకుడు పేర్కొన్నారు.

పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో మూడు భవనాలు దెబ్బతిన్నట్లు గుర్తించా మన్నారు. ఈ ఘన ఇంధన మిక్సర్‌ను తయారీ, ఎగుమతి చేయడంపై ఆంక్షలు ఉన్నాయి. ఈ మిక్సర్లను ఇరాన్ భారీగా సొమ్ము వెచ్చించి దిగుమతి చేసుకొంది. దీంతో ఇరాన్ పెద్ద మొత్తంలో క్షిపణులు తయారుచేసే సామర్థ్యంపై దెబ్బపడినట్టయిందని ఆనిపుణులు పేర్కొన్నారు.

# పంజాబ్ సిఎం గద్దె దిగిపోతే రెండు రోజుల్లో కర్షకుల సమస్యలకు చెక్ : కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్‌బిట్టూ

**చండీగఢ్, అక్టోబరు 27:** పంజాబ్‌లో రైతుల నిరసనలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ఆరోపించారు. సిఎం భగవంత్‌సింగ్ మాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే రైతుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కారమవుతాయని అన్నారు. బిజెపి నాయకుడైన కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ శనివారం ఎఎన్ఐతో మాట్లాడారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీ నేత రాఘవ్‌చద్దా పంజాబ్ ప్రజలకు శత్రువులని విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల సమస్యను సృష్టించిందని ఆరోపించారు. ఈ సమస్య రైతులవైపు నుంచి లేదా కేంద్ర ప్రభుత్వంనుంచి కాదన్నారు. కాగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పంటలను సేకరించేందుకు కేంద్రం రెండునెలలకిందటే రూ.44,000కోట్లు



విడుదల చేసిందని మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తెలిపారు. అయితే పంజాబ్‌కు శత్రువులైన అర విండ్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా వంటి వ్యక్తులు అక్కడ పట్టు కలిగి ఉన్నారని విమర్శించారు. పంటలను సేకరించేందుకు అధికారులకు ఆదే శాలు జారీచేయడం లేదని మండిపడ్డారు. 'గవర్నర్‌ను కలుస్తాం. ముఖ్యమంత్రి (భగవంత్‌సింగ్ మాన్)రాజీనామా చేస్తే,ఈ సమస్య రెండు రోజు ల్లో పరిష్కారమవుతుంది'అనిఅన్నారు. మరోవైపు వరి సేకరణతో సహా పలుడిమాండ్లకోసం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగుతాయని పంజాబ్ రైతులు స్పష్టం చేశారు.

## విశాఖపట్నం వ్యాపార విస్తరణకు అనుకూలమైంది

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

టైర్ 2 నగరాల్లో ఒకటైన విశాఖపట్నం లో వ్యాపార విస్తరణకు అనుకూలమైందని బిగ్ బాస్కెట్ రిటైల్ మార్కెటింగ్ హెడ్ రాగాలిన శ్రీపాద అన్నారు.. నగరంలోని ఒక హోటల్ నందు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నం లాంటి టైర్ 2 మార్కెట్లు మాకు చాలా ముఖ్యమైనవి అని తెలిపారు. టైర్ 2 నగరాల్లో ఉండే కస్టమర్లకు 10 నిమిషాల్లో డెలివరీ చేయబడిన విస్తృత శ్రేణి ఉత్పత్తుల పట్ల వారు చూపుతున్న ఉత్సాహాన్ని చూసి సంతోషంగా ఉందన్నారు . ఈ దీపావళి కి బంగారం, వెండి నాణేములు, హేంపర్ డెకర్ , డ్రై ఫ్రూట్స్, గిఫ్టింగ్ శ్రేణి సహా దీపావళికి అవసరమైన అన్ని వస్తువులను 10 నిమిషాల్లో ఇంటి వద్దకు అందించేందుకు కట్టుబడి వున్నాము అని తెలిపారు . ఈ దీపావళి షాపింగ్ అనుభవాన్ని సౌలభ్యం మరియు విలువతో సాటిలేనిదిగా చేయడానికి తాము అంకితభావంతో ఉన్నాము" అని అన్నారు .ప్రఖ్యాత బ్రాండ్ల నుండి అత్యుత్తమ శ్రేణి డీల్లు మరియు 10 నిమిషాల డెలివరీతో, బిగ్‌బాస్కెట్, భారతదేశం అంతటా ఉన్న కస్టమర్లకు మరింత సౌకర్యవంతంగా మరియు మరింత ఉత్తేజకరమైన అనుభవాలను అందిస్తూ , పండుగ షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచిస్తున్నదన్నారు.

# సాగర తీరంలో ఎండ్ పోలియో డే

### రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన వాక్



విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

విశాఖ సాగర తీరంలో ఇంటర్నేషనల్ ఎండ్ పోలియో డే, రొమ్ము క్యాన్సర్ అవగాహన పై నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటమ్ స్పెషలిటీ డయాగ్నస్టిక్స్, రోటరీ క్లబ్ వైజాగ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన నడక కార్యక్రమాన్ని నెలిమర్ల శాసన సభ్యురాలు శ్రీమతి లోకం నాగ మాధవి పింక్ బెలూన్స్ గాలిలో ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహనా నెలగా గుర్తించడం జరిగిందన్నారు.రొమ్ము క్యాన్సర్ తో మహిళలు ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. మనల్లి పట్టి పిడిస్తున్న మహమ్మారి క్యాన్సర్ అని రోటరీ క్లబ్ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో 50 ఏళ్ళు దాటిన ప్రతి మహిళకు మెమో గ్రామ్ స్క్రినింగ్ తప్పనిసరి చేశారన్నారు. భారత దేశంలో వాటిని ఎక్కువ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలన్నారు. ప్రజల్లో వర్క్ లైఫ్, హెల్త్ బ్యాలన్స్ సిస్టమ్ తప్పిందన్నారు. దానిపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. పోలియో మనం దేశంలోనికి రాకుండా చూసుకోవలసిన అవసరం ఉందన్నారు. క్వాంటమ్ స్పెషలిటీ దయాగ్నస్టిక్స్, ఫౌండర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ తో మహిళలు మృత్యువాత పడుతున్నారని చెప్పారు. ప్రివెన్షన్ తో వాటి బారిన పడకుండా ఉండవచ్చునని చెప్పారు ప్రజల్లో అవగాహనా కల్పించడమే వాక్ లక్ష్యం అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు, కేజిహెచ్ గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ రోగులకు ట్రీట్మెంట్ తో ఇవ్వడంతో పాటు సామాజిక బాధ్యత కూడా తమపై ఉందన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ లను ముందుగానే గుర్తించి చికిత్స అందించ వచ్చున్నారు. మహిళలు పరీక్షలు చేయించుకోవడం ద్వారా వీటి బారిన పడకుండా ఉండవచ్చునన్నారు. కేజీహెచ్ లో ప్యాపస్మియర్, మెమెగ్రాఫ్ టెస్ట్ లను ఉచితంగా చేస్తున్నారని పేర్కొన్నారు 2015 కే పోలియో రహిత దేశంగా డిక్లర్ గా చేసుకున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. కార్యక్రమంలో జీసీసీ వైస్ ఛైర్మన్ అండ్ ఎండి కల్పనా కుమారి, ఎండి డాక్టర్ సుస్మా, క్వాంటమ్ స్పెషలిటీ దయాగ్నస్టిక్స్ మేనేజర్ బీవీఎన్ రావు డీఎం రావు, దేవీ రావు, త్రినాధ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు

## తెలుగు సినిమాకు పాటల ప్రాణం పోసిన మహనీయుడు డా.సాలూరు రాజేశ్వరరావు!



విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

తెలుగు సినిమాకు పాటల ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు అని సెంచురియన్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్ రాజు పేర్కొన్నారు. ప్రముఖ సంగీత కళాకారిణి డాక్టర్ కె.సుహాసిని ఆనంద్ రచించిన కళా ప్రపూర్ణ డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు సినీ సంగీత సౌరభం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద గల అంకోశా ఫంక్షన్ హాల్లో విశాఖ రసజ్ఞ వేదిక, అంకోష సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన మాట్లాడుతూ కళాప్రపూర్ణ డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు తెలుగు సినిమాకు పాటల ప్రాణం పోసిన మహనీయుడని కొనియాడారు. 1931వ సంవత్సరం వరకు మూగి సినిమాగా ఉన్న తెలుగు సినిమా, ఆ తరువాత టాకీ రూపంలోకి వచ్చినదన్నారు. ఆ తరువాత తెలుగు సినిమాకు సంగీత సౌరభాలు అద్ది దాన్ని మరింత మనోరంజకంగా డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు తీర్చిదిద్దా రన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశాఖ రసజ్ఞ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గండికోట రఘురామారావు మాట్లాడుతూ తెలుగు చలనచిత్రాలకు సంగీత సొబగులద్దిన డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు సంగీత సప్త స్వరాలను శాసించిన సంగీత సామ్రాట్టన్నారు. ఆయన తెలుగు చలనచిత్ర సీమకు చేసిన సంగీత సేవలు చిర స్మరణీయ మన్నారు. పుస్తక రచయిత డాక్టర్ కె. సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ తనకు చిన్ననాటి నుండి సంగీతమంటే ప్రాణమని, దానిమీదే పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందా నన్నారు. సంగీతాభిమాను లందరికీ డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు ఆదర్శ ప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాలూరు వద్ద సంగీతాభ్యాసం చేసిన పాలగొమ్మి రాజగోపాల్, ప్రముఖ ఇఎన్టి సర్జన్ ఎస్.కె.ఇ.అప్పారావు, కేజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హుషారుగా సాగిన మానవ హక్కుల కౌన్సిల్ ఆత్మీయ సమావేశం



విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

మానవ హక్కుల కౌన్సిల్ సభ్యుల ఆత్మీయ సమ్మేళన మద్దిలపాలెం పివికే ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చెందిన సభ్యులు ఆటపాటలతో అలరించారు సంస్థ కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ నిర్వహణలో కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ నిత్యం హక్కుల పరిరక్షణలో కృషి చేస్తున్న హ్యూమన్ రైట్స్ డిపెండెర్స్ మానసిక ఉల్లాసం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో ఉత్సాహాన్ని పెంపొందింప చేసామని తెలిపారు.. కార్యక్రమానికి సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ అప్పారావు సత్య శ్రీ తదితరులంతా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి వినోద కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు.. పాటలు నృత్యాలు జోక్స్ చిన్నచిన్న గేమ్స్ నిర్వహించి వారిలో ఉత్సాహాన్ని పెంపొందింపజేసి కార్యక్రమం ముగింపులో వారికి బహుమతులు ప్రధానం చేశారు

# పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

మనం ప్రతిరోజు తీసుకునే ఆహారంలో పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు ఆహార రంగా రూపంలో వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ఆహారం అనే అంశంపై బీచ్ రోడ్ లోని ఓ హోటల్ లో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ వరుస పండుగలు నేపథ్యంలో తరచుగా చక్కెరతో కూడిన విందులు, వేయించిన స్నాక్స్ మరియు పిండి పదార్థాలు అధికంగా ఉండే ఆహారపదార్థాలను ఎక్కువగా తీసుకునేలా ప్రోత్సహిస్తుందని, వేడుకల సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, బరువు పెరగడం రక్తంలో చక్కెర పెరుగుదలను నివారించడానికి తీసుకునే ఆహారం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా తృణధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బాదం తరహా గింజలు ఆరోగ్యానికి అంతా మంచివన్నారు. బాదంపప్పులో ప్రోటీన్, కాల్షియం, జింక్, డైటరీ ఫైబర్ మరియు మెగ్నీషియం వంటి 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయన్నారు. బాదం లోని అధిక ఫైబర్ మరియు ప్రొటీన్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయన్నారు. ప్రతి రోజూ ఒక గుప్పెడు బాదంపప్పులను తీసుకోవడం వల్ల అవి కార్బోహైడ్రేట్ ఆహారాల ప్రభావాన్ని తగ్గించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని, ఈ గింజలలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంది, ఇది చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే యాంటీ ఏజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి. వాస్తవానికి, ఆయుర్వేదం, సిద్ధ మరియు యునాని గ్రంథాలు చర్మకాంతిని పెంచడంలో బాదం యొక్క పాత్రను హైలైట్ చేశాయన్నారు. ఈ సదస్సులో న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ కృష్ణస్వామి, డైటెటిక్స్ హెడ్ రితికా సమద్దర్, ఫిట్‌నెస్ కోచ్ పిలాట్స్ మాస్టర్ యాస్మిన్ కరాచీవాలా, డాక్టర్ రోహిణి పాటిల్, డాక్టర్ మధుమిత కృష్ణన్ పాల్గొని మాట్లాడారు

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి. - జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త





మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2024 అక్టోబరు 28 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ కుంచుమాంబ అమ్మవారి త్రిశూలం ప్రతిష్ట మహోత్సవం



గాజువాక, అక్టోబర్, 27, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కుంచుమాంబ అమ్మవారి గుడి ఆవరణలో 100 కేజీలు ఇత్తిడితో 20 అడుగుల త్రిశూల ప్రతిష్ట మహోత్సవం వడ్లపూడి కుంచుమాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక తొలి శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని ప్రత్యేక పూజలు, హోమాలు, పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుంచ మాంబ సేవ సభ్యులు వడ్లపూడి గ్రామ కమిటీ సభ్యులు వైఎస్ఆర్సీపీ నాయకులు ముద్దపు దామోదర్, బోండా గోవిందరాజులు, దుగ్గపు దానప్పలు,గాలి నూకరాజు, వడ్లపూడి గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాటం సభ్యులకు చీరలు పంపిణీ

గాజువాక, అక్టోబర్, 27, ప్రభాతవార్త



జీవీఎంసీ 61,62వ వార్డుకుచెందిన చెందిన కోలాటా%శీ% గ్రూప్ చిన్నారులకు 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆర్థిక సహాయంతో చీరలను పంపిణీ చెసారు. ఆదివారం వార్డ్ లో ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి సోమేష్ పాల్గొని మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలను భావి తరాలకు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చిన్నారులకు భక్తి భావం కల్పించడంలో పెద్దల పాత్ర కీలకం అని అన్నారు. కోలాటంలో చిన్నారులు రాణించాలని,ప్రతిభతో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోలాటం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం




గాజువాక, అక్టోబర్, 27, ప్రభాతవార్త

క్రీడలవలన ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చునని ఏపీ హైకోర్టు న్యాయవాది,ఏపీ స్టేట్ యాత సంక్షేమ సేవా సంఘం మహిళ అధ్యక్షురాలు అండి బోయిన లక్ష్మి అన్నారు. జీవీఎంసీ 75 వ వార్డు సి డబ్ల్యూ సి లో బెంజ్ ప్రెస్ అండ్ డెడ్ లెఫ్ట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శ్రీ హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు,మరల భాస్కరరావు, సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభమయిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఏపీ హైకోర్టు న్యాయవాది ఏపీ స్టేట్ యాత సంక్షేమ సేవా సంఘం మహిళ అధ్యక్షురాలు అండి బోయిన లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని, తద్వారా ఉపాధి అవకాశాలతో పాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. పోటీలలో సబ్ జూనియర్స్ ,జూనియర్స్, సీనియర్స్, మాస్టర్ మెన్ అండ్ ఉమెన్ కేటగిరీల లో క్రీడాకారులు పోటీలలో పాల్గొంటారని,గెలుపొందిన క్రీడాకారులకు గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ ను అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా అందరికన్నా అధిక బరువును లిఫ్ట్ చేసి నెంబర్ వన్ గా నిలిచిన మెన్ అండ్ ఉమెన్ కి స్ట్రాంగ్ మెన్ తో పాటుగా క్యాష్ ప్రైస్ అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. గెలుపొందిన క్రీడాకారులను వచ్చేనెల జరగబోవు నేషనల్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు పంజాబ్ తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేర్ల సత్యాలు, రమేష్ యాదవ్, పార్థసారథి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విశాఖ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పిస్తాం. : ఎసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

### వైజాగ్ లో ఏసీఏ-వీడీసీఏ స్టేడియం పరిశీలన - జిల్లా క్రికెట్ అసోసియేషన్ నాయకులతో సమీక్షా సమావేశం

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోంది. అలాగే బిసిసిఐ సహకారంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరిన్నీ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లు జరిపించేందుకు కృషి చేస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. వైజాగ్ లోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఆదివారం రాష్ట్రంలోని 13 జిల్లాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో రెండు రోజుల సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే వైజాగ్ స్టేడియాన్ని ఎసిఎ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎసిఎ అధ్యక్షుడు,ఎంపి కేశినేని శివనాథ్ నార్త్ జోన్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశమై క్రికెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎసిఎ అధ్యక్షుడు,ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విశాఖ స్టేడియంలో మరిన్నీ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లు జరిపించేందుకు అనుకూలంగా అంతర్జాతీయ ప్రమణాలతో కూడిన వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి చర్యలు తీసుకుకోవటంతో పాటు జిల్లాల్లోని క్రికెట్ గ్రౌండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక విజయనగరంలో ఉన్న నార్త్ జోనే క్రికెట్ అకాడమీని అప్ గ్రెడేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ లతో పాటు పలు జిల్లా ల క్రికెట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# పక్కి కొండబాబుకు ఘన సన్మానం..



విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార సంఘం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ, శ్రీశ్రీశ్రీ గాయత్రి విశ్వకర్మ యువజన సేవా సంఘం, విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలు సంఘాల పర్యవేక్షణలో ఆంధ్ర హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మందికి గుండె సంబందిత, బి.పి. షుగర్, పరీక్షలు చేసి మందులను వుచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్వర్ణకార సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండబాబును హై కోర్ట్ అడ్వకేట్ అడవికొలను వేణుగోపాల్ శాలువతో ఘనంగా సత్కరించి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చిరు విగ్రహాన్ని, మరియు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి సంపూర్ణ చరిత్ర గ్రంధాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో నగర విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు గురజాపు రవి, కార్యదర్శి పండూరు శేఖర్, సంఘ సలహాదారులు బంగారు సురేష్ , దండెల ఆనంద్, బంగారు సురేష్,అడవికొలను రాధ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎల్ ఏంజెల్స్' సహకారంతో 30 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ప్రదానం

జగదాంబ, అక్టోబర్, 27, ప్రభాతవార్త



జపాన్‌కు చెందిన ఎల్ ఏంజెల్ వాలంటీర్స్ అసోసియేషన్, రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీతో కలిసి 30 మంది ప్రతిభ గల పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఒక్కో విద్యార్థికి 12 వేల రూపాయల చొప్పున అందజేశారు . ముఖ్యంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో చదువుతూ 85 శాతానికి పైగా మార్కులు సాధించిన ప్రతిభ గల విద్యార్థులను స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ఎంపిక చేశారు. ఆదివారం ఉదయం నగరం లోని ఓ హోటల్ లో జరిగిన స్కాలర్షిప్ ప్రదాన కార్యక్రమానికి రోటరీ 3020 పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్.కే జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా 30 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసేందుకు వీలుగా నిధులు ఏర్పాటు చేసిన ఎల్ ఏంజెల్ ఇంటర్నేషనల్ వాలంటీర్స్ అసోసియేషన్ (ల్కెవా) ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్, రోటరీ క్లబ్ విశాఖ వ్యాలీ సీనియర్ రొటేరియన్ మండ వెంకట జానకిరామ్ ను అభినందించారు.ఈ సందర్బంగా మండ వెంకట జానకిరామ్ మాట్లాడుతూ ప్రతిభగల పేద విద్యార్థులు చదువుకునేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే సంకల్పంతో ఈ నిధులు సమకూరుస్తున్నామన్నారు. విద్యార్థులు ఐఏఎస్, ఆ స్థాయిలో ఉన్నత ఉద్యోగాలు పొందే దిశగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఎల్ ఏంజెల్స్ ఇంటర్నేషనల్ వాలంటీర్స్ అసోసియేషన్ సౌజన్యంతో, రోటరీ క్లబ్ విశాఖ వేలీ సహకారంతో స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామన్నారు. నిరుపేద కుటుంబం నుండి అంచెలంచెలుగా ఎదిగిన దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జాతికి నిజాయితీగా సేవలందించడాన్ని ఈ సందర్భంగా జానకిరామ్ గుర్తు చేశారు. అలాగే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ కూడా నిరుపేద కుటుంబం నుండి క్రమశిక్షణతో ఒక్కో అడుగు ముందుకేస్తూ నేడు అంకితభావంతో జాతికి సేవలందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిభతోపాటు కష్టించి పని చేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తార నడానికి ఇటువంటి మహనీయుల జీవితాలే నిదర్శనమన్నారు. ప్రతిఏటా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న ఎల్ ఏంజెల్ ఇంటర్నేషనల్ వాలంటీర్స్ అసోసియేషన్ 1986లో జపాన్‌లో స్థాపించబడిందన్నారు. ఈ సంస్థ ద్వారా మనదేశంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు జపాన్ తీసుకువెళ్లి అక్కడి టిటి నిపుణులచే శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో రోటరీ ప్రతినిధులు ఎస్. హనుమంతరావు,బి.బాబ్జి, జి. పాండురంగరాజు, సీ. ఆర్. హేమంత్ కుమార్, సీహెచ్ దుర్గాప్రసాద్, కే. వెంకటేశ్వరరావు, పి. ఎస్. ఎన్. బెనర్జీ, సునీత లావణ్య పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

జగదాంబ, అక్టోబర్, 27, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణం ముందు గత 13 సంవత్సరాలుగా నిర్విరామంగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం ఎం వివి సత్యనారాయణ జి బ్రహ్మానంద కుమార్ల ఆర్థిక సహకారంతో నిరుపేదలకు అన్నార్తులకు నారాయణ సేవను నిర్వహించడం జరుగుతుంది . ఈరోజు నారాయణసేవ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ద్వారకానగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీజి లక్ష్మీనారాయణ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎం వి రాజశేఖర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని నారాయణసేవ పేరుతో అన్నార్తులకు నిరుపేదలకు ఆకలిని తీర్చడం దైవకార్యంతో సమానమని అన్నారు . కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ద్వారకా నగర్ కార్యదర్శి పీజీ ప్రసాదరావు , బి హనుమంతరావు , డైరెక్టర్ ఏ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# నవ్వులు విరబూయించిన పేరడీ గారడీ

జగదాంబ, అక్టోబర్, 27, ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో "పేరడీ గారడీ" శీర్షికన జరిగిన కార్యక్రమంలో సుప్రసిద్ధ సినీ గీతాలకు హాస్య భరిత పేరడీ పాటలను ప్రముఖ రచయిత, కవి, నటులు, స్వరశిల్పి, గాయకులు తాళాభక్తులు లక్ష్మీప్రసాద్ రచించిన 30 పేరడీ గీతాలను స్వరరంజని గాయనీ గాయకులు ఆలపించి ఆహుతులను నవ్వుల సంద్రంలో ముంచెత్తారు,లతారాములు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ కోరుకొండ రంగారావు వ్యాఖ్యానం చేశారు. ముఖ్య అతిథిగా ఫిల్మ్ డైరెక్టర్ రెడ్డెం యాదకుమార్,గౌరవ అతిథిగా ప్రముఖ రచయిత మేడా మస్తాన్ రెడ్డి హాజరయ్యారు, అతిథులు మాట్లాడుతూ సినిమా గీతాలకు పేరడీ రాయడం చాలా కష్టతరమని లక్ష్మీ ప్రసాద్ హాస్యాన్ని రంగరించి ఆ ట్యూన్ లో అద్భుతంగా రాశారని అహూతులు హాయిగా 2గంటల సేపు నవ్వుకున్నారని,మేడా మస్తాన్ రెడ్డి గారు ఆలపించిన గాయని గాయకులకు చక్కగా పాడిన వారికి మొదటి, రెండవ,మూడవ బహుమతులను ఏర్పాటు చేశారు. బర్రె నాంచారయ్య ఈ పాటల పోటీలకు వర్రె నాంచారయ్య,ఓలేటి శంకర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముఖ్య అతిధులు చేతుల మీదుగా స్వరంజని గాయనీ గాయకులు బహుమతులను అందుకున్నారు పేరడీ గారడీ పాటల రచయిత తాళాభక్తుల లక్ష్మీ ప్రసాద్ ను స్వరరంజని సభ్యులు ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో రాములు,జి వి త్రినాధ్,యోగా భాస్కర్,బయ్యా శ్రీనివాస్ , చేన్నా తిరుమలరావు,విజయకుమార్,రవితేజ,ఈశ్వరరావు,పి.వి పద్మిని,లక్ష్మీరెడ్డి ఎం.వి.ఆర్ నాగేశ్వరరావు, రూపవాణి,దుర్గా ప్రసన్న మరియు స్వర రంజని సభ్యులు పాల్గొన్నారు,ప్రాంగణం హాస్య అభిమానులతో నిండిపోయింది, ఉపాధ్యక్షురాలు లక్ష్మిరెడ్డి వందన సమర్పణ చేశారు...

## విశాఖ క్రీడాకారులు అంతర్జాతీయస్థాయిలో సత్తా చాటాలి!

### ఘనంగా డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలు

మాధవదార, అక్టోబర్, 27, ప్రభాతవార్త



"విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్-2024" పోటీలు వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం అధ్యక్షులు మంగ వరప్రసాద్, కార్యదర్శి ఎల్. సుధాకర్,కోశాధికారి ఎం.రామారావులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలను ముఖ్యఅతిదులుగా విశాఖనగర క్రైం అడిషనల్ డీ సీ పీ ఎం. మోహనరావు, వ్యాపారవేత్త గోపిశెట్టి ఆదినారాయణ, విశిష్ఠ అతిధులుగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె. రంగారావు, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్.శ్రీనివాసరాజు, యూనివర్సల్ యూత్ వాకర్స్ అధ్యక్షులు వంశీ చింతలపాటి, అంతర్జాతీయ అథ్లెట్స్ డా. వివిఎస్.ఎస్. ప్రభుదత్ , కె.సీతామహాలక్ష్మి ,జల ఉష,ఎమ్. బాలరాజు తదితరులు పాల్గొని పోటీలను ప్రారంభించారు.పోటీలలో పతకాలను సాధించిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదిగి విశాఖకీర్తి ప్రతిష్ఠలు విశ్వ వ్యాప్తంగా చాటాలని ముఖ్య అతిధిలు ఆకాంక్షించారు.5 కి.మీ.వాకింగ్,100 మీ.నుండి 5000 మీటర్ల వరకు పరుగు పందెం,ట్రిపుల్ జంప్,లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ త్రో,హేమర్ త్రో తదితర పోటీలలో 250 పైగా పాల్గొనగా గెలుపొందిన 156 విజేతలకు స్వర్ణ,కాంస్య ,రజిత పతకాలను,పశంసాపత్రాలను నిర్వాహకులు అందించారు.ఈ పోటీల్లో 30 సం.యువత నుండీ 80 సం.వృద్ధులు వరకు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

సోమవారం 28 అక్టోబర్ 2024






క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో

స్పీకర్ అయ్యన్నపాత్రుడుని వేద పండితులతో

## ఘనంగా సత్కారం

నర్సీపట్నం అక్టోబర్, 27 ప్రభాతవార్త

నర్సీపట్నం, తుని, పాయకరావుపేట, అనకాపల్లి, లింగరాజుపాలెం క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని వేద పండితులతో వేదాశీర్వచనంతో ఆదివారం ఆయన నివాసం వద్ద ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి పేరును భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నామకరణం చేసినందుకు, కూటమి ప్రభుత్వం కు మరియు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి కృతజ్ఞతలు. తెలుపుతూ, ఆయనకు ఈ సత్కారం చేసినట్లు నర్సీపట్నం క్షత్రియ పరిషత్ ప్రెసిడెంట్ గణపతి బంగార్రాజు తెలిపారు.అలాగే, నర్సీపట్నంలో అనేక ప్రభుత్వ విద్యా సంస్థలు స్థాపించి, నర్సీపట్నంను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దినందుకు క్షత్రియ పరిషత్ తరపున ధన్యవాదాలు తెలిపారు.స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, 'నేను చదువుకునే రోజుల నుంచే రాజులతో సత్సంబంధాలు, స్నేహభావం కొనసాగుతున్నాయి. నా ప్రతి ఎన్నికల్లో క్షత్రియ సహాయ సహకారాలు ఉంటాయి," అని అన్నారు. నర్సీపట్నం బొడ్డేపల్లి పెద్ద మదూమ్ వద్ద ఉన్న రెండు బ్రిడ్జిల మధ్య గల స్థలంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. టూరిజం అభివృద్ధి కొరకు సెంట్రల్ గవర్నమెంట్ 110

- తరువాయి 8లో..

విశాఖ-విజయవాడ మధ్య

# ఎయిరిండియా.. ఇండిగో విమాన సర్వీసులు

భోగాపురంలో అంతర్జాతీయ స్థాయి ఎయిర్ సర్వీసెస్ యూనివర్శిటీ

వైజాగ్ ఎయిర్ పోర్టులో ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కేశినేని శివనాథ్




విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

విశాఖ-విజయవాడ రెండు కొత్త విమాన సర్వీసులు ప్రారంభించడం జరిగిందని, ప్రజలకు మరింతగా వ్యాపార, టూరిజం అభివృద్ధికి తోడ్పడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం విశాఖపట్నం- విజయవాడ మధ్య రెండు కొత్త విమాన సర్వీసులను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కేశినేని శివనాథ్ రన్ వే పై జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో ఒకటి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసుకాగా.. మరొకటి ఇండిగో సర్వీసు. ముందుగా ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ప్రయాణీకులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కేశినేని శివనాథ్ బోర్డింగ్ పాస్ లను అందజేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ భోగాపురంలో అంతర్జాతీయ స్థాయి ఎయిర్ సర్వీసెస్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామన్నారు. 500 ఎకరాలలో ఏవియేషన్ సర్వీసులు, సౌకర్యాల కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ నుంచి ఎయిర్ కనెక్టివిటీ విస్తరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం బ్రైట్ స్పాట్‌గా మారుతుందన్నారు. వారణాసి, అయోధ్యకు విమాన సర్వీసుల ఇవ్వాలని ప్రతిపాదన ఉందన్నారు. విశాఖ నుంచి వీలైనన్ని కొత్త సర్వీసులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విజయవాడ %-% విశాఖ మధ్య రెండు నూతన సర్వీసులు అందుబాటులోకి రావడంతో టిక్కెట్ ధరలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అమరావతి- ఆర్థిక రాజధాని వైజాగ్ మధ్య అనుసంధానం మరింత పెంచడం ఎంతో ఆనందంగా వుందున్నారు. ఈ అనుసంధానం వల్ల ప్రజా రవాణా , రాష్ట్ర ఆర్థిక ప్రగతి దొహదపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు..ఇప్పటి వరకు వైజాగ్ కి ఒక విమాన సర్వీసు మాత్రమే వుండగా, ఇప్పుడు మరో రెండు విమాన సర్వీసులు అందుబాటులోకి రావటం ప్రయాణీకులకి ఎంతో సౌకర్యంగా వుంటుందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతానికి విమాన సర్వీసుల కనెక్టివిటీ పెరిగితే వ్యాపారస్తులకి, ప్రజలకి మరింత సౌకర్యంగా వుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో విమానయన రంగం అభివృద్ధిపై ప్రత్యేక

- తరువాయి 8లో..

బీచ్‌లో "విక్టరీ ఎట్ సి" స్తూపంపై

## అద్భుతంగా లేజర్‌షో నిర్వహణ

అధిక సంఖ్యలో వీక్షించిన ప్రజలు, బీచ్ సందర్శకులు .
జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు




విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అక్టోబర్ 27 (ఆదివారం) సాయంత్రం 7 గంటలకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బీచ్ వైఎంసిఎ సమీపాన " విక్టరీ ఎట్ సీ " స్థూపముపై సౌండ్ మరియు లేజర్ ప్రదర్శన అద్భుతంగా నిర్వహించడం జరిగిందని , అధిక సంఖ్యలో ప్రజలు, బీచ్ సందర్శకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు శుక్రవారం ప్రదర్శన వద్ద పేర్కొన్నారు. ఈ లేజర్ షోలో 1971 నౌకాదళం యుద్ధం మరియు విశాఖ నగరం యొక్క పాత్ర, యుద్ధ వీరుల సాహసాల తో పాటు దేశ చరిత్ర ను తెలిపే విధంగా అద్భుతమైన లేజర్ షో ఆదివారం నిర్వహించడమైనదన్నారు. ఈ కార్యక్రమం మూడు

- తరువాయి 8లో..

కొరుప్రోలు గ్రామంలో

## విషాదం

రేవుపోలవరం తీరంలో
ఇద్దరు విద్యార్థుల గల్లంతు..
ఆచూకీ కోసం గాలిస్తున్న
పోలీసులు...

- మిగతా 8 లో..





బౌలింగ్‌లో సత్తా చాటిన

## ఆంధ్ర జట్టు

198 పరుగులు చేసిన హిమాచల్ ప్రదేశ్



వివరాలు 8లో..

8లో



మెప్మా అర్బన్ బజార్‌ను ప్రారంభించిన
దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

8లో




రూ. 28 కోట్లతో కేజీహెచ్
క్యాన్సర్ విభాగం ఆధునీకరణ...
సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద.

6లో



విశాఖ స్టేడియంలో అంతర్జాతీయ
ప్రమాణాలతో కూడిన వసతులు కల్పిస్తాం...
ఎసిఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

## ఘనంగా సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు...



జగదాంబ, అక్టోబర్, 27, ప్రభాతవార్త

శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు వివేకానంద శిష్యురాలు సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు27,28,29 తేదీలలో మూడు రోజులు నిర్వహించనున్నారు మొదటి రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ్ గారు పాల్గొని నివేదిత చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిస్టర్ నివేదిత వివేకానందుడి బోధనలకు ప్రభావితమై హిందూ మతాన్ని స్వీకరించిన మొదటి విదేశీ మహిళ. ఆమె వివేకానంద ప్రియ శిష్యురాలు. మహిళా విద్యాభివృద్ధి కోసం ఆమె ఎంతో కృషి చేశారు. నివేదిత అంటే భగవంతునికి సమర్పణ చేయబడింది అని అర్థం.1899లో కలకత్తా వాసులకు ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు తన శిష్యులత కలిసి వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించారు, మానవసేవే - మాధవ సేవగా మనం కూడా ఆ మార్గంలోనే సేవలు అందిస్తున్నాం అని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు పుండరీ కక్షయ్య గారు,%ూ%. సత్యవంతరావు గారు, రామకృష్ణ గారు, సంస్థ సభ్యులు మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

### సినీ సంగీత దర్శకులు దివంగత కళా ప్రపూర్ణ డాక్టర్ సాలూరు రాజేశ్వరరావు

## సినీ సంగీత సౌరభం పుస్తకావిష్కరణ




జగదాంబ, అక్టోబర్, 27, ప్రభాతవార్త

విశాఖ రసజ్ఞ వేదిక ఆంకోశా సంయుక్త ఆంధ్వర్యంలో విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ జి రఘురామారావు సభా ధ్యక్షతన డాక్టర్ కె సుహాసిని ఆనంద్ రచించిన సాలూరు రాజేశ్వరరావు సినీ సంగీత సౌరభం పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమాన్ని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించి అనంతరం సాలూరు రాజేశ్వర సినీ సంగీత సౌరభం పుస్తకాన్ని ఆవిష్కరించారు . తదుపరి దక్షిణాదిన తెలుగు చలనచిత్ర సేవకు సంగీత దర్శకునిగా దివంగత సాలూరు రాజేశ్వరరావు అందించిన సంగీత సేవలను కొనియాడి సంగీత దర్శకునిగా తెలుగు వారి హృదయాలలో చిరస్మరణీయులుగా చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు . తెలుగు సినీ సంగీతంపై పీహెచ్డీ చేసిన కే శ్వాసనా ఆనందం ప్రశంసించారు . తెలుగు చలనచిత్ర గాయకులు పాలగుమ్మి రాజ గోపాల్ తెలుగు చలనచిత్ర సీమలో సంగీత దిగ్గజంగా పేరుందిన సాలూరు రాజేశ్వరరావుకి తనకి ఉన్న అనుబంధాన్ని తెలిపారు . డాక్టర్ ఎస్ ఎన్ ఆర్ నవీన్ మరియు ఏ ఎస్ జాన్ సంగీత నిర్వహణలో విశాఖ నగరానికి చెందిన ప్రసిద్ధిగాంచిన గాయని గాయకులు సాలూరు రాజేశ్వరరావు గారు స్వరకల్పన చేసిన పలు తెలుగు చలనచిత్ర గీతాలను మధురంగా ఆలపించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ పి వి సుధాకర్ , ఆచార్య ఏ ప్రసన్నకుమార్ , చెరువు రామకోటయ్య , ప్రముఖ ఆధ్యాత్మిక ఎం వి రాజశేఖర్ , సంగీత ప్రియులు , కళాభిమానులు, వివిధ సాంస్కృతిక కళా సంస్థల అధినేతలు పాల్గొన్నారు .

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు







ఆనందపురం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

ఆనందపురం మండలం శొంట్యాం పంచాయితి గుమ్మిడివానిపాలెం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సిఐ వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మిడి వానిపాలెం గ్రామానికి చెందిన కోరాడ చిట్టిబాబు (65) సమీపంలో గల కళ్ళం వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళడానికి రోడ్డు దాటుతున్నాడు. ఈ లోగా ఆనందపురం వైపు నుంచి పెందుర్తి వైపు వెళ్తున్న బైక్ చిట్టిబాబుని బలంగా ఢీ కొట్టి డివైడర్ పై ఉన్న ఇనుప గ్రిల్ పైకి దూసుకు పోయింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన చిట్టిబాబు, బైకు వెనుకవైపు కూర్చున్న యువకుడు అక్కడి కక్కడే మృతి చెందారు. మృతి చెందిన యువకుడు వివరాలు తెలియవలసి ఉంది. బైక్ నడుపుతున్న మోహన్ సాయి అనే యువకుడు తీవ్రంగా గాయపడగా చికిత్స కోసం తగరపువలస ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. కేసుని ఆనందపురం పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

### మెప్మా అర్బన్ బజార్‌ను ప్రారంభించిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

ఈరోజు జోన్ -4 కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ బజార్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ప్రతి నెల రెండు రోజులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విశేష స్పందన వస్తుందని నిర్వహకులు తెలిపారు. %హ్యాస్త్ర% ప్రొడక్ట్ లను , వారు ఉత్పత్తులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఫణి రామ్, మల్లయ్య నాయుడు, పద్మ , టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు...

### రూ. 28కోట్లతో కేజీహెచ్

## క్యాన్సర్ విభాగం ఆధునీకరణ

### సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

స్థానిక కింగ్ జార్జి ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య చికిత్సను అందజేస్తున్నామని ఇందులో భాగంగా క్యాన్సర్ విభాగాన్ని ఆధునీకరించినట్లు కేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు.ఆదివారం 30వ వార్డు సాలిపేట కమ్యూనిటీ హాల్లో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రొమ్ము క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ శివానంద్ మాట్లాడారు. కేజీహెచ్ లోని క్యాన్సర్ విభాగంలో 28 కోట్ల రూపాయల వ్యయంతో అధునాత న సాంకేతిక పరికరాలు సిములెటర్ లీనియర్ యాక్సిలేటర్ ను సమకూర్చుకోగలిగినట్లు చెప్పారు.దీని సాయంతో క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్సను అందజేస్తున్నామని ఐదు నుండి పది లక్షల రూపాయలు ఖర్చు కాగల వైద్యంకు ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందజేస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొమ్ము క్యాన్సర్ను మొదటి లేదా రెండో దశలో గుర్తించినట్లయితే వ్యాధి పూర్తిగా నయం కానుందని చెప్పారు చైతన్య స్రవంతి వాలంటీర్లు పాఠశాలల్లో అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి రొమ్ము క్యాన్సర్ పై పిల్లలకి చైతన్యం కల్పించాలని కోరారు.రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో నొప్పి ఉన్నా లేకపోయినా మెమోగ్రామ్ పరీక్ష చేయించుకున్నట్లైతే వ్యాధి నిర్ధారణ కానుందని తెలిపారు. అక్కచెల్లెళ్ల కోసం త్వరలో రొమ్ము క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని దీన్ని మహిళలు వినియోగించు కోవాలని కోరారు. కేజీహెచ్ క్యాన్సర్ విభాగం హెడ్ డాక్టర్ పాండురంగ కుమారి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు విరివిగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధిని నిర్ధారిస్తున్నామని క్యాన్సర్ నాలుగు స్టేజిల్లో ఉంటుందని మొదటి రెండు దశల్లో వ్యాధిని గుర్తిస్తే నయం అవుతుందన్నారు. మహిళలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. చైతన్య స్రవంతి సేవా సంస్థ అధ్యక్షులుడాక్టర్ షరీన్ రహమాన్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా వివిధ వ్యాధులపై ఉచిత వైద్య. శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు ఎయిడ్స్,థైరాయిడ్ రొమ్ము క్యాన్సర్ పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసామని అనుమానం వస్తే మహిళలు ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా స్క్రీనింగ్ చేసుకున్నట్లయితే వ్యాధి నిర్ధారణ అవుతుందని అందుకు తగిన చికిత్స ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.రొమ్ము క్యాన్సర్ ను నిర్లక్ష్యం చేయరాదని ప్రతీ ఏటా అక్టోబర్ నెలలో ఈ క్యాన్సర్ పై మహిళల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొమ్ము క్యాన్సర్ లక్షణాల బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ, రుకీయబాను, శారద.అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# న భూతో న భవిష్యత్ అనేలా వుండే సినిమా కంగువ

- రాజ మౌళి స్ఫూర్తితోనే పాన్ ఇండియా సినిమా
- నవంబర్ 14 న విడుదల : హీరో సూర్య

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

కంగువ సినిమా యూనిట్ ఆదివారం విశాఖలో సందడి చేసింది. వైజాగ్ కాంగువా మీట్ పేరిట విశాఖలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్, కే వీ ఎన్ ప్రొడక్షన్స్, పెన్ స్టూడియోస్ బ్యానర్లు సంయుక్తంగా కంగువ సినిమా నిర్మించారు. సూర్య హీరో గా , దిశా పటాని హీరోయిన్ గా శివ దర్శకత్వంలో నిర్మాతలుగా వంశీ, ప్రమోద్, కె.ఈ. జ్ఞానవేల్ రాజా దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న చిత్రం కంగువా చిత్ర ప్రమోషన్ లో భాగంగా లి ఆదివారం హోటల్ నోవాటల్లోలి మీడియా సమావేశం నిర్వహించారు. హీరో సూర్య, నిర్మాత కె.ఈ. జ్ఞానవేల్ రాజా, నటుడు అవినాష్, పాల్గొన్నారు. హీరో సూర్య మాట్లాడుతూ, ఈ సినిమా నవంబర్ 14 న విడుదల అవుతుంద న్నారు. దేవి శ్రీ ప్రసాద్ వీనుల విందుగా సంగీతం అందించారు అని ప్రశంసించారు. విశాఖ అంటే తనకు ఎంతో ప్రేమ అని సంతొషం వ్యక్తం చేశారు. తాను 2015లో సింగం - 3 సినిమా షఉటింగ్ కోసం విశాఖలో బీచ్, రైల్వే స్టేషన్ లో షఉటింగ్ చేశాం అన్నారు. 1985 లోకూడా సింధు భైరవి సినిమా కోసం కూడా విశాఖ వచ్చాను అని గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రులు కూడా విశాఖ వచ్చారు. విశాఖ గురించి గొప్పగా చెప్పే వారు. ఎన్నో మధుర స్మృతులు వున్నాయి. తన పేరు శరవణ తరువాతి కాలంలో సూర్య గా మారింది అన్నారు. 2012లో వచ్చిన బాహు బలి సినిమా దక్షిణాది నుంచి పాన్ ఇండియా సినిమాలకు శ్రీ కారం చుట్టింది. తెలుగులో శౌర్యం సినిమా తీసిన దర్శకుడు శివ కగువ సినిమా ఎంతో గొప్పగా తీశారు అని పేర్కొన్నారు. హీరో నాగార్జున కూడా ఈ సినిమా ను మెచ్చుకున్నారు అని గుర్తు చేశారు. 700 ఏళ్ల క్రితం జరిగిన కథ నడుస్తుంది. మని పవర్ కోసం పోరాటం జరుగుతుంది. అవినాష్ తండ్రి పాత్రల్లో నటించారు. 3 వేల మంది అంకిత భావంతో పని చేసారు. రాత్రి పూట చీకట్లో షఉటింగ్ చేశాం. బాబీ డియోల్ విలన్ పాత్రలో వొదిగిపోయారు అని ప్రశంసించారు. చిన్న నాటి నుండి కమల్ హాసన్ తన అభిమాన హీరో అన్నారు. 170 రోజులు షఉటింగ్ లో పాల్గొన్నాను. డ్యాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ తో తొలిసారిగా పని చేయడం సంతోషంగా వుంది. విజయం చిహ్నాలు చేతి భుజం మీద వుంటాయి అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నిర్మాత కె.ఈ. జ్ఞా న వేల్ మాట్లాడుతూ, వెయ్యి ఏళ్ల క్రితం ఐదు తెగల మధ్య జరిగిన పోరాటం నేపథ్య వుంటుంది. ఆంధ్రా ప్రేక్షకుల మీద నమ్మకం తోనే రూ.2 వేల కోట్లు వసూలు చేయడం ఖాయం అని ప్రకటించాను అన్నారు. ఇది మా టీమ్ డ్రీమ్. ఇటువంటి సినిమాలు తీయడానికి స్ఫూర్తి విజనరి డైరెక్టర్ రాజ మౌళి అని తెలిపారు. తెలుగు లో కూడా మంచి హైప్ వుంది. డిల్లి, ముంబాయి, చెన్నై, హైదరా బాదు ప్రాంతాల్లో ప్రమోషన్ వర్క్



చేశాం. 1200 ఏళ్ల క్రితం జరిగిన కథ తంగ లాన్ , 700 ఏళ్ల క్రితం జరిగిన కథ కంగువ అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నటుడు అవినాష్ మాట్లాడుతూ, సూర్య తో కలిసి నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. నిర్మాత అభిరుచి గల నిర్మాత అని మరోసారి నిరూపించుకున్నారు. షఉటింగ్ లో వాతావరణం మార్పులు వుండేవి. నటులు అందరూ స్వంత సినిమాగా భావించి పని చేసారు అని కొనియాడారు.

## కొరుప్రోలు గ్రామంలో విషాదం

### రేవుపోలవరం తీరంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు..

### ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు...






నక్కపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త

తోటి విద్యార్థులతో సరదాగా గడపదామనుకున్న ఆ విద్యార్థులు సముద్రంలో కెరటాలు గల్లంతవడంతో తీర ప్రాంతమంతా విషాదఛాయలు అలముకున్నాయి. మరోపక్క గల్లంతైన విద్యార్థులు గ్రామమైన కొరుప్రోలు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు విలపించారు. అనకాపల్లి జిల్లా,యస్ రాయవరం మండలం, రేవుపోలవరం సముద్రతీరంలో ఇద్దరు విద్యార్థులు గల్లంతైన సంఘటన ఎస్. రాయవరం సీఐ లద్దు రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విభూషణరావు, మెరైన్ ఏ యస్ ఐ యమ్ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని గల్లంతైన వివరాలను తెలిపారు. ఎస్. రాయవరం మండలం కొరుప్రోలు గ్రామానికి విజయనగరం కి చెందిన విద్యార్థుల స్నేహితులు పెళ్ళికి పెళ్లి బృందంతో కలిసి పదకొండుమంది ఇక్కడకు ఆదివారం వచ్చారు పెళ్లి అనంతరం దగ్గరలో ఉన్న రేవుపోలవరం తీరంలో విహారయాత్రకు వెళ్ళారు. వారిలో కొరుప్రోలు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు తురాల అర్జున్ (16), బుంగా బబ్లు(16), లు కలిసి సముద్రంలో తోటి స్నేహితులతో ఆటలాడుతూ సముద్రపు కెరటాలకు గల్లతయినట్లు మెరైన్ ఏఎస్ఐ కృష్ణ తెలిపారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే సీఐ లద్దు రామకృష్ణ, ఎస్సై విభూషణరావులు చేరుకొని హుటాహుటిన స్థానిక మత్స్యకారులు, మెరైన్ సిబ్బంది చే గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన విషయంపై సీఐ లద్దు రామకృష్ణ వారితో పాటు వచ్చిన తోటి విద్యార్థులతో స్థానికులతో మత్స్యకారులతో మాట్లాడారు సంఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సముద్ర తీరానికి చేరుకుండంతో కన్నీరు వినిపించారు వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఇరువురి ఆచూకి లభ్యం కాకపోవడంతో బంధువుల రోదనలతో తీరప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పెద్ద ఎత్తున వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అలలు ఎక్కువగా ఉండటం వలన ఎస్సై విభూషణరావు స్థానిక మత్స్యకారులతో కలిసి ప్రత్యేకమైన బోటుతో సముద్రంలోకి వెళ్లారని సీఐ లద్దు రామకృష్ణ స్థానిక విలేకరులకు తెలిపారు. ప్రధానంగా పెళ్లికొచ్చిన అటు కాకినాడ ఇటు విజయనగరానికి చెందిన వారికి ముందుగానే సముద్ర తీరంలో మెరైన్ పోలీసులు అలలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించినప్పటికీ కూడా వేరే ప్రదేశానికి వెళ్లి ఆటలాడుతూ సముద్రంలోకి దిగడం వలన ప్రమాదానికి గురయ్యారని సీఐ రామకృష్ణ చెప్పారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు కూడా జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు చేపడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు గల్లంతైన విషయంపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పోలీసులు అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టమని ఆదేశించారు.

### బీచ్‌లో “విక్టరీ ఎట్ సి” స్తూపంపై

## అద్భుతంగా లేజర్‌షో నిర్వహణ






( మొదటి పేజీ నుంచి)

సంవత్సరాల పాటు జీవీఎంసీ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఆదివారం ప్రజల వీక్షణార్ధం ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఇండియన్ నేవీ సహకారంతో ఇది రూపకల్పన చేయగా జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు ,బీచ్ సందర్శకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడం చాలా ఆనందంగా ఉందని ఇది విశాఖపట్నం ప్రాముఖ్యతను,దేశ చరిత్రను తెలిపే విధంగా ఈ లేజర్ షో ను రూపొందించడమైనదని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఈరోజు ఈ లేజర్ షో నిర్వహణకు సహకరించిన పోలీస్ యంత్రాంగానికి,ఇండియన్ నేవీ వారికి జీవీఎంసీ కమిషనర్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అజిత , అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) రాజ్ కమల్, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, సహాయక ఇంజనీర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుని వేద పండితులతో ఘనంగా సత్కారం






( మొదటి పేజీ నుంచి)

కోట్ల రూపాయలు లంబసింగి పర్యాటక ప్రాంతం మరియు అల్లూరి సీతారామరాజు పార్క్, అరుకు బుర్ర గుహలు ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే, గంటం దొర, 12 మంది కుటుంబ సభ్యులకు క్షత్రియ పరిషత్తు మరియు ఎన్ సి సి వారు కొయ్యూరు మండలంలో నిర్మిస్తున్న గృహాలు కట్టి వారికి ఇస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం క్షత్రియ పరిషత్ కార్యదర్శి చక్రపాణి రాజు, కోశాధికారి నాగేంద్ర రాజు, మాజీ ఎమ్మెల్యే తుని అశోక్ బాబు రాజు, పాయకరావుపేట శ్రీహరి రాజు, అనకాపల్లి, చోడవరం, ఎలమంచిలి లింగరాజుపాలెం క్షత్రియ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట- దర్శించుకున్న పలువురు ప్రముఖులు






నక్కపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త

శ్రీ కనకమాలక్ష్మి, బంగారమ్మ, నూకాలమ్మల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వేలాది మంది భక్తులు నడుమ పురోహితులు ఘనంగా ఆదివారం నిర్వహిస్తున్నారు. అమలాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా మూడవ రోజు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన దర్శించుకున్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు మండలానికి చెందిన పలు రాజకీయ ప్రముఖులు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, అయినంపూడి బంగారాజు( మణి రాజు), పొడగట్ల పాపారావు, గింజల లక్ష్మణరావు, గంటా నర్సింగరావు, పెదపూడి శంకర్రావు, కాళ్ల శ్రీను, గంటా తిరుపతిరావు, పోతంశెట్టి రాజేష్, తల్లా భార్గవ్ ,వెలగా ఈశ్వరరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు తో పాటు పలువురు దర్శించుకున్నారు.

## నేడు పాకవెల్తిలో భూసర్వే గ్రామసభ

రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త

లోదొడ్డి పంచాయితీ పాకవెల్తి గ్రామంలో సోమవారం రీసర్వే గ్రామసభ జరుగుతుందని తహసీల్దారు కె.సూర్యారావు తెలిపారు. గ్రామంలో జరిగిన సమగ్ర భూసర్వేలో తప్పులు ఏమైనా నమోదు అయితే సరిచేసుకోవడానికి గ్రామసభ లో తెలియజేయడానికి ఉపయోగపడుతుందని తహసీల్దారు అన్నారు.

### ప్రభుత్వ నిబంధనలు మేరకే బాణసంచా విక్రయాలు చేపట్టాలి

### పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబంధు



పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి బాణసంచా విక్రయాలు చేపట్టాలని ఎవరు నిబంధలనను అతిక్రమించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనభందు హెచ్చరించారు. బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అనుమతులు వ్యాపారులు తీసుకోవాలని అయన స్పష్టం చేసారు.అలాగే అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో లేదా అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అయన అన్నారు.ప్రతి ఒక్కరు లైసెన్సులు కలిగి ఉండాలని లైసెన్స్ లు లేకుండా మందుగుండు విక్రయిస్తే పోలీస్ శాఖ కఠినంగా శిక్షిస్తుందను దీనబంధు హెచ్చరించారు.

## బౌలింగ్‌లో సత్తా చాటిన ఆంధ్ర జట్టు

### 198 పరుగులు చేసిన హిమాచల్ ప్రదేశ్







విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు బౌలింగ్‌లో సత్తా చాటింది. ఆంధ్ర, హిమాచల్‌ప్రదేశ్ జట్ల మధ్య రంజీ ట్రోఫీ మ్యాచ్ అదివారం విశాఖపట్నం పీఎం పాలెంలోని ఏసీఏ%-%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో తొలి ఇన్నింగ్స్ లో ఆంధ్ర బ్యాటింగ్ బరిలో దిగి 344 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్ లో మ్యాచ్ ముగిసేసరికి హిమాచల్ ప్రదేశ్ 198 పరుగులు చేసింది. తొలి రోజు ఇన్నింగ్స్ లో గడిచిన 80 ఓవర్లకు 295 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోగా రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఆంధ్ర జట్టు 92.4ఓవర్లు లో 344 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యింది. ఆంధ్ర - హిమాచల్ ప్రదేశ్ రంజి మ్యాచ్ లో భాగంగా రెండో రోజు మొదటి ఇన్నింగ్స్ తో బ్యాటింగ్ బరిలో దిగిన హిమాచల్ ప్రదేశ్ జట్టు గడిచిన 65 ఓవర్లలో 198 పరుగులు చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది.ముందుగా దిగిన ఓపెనర్ బ్యాట్స్మెన్లు అంతగా రాణించలేక తక్కువ పరుగులకే వికెట్ల కోల్పోయిన పరిస్థితి నెలకొంది. మిడిల్ ఆర్డర్లో దిగిన అంకిత్ ఆర్ కాల్సీ 53 పరుగులతో అర్ధ సెంచరీ చేసి అవుట్ అయ్యాడు. తరువాత దిగిన ఆకాష్ పి వశిష్ట 52 పరుగులతో అర్ధ సెంచరీ చేయగా,జట్టు కెప్టెన్ రిషి ఆర్ ధావన్ 38 పరుగులు చేసి ఇద్దరూ నాటౌట్ బ్యాట్స్మెన్లుగా మ్యాచ్ సమయం ముగిసేసరికి బరిలో నిలిచారు. బౌలింగ్ బరిలో దిగిన ఆంధ్ర జట్టు బౌలర్ కెవి శశికాంత్ తన అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేశాడు. తను వేసిన 15 ఓవర్లలో ఆరు మేడిన్ ఓవర్లు వేసి, 50 పరుగులు ఇచ్చి మూడు వికెట్లను కైవసం చేసుకున్నాడు. త్రి పూర్ణ విజయ్ ఒక వికెట్ ను సొంతం చేసుకున్నాడు. ఆంధ్ర అద్భుతమైన బౌలింగ్ తో హిమాచల్ ప్రదేశ్ పరుగులకు బ్రేకులు వేసి స్కోర్ ని నిలుపుదల చేశారు.

### విశాఖ-విజయవాడ మధ్య

## ఎయిరిండియా.. ఇండిగో విమాన సర్వీసులు

విశాఖపట్నం, అక్టోబర్, 27, ప్రభాతవార్త

దృష్టి పెట్టారు. ఇక కేంద్రం నుంచి ప్రధాన మంత్రి మోదీ, పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అందుకు ఎంతో సహకరిస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్.. ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై, 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి, 21.00 గంటలకు విశాఖ చేరుతుంది. అలాగే ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 19.15 గంటలకు విజయవాడలో బయలుదేరి, 20.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 20.45 గంటలకు బయలుదేరి, 21.50 గంటలకు వైజాగ్ కు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం పశ్చిమ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) తో పాటు ఎయిర్ పోర్ట్ అథారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 29న చలో విశాఖ డైరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.. రైతు సంఘం.. సిఐటియు..

ఎలమంచిలి, అక్టోబర్, 27, ప్రభాతవార్త



ఈనెల 29 న రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే చలో విశాఖ డైరీ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి. విశాఖ డైరీలో అవినీతి అరికట్టాలని సహకార యాక్ట్ 64 ద్వారా విశాఖ డైరీని నడపాలని తగ్గించిన పాల ధరలు వెంటనే పెంచాలని సంవత్సరానికి రెండుసార్లు బోనస్ ఇవ్వాలని ఫీడ్ ధర వెంటనే తగ్గించాలని కోరుతూ ఎటు గొప్పగా విశాఖ పాల డైరీ వద్ద పాల రైతులతో కలిసి రైతు సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ రైతు సంఘం నాయకులు సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ డైరీ యాజమాన్యం ఆవు పాలు ధర తగ్గించిందని డైరీకి వచ్చిన లాభాలను డైలీ యజమాన్యం ప్రతి సంవత్సరం వందలాది కోట్ల రూపాయలు వివిధ రూపాల్లో అవినీతి అక్రమాలు చేసి కాజేస్తున్నారని నష్టాలు డైరీ కి చూపిస్తున్నారని ఆవు పాలు ధర తగ్గించినందు పాలు రైతులు ప్రతి పేమెంట్ ఇంతవరకు వచ్చే ఆదాయంలో వేలాది రూపాయలు నష్టపోతున్నారని మరోపక్క పశువుల దాన గడ్డి మందులు తదితర పెట్టుబడి పెరిగిపోతుందని ఆవు పాలు కనీసం ఫాట్ -2.8-ఎస్ ఎన్ ఎఫ్ 7.7 వద్ద రూపాయి 25.60 ఇచ్చేవారు ఇప్పుడు 23 రూపాయలు ఇస్తున్నారని గరిష్ట ఫాట్ -5.5-ఎస్ ఎన్ ఎఫ్-8.8 వద్ద రూపాయి 44.25 ఇచ్చేవారు అది కూడా 4.030 తగ్గించారు అందువలన లీటర్ వద్ద పాల రైతులు నష్టపోయేది ఫాట్ ను బట్టి 2.60 పైనుండి నాలుగు రూపాయలు వరకు ఉంటుందని కూరగాయలు నిత్యవసర ధరలు పెరిగి ఈ సమయంలో ఆవుపాలు ధరలు విశాఖ డైరీ తగ్గించడం అంటే పాల రైతులు మెడలో ఉరితాడు బిగించడమేనని విశాఖ డైరీ పశువులు మందులు 30% రాయితీ ఇస్తున్నాము అంటున్నారు మందులు ఏజెన్సీ బల్కుగా తీసుకుంటే 30 నుండి 50% వరకు మార్జిన్ ఇస్తాయి అందులో కొనుగోలు కూడా కమిషన్ మేనేజ్మెంట్ కాజేస్తుంది తప్ప విశాఖ డైరీ ఇచ్చేది ఏమీ లేదని సహకార నిబంధన ప్రకారం లాభాల్లో నుండి బోనస్ 2006 సంవత్సరం నుండి ఇవ్వడం లేదని రైతు పాలక ఇవ్వవలసిన డబ్బులు నుండి కొంత మినహాయించి ఆ డబ్బులు నే బోనస్ గా ఇచ్చి రైతులు మోసగిస్తున్నారు అని అలాగే 20050 కోట్లు పైగా రైతుల మూలధనం ద్వారా వచ్చిన లాభాలతో రైతులకు ప్రతి సంవత్సరం డివిడెంట్ రూపంలో ఇవ్వాలని ఎప్పుడు కూడా విశాఖ డైరీ ఇవ్వలేదని కావున పై సమస్యలపై జరిగే 29న జరిగే చలో విశాఖ డైరీ కార్యక్రమాన్ని పాల రైతులు అందరూ వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈశ్వరరావు పాల రైతులు నాని బాబు అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఎలమంచిలి, అక్టోబర్, 27, ప్రభాతవార్త

33/కె.వి ఎలమంచిలి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో11కేవీ ఎలమంచిలి టౌన్ ఫీడర్ మూడు ఫీడర్ లో కొత్త 33 కె.వి లైన్ వెయిట్ కొరకు లైన్ మెయింటినెన్స్ లు పనుల నిమిత్తము చెట్టు కొమ్మలు నరుకుట కొరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని ఆపరేషన్ తూర్పు ప్రాంతీయ విద్యాసంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాజశేఖర్ తెలిపారు. విద్యుత్ నిలిపివేయబడు ప్రాంతాలు ఎలమంచిలి పట్టణ పరిధిలో ధర్మవరం కాకివాని వీధి రామచంద్రమ్మ కాలనీ కల్కి పెట్రోల్ బంక్ పెన్ జెరువు, సోమలింగపాలెం ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో విద్యుత్ నిలిపివేయబడునని కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు

### సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

## అరకు ఎంపీ గుమ్మ తనుజరాణికు వినతి

### గుంటసీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 27, ప్రభాతవార్త



గుంటసీమ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి కు సమస్యలతో కూడిన అవినతి పత్రంను ఆదివారం పాడేరు ఎంపీ క్యాంప్ కార్యాలయంలో గుంట సీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే పంచాయతీలో ఉన్న గ్రామాల్లో డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. అలాగే మారుమూల కావడంతో ఆస్పత్రికి వచ్చేందుకు 20 కిలోమీటర్లు రావాల్సి ఉంటుందని ఆ ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే ఆస్పత్రి మంజూరు చేయాలని ఆయన కోరారు. స్పందించిన ఎంపీ తనుజరాణి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు చెట్టి వినయ్, పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు




పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

పాడేరు మండలం ఇరడా పల్లి పంచాయతీ దిగువసోలములు, రాయిగెడ్డ ,బొక్కేళ్ళు గ్రామంలో2024 -2026 సంవత్సరం గాను యూనిట్ ఇంచార్జ్ కిల్లోశ్రీను సమక్షంలో తెలుగుదేశం పార్టీ క్రియ శీల సభ్యత్వాలు ఆయా గ్రామంలో సభ్యత్వాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగారాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల కు ఆకర్షితులై మహిళలు గ్రామస్తులు ముందుకొచ్చి వంద రూపాయలు చెల్లించి రసీదు తీసుకుంటున్నారనీ అయన తెలిపారు.గత వై సీ పీ ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలకు నాయకులకు వచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేసి అన్యాయం చేశారనీ నాగరాజు ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు సమానంగా అందరికీ అందజేస్తున్నామన్నారు.వైసిపి నాయకులకు చాలా ఇబ్బంది పెట్టె పథకాలు రాకుండా అడ్డుకున్నారనీ అయన ఆరోపించారు. గిరిజనులకు సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. దానిలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మూడు వేలు ఉన్నటువంటి పెన్షన్ ని నాలుగు వేలకు పెంచి వృద్ధాప్యలను ఆదుకున్నారన్నారు. అలాగే వంద రూపాయలు ఇన్సూరెన్స్ భీమా కట్టడం వలన కుటుంబానికి భరోసా భద్రత అందుతుందని గ్రామస్తులు ఉత్సాహంగా సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు కదిలి వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి డప్పోడివెంకటరమణ రేగం కొండబాబు మండల రైతు సంఘం అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ రాంబాబు బోయిన కొండబాబు పార్టీ నాయకులు టిడిపి పంచాయతీ అధ్యక్షులు దొర అప్పన్న పార్టీ నాయకులు భాస్కరరావు గ్రామ పెద్ద లు కిలో రాంబాబు మర్రి సన్యాసి వంతల రామన్న గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఆర్మీ ఎక్స్ సర్వీస్మెన్ పాంగి మల్లన్న మృతి తీరని లోటు..

### అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 27, ప్రభాతవార్త



మండలంలోని అరమ పంచాయితీ నందివలస గ్రామంలో ఆర్మీ ఎక్స్ సర్వీస్మెన్ పాంగి మల్లన్న మృతి చెందడంతో తెలుసుకున్నా అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం ఆదివారం వారి స్వగ్రామనికి వెళ్లి మల్లన్న పాడే మోస్తు కన్నీటి పర్వం అయ్యారు. ఈందర్భంగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చరు. మృతికి గల కారణలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కితలంగి సర్పంచ్ వి.సుబ్బారావు, అరకులోయ పద్మాపురం సర్పంచ్ పెట్టెలి. సుస్మిత, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆదివాసీ బిడ్డలకు అక్షయపాత్ర ద్వారా ఆహారం పంపిణీ చేసే

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం సరికాదు

### వసతి గృహాల్లోనే భోజనం వంటచేసి పెట్టాలి- ఆదివాసీ గిరిజన సంఘం:

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త



ఆదివాసీ బిడ్డలకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా ఆహార పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.పాడేరులో ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ జిల్లా కోశాధికారి కొర్రా నర్సయ్య జిల్లా నాయకులు చిట్టిబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన వసతిగృహాలు ఆశ్రమ పాఠశాలలు గిరిజన గురుకులంలో ఆహారం కలుషితం అవుతుందని సాకు చెప్పి ప్రభుత్వం ప్రైవేటు సంస్థ అయినా అక్షయపాత్ర ఫౌండేషన్ కు ఆహారం వండి పెట్టే బాధ్యత అప్పగించడం అన్యాయమని రాష్ట్రంలో 747 గిరిజన ఆశ్రమ వసతి గృహాలు ఉన్నాయని 1 లక్ష 82 వేలమంది విద్యార్థులు ప్రభుత్వ వసతి గృహాల్లో వసతి పొందుతున్నారని 2054 మంది సిబ్బంది వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్నారని గిరిజన ఆశ్రమ పాఠశాల గిరిజన గురుకులం పాఠశాలల్లో మెరుగైన వసతులు సరిపడా సిబ్బంది నియామకాలు చేపట్టాల్సినా ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరించడం దారుణమని ఈ నిర్ణయం వల్ల చాలా సమస్యలు ఎదురవుతాయని సమయానికి విద్యార్థులకు భోజనం అందే పరిస్థితి ఉండదు ఆదివాసీ ప్రాంతంలో మండల కేంద్రాలనుండి సుమారు 30 నుండి 50 కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు ఉంటాయని ప్రభుత్వ పాఠశాలాల వసతి గృహాలు నిర్వీర్యం చేసి ప్రవేట్ సంస్థలకు అప్పగించడం ప్రభుత్వం విద్యనుండి ఆదివాసీలకు దూరం చేయడమే అవుతుంది వెంటనే ఈ నిర్ణయాన్ని రాష్ట ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆదివాసి గిరిజన సంఘంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

### పది వేల లీటర్ల బెల్లం ఊట, డెబ్బై లీటర్ల నాటు సారా ధ్వంసం... సిఐ కనప రాజు...

ఎటపాక,అక్టోబర్, 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని గుండు వారి గూడెం గ్రామంలో నాటుసారా తయారీ కేంద్రాల పై సిఐ కనప రాజు ఆధ్వర్యంలో ఆదివారం నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది వేల లీటర్ల బెల్లం ఊట, డెబ్బై లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాటు సారా అక్రమంగా ఎవరైనా తయారు చేసిన అక్రమంగా గ్రామాలకు సరఫరా చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై పార్ధ సారధి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబాలకు మనోధైర్యం



పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

విధుల్లో వుంటూ అమరు వీరులైన హెడ్ కానిస్టేబుల్ కె.అప్పన్న మరియు కానిస్టేబుల్ డీ.శివలింగం కుటుంబాలు ఉంటున్న ఇళ్ళకు పాడేరు పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ.దీనబందు శుక్రవారం సందర్శించి కుటుంబ సభ్యులతో అమరులు అయిన వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సబ్యులకు మాట్లాడుతూ మీకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని వారిలో మనో ధైర్యాన్ని సి ఐ దీనబంధు కల్పిస్తూ భరోసా కల్పించారు.

## అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన



పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనీ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రసాద పంపిణీ కార్యక్రమనికి నగదు ఇచ్చిన భక్తులు కోరుకొండ చంద్రశేఖర్, శిరీష దంపతులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ దంపతులు దన్నేటి పలాసి రాము, దుర్గ పూజారి రంజిత్ కుమార్, గూడెపు ప్రకాష్ ,కారం దేముడు,శ్రీశైలపు నానాజీ, వెయ్యకుల సత్యనారాయణ శివరాత్రి శ్రీను,గోవిందరాజు పాల్గొన్నారు

## డుంబ్రిగుడలో భారీ వర్షం



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 27, ప్రభాతవార్త

మండల్ కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మరుముల ప్రాంతాల నుంచి వివిధ పనులకు వచ్చిన గిరిజనులు భారీ వర్షానికి ఫీవర్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పర్యాటక ప్రాంతంలో తిలకించినందుకు వచ్చిన పర్యటకులు వర్షం కారణంగా ఇబ్బందులు తప్పలేదు. ఈ వర్షంతో గిరిజన రైతుల్లో గుబులు పుడుతుంది. చేతికి వచ్చే పంటలు వర్షం కారణంగా పాడవుతుందేమోనంటూ రైతుల ఆందోళన చెందుతున్నారు.

## గ్యాస్ లీకేజీ.. తప్పిన ప్రమాదం

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 27, ప్రభాతవార్త



మండలంలోని కించుమండ పంచాయతీ కేంద్రంలో ఓ దుకాణంలో గ్యాస్ లీకేజీకు గురయ్యింది. ఆ గ్రామానికి చెందిన సంతోష్ అనే దుకాణదారుడు టీ స్టాల్ నడుపుకుంటున్నారు. టీ చేసే సమయంలో ఒక్కసారిగా గ్యాస్బండ నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. గ్యాస్ బండ నుంచి మంటలు చెలరేగడంతో పక్కన ఉన్న దుకాణదారులతోపాటు స్థానికులు పరుగులు పెట్టారు. గ్యాస్ లీకేజీతో మంటలను అర్పేక్రమంలో స్థానికులు ప్రయత్నించినప్పటికి మంటల చెలరేగుతున్నాయి. గ్యాస్బండపై వస్తున్న మంటలను అదుపు చేసేందుకు ఇసుకను వేయడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. గ్యాస్ లీకేజీతో ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలింపు అడ్డుకోలేరా...

### ప్రభుత్వ అధికారులు ఉన్నారా లేరా?..



ఎలమంచిలి, అక్టోబర్, 27, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని మండలంలోని ఎక్కడ అక్రమంగా గ్రావెల్ తరలించరాదని అలా తరలించిన కఠిన చర్యలు తీసుకోవాలని స్వయంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధికారులను ఆదేశించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ఎలమంచిలి పట్టణంలో పట్టపగలే ప్రధాన రోడ్డు మార్గం ద్వారా అక్రమంగా గ్రావెల్ను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. కొందరు అక్రమార్కులు అధికారులు దృష్టి మళ్లించి తెల్లవారుజామున రాత్రి సమయాల్లో అక్రమంగా గ్రావెల్ను తరలిస్తున్నారు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలంటూ పలువురు కోరుతున్నారు. మరొక ప్రక్క ఎలమంచిలి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని కొంతమంది ఇసుకను అక్రమంగా నిల్వ చేసి అధిక ధరకు విక్రయిస్తున్నారు. మీరు కూడా పట్టపగలే అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా ఎక్కువ మొత్తానికి అమ్ముతూ గృహ నిర్మాణ చేసే వారికి అదరపు భారంగా నిలుస్తున్నారు ప్రభుత్వం ఒక ప్రక్కన ఉచిత ఇసుక అంటూ ప్రకటనలు చేస్తున్న వీరు మాత్రం గృహ యజమానులు అడిగిన వెంటనే ఇసుకను సరఫరా చేయడంతో వీరినే సంప్రదిస్తున్నారు.

## రామనామం... సకల సంతోషాల నిలయం..!

### సింగవరం కాలనీలో హనుమాన్ సహిత సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట



కొయ్యూరు, అక్టోబర్, 27, ప్రభాతవార్త



'రామనామ జపం, ఎంతో రమణీయం, ఆధ్యాత్మికం, ఆనందం, ఆహ్లాదం, సకల సంతోషాల నిలయం' అంటూ పలువురు భక్తులు తరించిపోయారు. మండలంలోని సింగవరం ఐటీడీఏ కాలనీలో ఆదివారం శ్రీ హనుమాన్ సహిత సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట జలుమూరి వెంకటగిరి బాబు దంపతులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమ ఆద్యంతం భీమిలి సద్గురు సేవాస్త్రం స్వామీజీ శ్రీ సాయిరాం స్వామీజీ పర్యవేక్షణలో శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శ్రీ స్వరూపానంద పంతులు వారు నిర్వహించారు. అనంతరం జరిగిన కళ్యాణంలో ఎనిమిది దంపతులజంటలు పాల్గొననగా శ్రీ సీతారాముని కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు .మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు విశేషంగా పాల్గొన్న ఈ ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చివర వరకు రామనామ జపంతో మారుమ్రోగి పోయింది.అనంతరం జరిగిన అన్న సంతర్పణలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ గ్రామస్తులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ గుడి నిర్మాణానికి విగ్రహాలు విరాళంగా అందజేసిన సద్గురు సేవాస్త్రం భీమునిపట్నం సాయిరాంస్వామీజీకి వారి బృందానికి గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

**గుడి నిర్మించుకుంటే విగ్రహాలు విరివిగా అందిస్తాం**

అనంతరం ఈ గుడికి విగ్రహాలు అందించిన సాయిరాం స్వామిజీ మాట్లాడుతూ- ప్రతి గ్రామంలో గుడులు ఉండాలన్నారు.నిత్యం దైవనామ జపం చేస్తే సకల సంతోషాలు కలుగుతాయన్నారు. ఇప్పటి వరకు 810విగ్రహాలు ఉచితంగా అందించామని,కొయ్యూరు మండలంలో 118 విగ్రహాలు ఇచ్చామన్నారు. ఏ గ్రామం వారైనా సంకల్పించి గుడి నిర్మిస్తే విగ్రహాలు ఉచితంగా ఇస్తామని అన్నారు.ఎటువంటి విరాళాలు లేకుండా గుడి నిర్మించుకున్న సింగవరం గ్రామస్తులను స్వామీజీ అభినందించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్త కమిటీ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభంతో పాటు ట్రాన్స్ పార్మర్ మార్పు చేసి ఏర్పాటు




రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త

24 తేదీన " ప్రమాదబరితంగా మారిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ను మార్పు చెయ్యండి " అంటూ వార్త వెలువడిన కథానానికి విద్యుత్ అధికారులు చొరవతో జాతీయ రహదారి కాంట్రాక్టర్ స్పందించారు. జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న బల్లిపాటి పాపాయ్యమ్మ ఇంటివద్ద చేతికి అందే ఎత్తులో ఈ ట్రాన్స్ పార్మర్ ఉందని, స్మశానవాటికకు ఈమార్గం ద్వారా వెళతారని పాపాయ్యమ్మ,, కలవలపల్లి రాంబాబు సమస్యను తెలిపారు. ఆదివారం వేరొక విద్యుత్ స్తంభం ను ఏర్పాటు చేసి ట్రాన్స్ పార్మర్ ను ఆస్తంబానికి బిగించారు. సమస్యను పరిష్కరించినందుకు విద్యుత్ శాఖ అధికారులు, హై వే కాంట్రాక్టర్లకు సర్పంచ్ చీడి శివ,బల్లిపాటి పాపాయ్యమ్మ,కలవలపల్లి రాంబాబు కృతజ్ఞతలను తెలియజేశారు.

## సీఆర్టీల సమస్యలను పరిష్కరించాలి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సీఆర్టిలవినతిపత్రం: మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హామీ:

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో పాడేరు ఐటీడీఏ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న సీఆర్టిల యూనియన్ నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కు వినతిపత్రం అందజేసారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో సీఆర్టిలుగా విధులుగా నిర్వర్థిస్తున్నామని కానీ గత వైసీపీ ప్రభుత్వం కొంతమంది సిఆర్టిలకు కు రెగ్యులర్ చేసి కొంతమందిని రెగ్యులర్ చేయకుండా వదిలేసేరాని కాబట్టి మాకు రెగ్యులర్ చేసేలా చూడాలని కొరరు ఈ సందర్బంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సి ఆర్ టి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి సీఆర్ టి లకు న్యాయం జరిగేలా చూస్తానని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో సి ఆర్ టీ ల యూనియన్ అధ్యక్షులు డి. మోహన్ రావు, సెక్రటరీ డి. బాలకృష్ణ, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిహెచ్ మహేష్, గౌ, అధ్యక్షులు కె టీ రాజ్ పడాల్, వర్కింగ్ కమిటీ సభ్యులు తిరుపతిరావు, మధు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యాన సహాయకుల హేతుబద్ధీకరణ

# తక్షణమే నిలుపుదల చేయాలి



పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలోని క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఉద్యాన పంటలు విస్తీర్ణం ఆధారంగా ప్రస్తుతం మండల వారీగా అవసరమైన చోట ఉద్యాన సహాయకులు గా అల్లూరి జిల్లా వ్యాప్తంగా 122 మందిని నియమించి ఉన్నారు. వీటితోపాటు ఉద్యాన పంటలు విస్తీర్ణం ను పరిగణలోకి తీసుకుని అదనంగా 76 ఉద్యాన సేవకులు పోస్టులు అవసరమై ఉండని ఉద్యాన సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు శెట్టి రాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా జిల్లా వారీగా క్షేత్రస్థాయిలో ఉద్యాన పంటలు విస్తీర్ణాన్ని పరిగణలో తీసుకొని ఉద్యాన సహాయకులు నియమించి ఉన్నారని కానీ ఉద్యాన సహాయకుల హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యాన సహాయకుల స్థానంలో వ్యవసాయ సహాయకుల పోస్టులను నియమించాలని ఉన్నత అధికారులు ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదనీ ఈ ప్రక్రియ కొనసాగితే కొన్ని మండలాలలో ఉద్యాన సహాయకుల పోస్టులు పూర్తిస్థాయిలో కుదిరింపబోతాయన్నారు. ఈ విధమైన హేతుబద్ధీకరణ వలన ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యాన సహాయకులతో పాటు ఉద్యాన పంటలు పండించే రైతులకు మరియు గిరిజన ప్రాంతంలో ఇప్పుడిప్పుడే ప్రత్యామ్నాయ పంటలలో భాగంగా ఉద్యాన పంటలవైపు మొగ్గు చూపుతున్న రైతులకు భవిష్యత్తులో తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా వాణిజ్యపరమైన ఉద్యాన పంటలు లక్షలాది ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నప్పటికీ, ప్రస్తుత వ్యవసాయ అధికారులు వాటిని పక్కన పెట్టి ఉద్యాన సహాయకుల చేతుల్లో సంకెళ్లు పెట్టి వారిని బానిసల్లగా కేవలం వ్యవసాయ శాఖ పనులకు మాత్రమే ప్రాధాన్యత కల్పిస్తూ ఉద్యాన సహాయకులకు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తూ, ఉద్యాన సహాయకులు చేయవలసిన ఉద్యాన వృత్తికే తీవ్రమైన అన్యాయం చేస్తూ, ఇష్ట రాజ్యాంగా ఏకపక్షంగా వ్యవసాయ అధికారులు వ్యవహరించడం సరికాదనీ శెట్టి రాజు అన్నారు. కావున ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు ఆ రకమైన ఆలోచనలు విరమించుకోవాలన్నారు. అదేవిధంగా ఉద్యాన శాఖ అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే ఉద్యాన సహాయకులను ఉద్యాన శాఖలో విలీనం చేస్తూ గిరిజన ప్రాంతంలో వాణిజ్య పరమైన ఉద్యాన పంటలు అభివృద్ధికి తోడ్పడే స్వేచ్ఛ ఉద్యాన సహాయకులకు కల్పించాలన్నారు. లేనిపక్షనా ఆందోళన చేపడతామని శెట్టి రాజు హెచ్చరించారు.

## జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో

# చెకుముకి జిల్లాస్థాయి సంబరాలు

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త



జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పాడేరు గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, (లోచలిపుట్టు)లో చెకుముకి జిల్లాస్థాయి సంబరాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ చెకుముకి సంబరాల్లో భాగంగా జరిగిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ లో ఏడు మండలాలకు (పాడేరు, అరకు, హుకుంపేట, పెదబయలు, ముంచెంగ్ పుట్టు,జి మాడుగుల, చింతపల్లి) చెందిన తొమ్మిది పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ప్రభుత్వ విభాగం నుండి అరకు క్రీడా పాఠశాల ప్రథమస్థానం,ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాల,సీకరి ద్వితీయ స్థానం సాధించగా, ప్రవేట్ పాఠశాలల విభాగం నుండి శ్రీ అక్షర పాఠశాల ప్రథమ స్థానం,పెదబయలు సెయింట్ ఆన్స్ పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. జిల్లా స్థాయిలోఐప్రథమ స్థానం పొందిన పాఠశాలలు నవంబరు 9 న రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నంలో జరుగబోవు పోటీలలో పాల్గొనాలని జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధానకార్యదర్శి యండమూరి పారయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని, మూఢనమ్మకాలకు పట్ల చైతన్యం కలిగి ఉండి నాటుమందులు, పసరుమందులకు దూరంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు.

# ఏపీ పంచాయతీ రాజ్ డిప్లమో ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

అనకాపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఆంధ్రప్రదేశ్ పంచాయత్ రాజ్ డిప్లమో ఇంజనీర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక ఆదివారం సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ప్రెసిడెంట్ గా నర్సీపట్నం డి ఈ ఈ రుత్తల రామవెంకట సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గా కోటపాడు మండల విద్యాశాఖ అధికారి పి.సుమతి, ప్రధాన కార్యదర్శిగా చోడవరం మండల విద్యాశాఖ అధికారి పి.శాంతారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కోటపాడు పి ఐ యు ఏ ఈ వి.వి.రమణమ్మ, కోశాధికారిగా కె.వి.వి.జేజే రాజు ఎన్నికయ్యారు. వీరిని అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

# పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త



జడ్డంగి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఆదివారం జరిగింది. జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసులు విధులు, పిర్యాదు ఎక్కడ ఇవ్వాలనే అంశాలను ఎస్.ఐ చిన్నబాబు అవగాహనను కల్పించారు. రికార్డులు నిర్వహణ, ఆయుధాలను ఏ సందర్భంలో వినియోగించడం జరుగుతుందో హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ వివరించారు.నాలుగు రకాలు తుపాకులు.ఏవిధంగా ఎప్పుడు ఉపయోగించాలో ఎస్. ఐ. అవగాహన కల్పించారు. ప్రజలు శాంతిభద్రతల కోసం నిరంతరం పోలీసులు పనిచేస్తామని, ప్రజల్లో పోలీసులు ఒక భాగమని ఎస్.ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు , రైటర్ , ఏ ఎస్.ఐ లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ తో పాటు కానిస్టేబుల్స్ ప్రసాద్ రెడ్డి, సురేష్, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# 104 ఉద్యోగులు మూడు నెలలు జీతాలు ఇవ్వాలి..

రంపచోడవరం, రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త



104లో పని చేస్తున్న ఉద్యోగులు మూడు నెలలు జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ అన్నారు. ఆదివారం మారేడుమిల్లిలో సి.ఐ. టి.యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల 104 యూనియన్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ 104 ఉద్యోగుల పి.ఎఫ్ వాటాను యాజమాన్యమే భరించాలన్నారు. ఉద్యోగులు జీతాల నుండి పి.ఎఫ్ కు చెల్లించరాదని అన్నారు. 104 సర్వీసులను పి.హెచ్.సి ల నుండి కొనసాగించాలని, మరియు 2020 సం. నుండి విధుల్లోకి వచ్చిన సిబ్బందిని జీ ఓ నంబరు 7 లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. సీనియర్ డ్రైవర్ లకు స్లాబ్ సిస్టం ను అమలు చేయాలని, ఇంక్రిమెంట్లు, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్, కార్యదర్శులు యం.శ్రీనివాస్, కోశాధికారి వరప్రసాద్ , కె.రమేష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వలసి అందాల్లో పర్యాటకుల తాకిడి



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 27, ప్రభాతవార్త

మన్యంలో విరబూసిన వలసి అందా ల్లో ఆదివారం పర్యటక ప్రాంతాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అరకు పాడేరు ప్రధాన రహదారి ఇరువు వైపులా గిరిజన రైతులు సాగు చేసిన వలసి అందా లో పర్యటకులు కుటుంబ సమేతంగా ఫోటోలు తీసుకుంటూ, సెల్ఫీలు, తీసుకుంటూ ఎంతో సందడి చేశారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద పర్యటకలు స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. కుటుంబ సమేతంగా చెట్ల కింద వనభోజనాలు చేస్తూ దర్శనమిచ్చారు.

## ప్రవీణ్ కుమార్ మృత దేహాన్ని దొంగ దారిన

# అధికారులు ఊరికి పంపించడం సిగ్గుచేటు

### అఖిల బారత విద్యార్ధి సమాఖ్య ,ఎస్ ఎఫ్ ఐ, గిరిజన సమాఖ్య:

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త




గిరిజన గురుకుల పాఠశాల అరకు వ్యాలీలో 10వ తరగతి చదువుతున్నా బడ్నాయిక్ రవి కిరణ్ కె జి హెచ్ లో మృతి చెందిన విషయం విదితమే. చనిపోయిన విద్యార్థి మృతదేహాన్ని పోస్ట్ మార్టం అనంతరం అంబులెన్సు లో అధికారులు దొంగ దారిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయకుండా ఊరికి పంపించడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, గిరిజన సమాఖ్య అల్లూరి జిల్లా సమితి విమర్శలు తీవ్ర స్థాయిలో ఆరోపించింది.విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఆదివారం సాయంత్రం ఐటిడిఏ ఎదుట సంఘాలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు మీడియా తో మాట్లాడుతూ విద్యార్థి మృతికి కారణమైన స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ తక్షణమే సస్పెండ్ చేసి, చర్యలుతీసుకోవాలన్నారు. విద్యహక్కు చట్టం ప్రకారంగా ఉచిత నిర్బంద విద్యను అందించాలనుంటే, దానికి వ్యతిరేకంగా అరకువ్యాలీ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఆ స్కూల్ లో చదువుతున్నా బోడ్నాయక్ రవి కిరణ్ అనే విద్యార్థికి తల పగిలేలా కొట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు కూడా విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయకపోవడం చూస్తుంటే వైస్ ప్రిన్సిపాల్ ను కొమ్ము కాస్తున్నారని విమర్శలు చేశారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు చనిపోతున్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి చనిపోయిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేసియా అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కల్పించి భరోసా ఇవ్వాలనీ వారు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి కారణమైనా స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేసి, ఎస్సి,ఎస్టి కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్,సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నా, రావణ్, చిన్నారావు, సింహాద్రి, రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబాన్ని ఆదుకుంటాం..

### జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.కుమార్

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త



విశాఖ కెజీహెచ్ లో మృతి చెందిన గిరిజన విద్యార్థి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. అరకు వ్యాలీ గురుకుల (పి.వి.టి) పాఠశాల విద్యార్థి బడ్నాయిని ప్రవీణ్ కుమార్ మృతదేహానికి కే జి హెచ్ లో ఆదివారం పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం మృత దేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి ముంచంగి పుట్టు మండలం మాకవరం పంచాయతీ పొల్లి పుట్టు గ్రామానికి అంబులెన్సులో తరలించారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి సంచాలకులు ఎల్. రజిని శనివారం రాత్రి కేజీహెచ్ ను సందర్శించి విద్యార్థి తల్లిదండ్రులను ఓదార్చారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయ్యే వరకు అక్కడే ఉప సంచాలకులు రజనీ అక్కడే ఉండి మృతదేహం తరలింపు ఏర్పాట్లు చేశారు. ఇటువంటి సంఘటన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో పునరావృతం కాకుండా ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఇస్తామని అధికారులు వెల్లడించారు. ప్రవీణ్ కుమార్ మృతికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని గిరిజన సంక్షేమ విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు తెలియజేశారు.

# ఘనంగా గీతా యజ్ఞం

నక్కపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఆదివారం కాకినాడ శ్రీకృష్ణ పరివార్, ఉపమాక దుర్గా భవానీ సేవా సొసైటీ ఆధ్వర్యంలో గీతా యజ్ఞం కార్యక్రమం ఘనంగా జరిగింది. భగవద్గీతలోని 18 అధ్యాయాలను సుమారు 100 మంది మహిళా భక్తులు పారాయణం చేశారు. శ్రీకృష్ణ పరివార్ వ్యవస్థాపకులు పెద్దిబొట్ల మాధురీ రామకృష్ణ నేతృత్వంలో శ్రీకృష్ణ పరివార్ బృందం దేశ వ్యాప్తంగా అనేక క్షేత్రాల్లో గీతాయజ్ఞం చేపడుతోంది. ప్రముఖ వేద పండితురాలు డాక్టర్ గాయ త్రీదేవి, గురుభవానీలు దవరసింగి రాంబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రెల్లిలకు ఐదుశాతం రిజర్వేషన్ ఇవ్వాలి

గొలుగొండ అక్టోబర్, 27 ప్రభాతవార్త



తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రెల్లీ కులస్తులకు రిజర్వేషన్లు ఐదు శాతం కు పెంచాలని రెల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళగిరి ప్రసాదరావు డిమాండ్ చేశారు. ఏ ఎల్ పురం రెల్లి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 20లక్షల మంది రెల్లికులస్థు ఉన్నారని తెలిపారు. సుప్రంకోర్టు ఆదేశాలతో ఇరు రాష్ట్రాల సీఎంలు రెల్లి లకు ఇచ్చిన ఎస్ సి వర్గీకరణలో అట్టడుగున చేర్చారన్నారు. 20 లక్షలు ఉన్న రెల్లులకు ఒకశాతాన్ని ఇచ్చారని రిజర్వేషన్లు 5 శాతం గా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభాఅక్షడులు యర్రంశెట్టి అప్పన్నబాబు, మజ్జి సత్యనారాయణ, బంగారు లక్షీనారాయణమూర్తి, కోనా రాజుబాబు , కన్నబాబు, నూకరాజు, రెల్లి యూత్ నాయకులు ,మహిళలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహాత్మా...మమ్మల్ని మన్నించు



ఎలమంచిలి, అక్టోబర్, 27, ప్రభాతవార్త

గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలి, ఆయన అడుగుజాడల్లో నడవాలని ఉపాధ్యాయులు మొదలుకుని రాజకీయ నాయకులు నీతులు చెబుతారు. కానీ ఆయన కోసం జేబులో పది రూపాయలు కూడా తీసి వెచ్చించరు. మండలంలోని జంపపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహం శిథిలావస్థకు చేరుకుంది. గాంధీజీ ముఖాన్ని కొందరు ఆకతాయిలు పాడుచేసారు. దానిని సరిచేయకుండా వదిలివేయడంతో గాంధీజీ ముఖం వికృతంగా కనిపిస్తుంది. ఈ విగ్రహాన్ని అలాగే ఉంచి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించే కార్యక్రమం కూడా అక్కడే జరుగుతుంది. గత కొంతకాలంగా ఇదే పరిస్థితి నెలకొంది. స్వతంత్రం తెచ్చిన గాంధీజీ విగ్రహానికి ఇలాంటి పరిస్థితి నెలకొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాని ఉపాధ్యాయులు కానీ ఎవరు పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి పలు సందర్భాల్లో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అలా వసూలు చేసి గాంధీ విగ్రహాన్ని బాగు చేయవచ్చు. లేదా ఉపాధ్యాయులే కొంత మొత్తం వేసుకుని సరి చేయవచ్చు. లేదా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులకు విషయం చెప్పినా ఇట్టే సమస్య పరిష్కారం అవుతుంది. కానీ ఇవేమీ జరుగలేదు, పిల్లలు, ఉపాధ్యాయులు స్కూల్ కు వచ్చి వాళ్ల పని వారు చేసుకుపోతున్నారు తప్ప గాంధీ విగ్రహం వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ విగ్రహాన్ని పూర్తిగా తొలగించి కొత్త విగ్రహం ఏర్పాటు చేయాలంటే మండల పరిషత్ నిధులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ద్వారా మంజూరు చేయించుకోవచ్చు. దీనిపై ప్రధానోపాధ్యాయులను వివరణ కోరగా కొంతమంది ఆకతాయిలు క్రికెట్ ఆడుతూ విగ్రహాన్ని పాడు చేశారని దీనిపై గతంలో పోలీసులు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. విగ్రహాన్ని బాగు చేయించడమో, కొత్తది ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది తప్ప పోలీసులు ఏం చేయగలరు ? ఈ విషయం లో ఉపాధ్యాయుల బాధ్యతారాహిత్యం కనిపిస్తుందని గ్రామస్తుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

## కాఫీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

# లేదంటే సమ్మె చేపడతాం

### కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగేరి సుందర్రావు డిమాండ్:



పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం చుట్టుమట్ట ఏపిఎఫ్డిసి కాఫీ ఎస్టేట్ పరిధిలోగల కార్మికుల తో ఈరోజు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాఫీ కార్మిక సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగేరి.సుందర రావు మాట్లాడుతూ పెదబయలు మండలంలో గల చుట్టు మెట్ట పరిధిలో ఉన్న కాఫీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కాఫీ కార్మికుల దీర్ఘకాలికమైనసమస్యలు పరిష్కారం చేయకపోతే నవంబర్ 1 నుండి సమ్మెకు వెళ్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి అధికారులకు హెచ్చరించారు. గతంలో అనేక సందర్భాల్లో కార్మికుల యొక్క సమస్యలపై ఏపీఎఫ్డిసి అధికారులకు వివిధ రూపంలో వినతిపత్రం ఇచ్చినప్పటికీ, కార్మిక సంఘాలతో చర్చలు జరిపి నేటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా చేయకుండా కాలయాపన యాజమాన్యం చేస్తుంది. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే నవంబర్ 1తారీఖు తర్వాత సమ్మెకు వెళ్తామని అధికారులకు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వీడిఏ పాయింట్ల ప్రకారం, కార్మికుల రోజువారి కూలి రేట్లు342.46 పైసలు, పండ్ల సేకరణ కేజీకి 6 రూపాయలు, పెంచాలని,కార్మికులకు ఈ పీ ఎఫ్ సౌకర్యం కల్పించలని, వారంతాపు పేమెంట్ చేయాలని, ప్రమాదాలు జరిగితే మెడికల్ ఖర్చులు ఇవ్వాలని, క్షేత్రస్థాయి సిబ్బంది ప్లాంటేషన్ కండక్టర్స్ ను నియామకం చేపట్టాలని, హెల్పర్స్ కు ప్రమోషన్ కల్పించి, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి లేనియెడల సమ్మెకు కార్మికులతో సన్నాదం అవుతున్నామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి అధికారులకు కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగేరి.సుందర్రావు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమానికి కిముడు సిద్దేశ్వర రావు, కి మూడు స్వామి, కొర్ర.కొండబాబు, చంటిబాబు, కి మూడు పెద్ద లక్ష్మి, రాధమ్మ, తుల్లమ్మ, రంభ, మనీ, మరియు కార్మికులు పాల్గొన్నారు.

# వరాలిచ్చే కల్పవల్లి.. 'కల' నెరవేర్చిన చింతాలమ్మ తల్లి..!

### వేడుక లా మొక్కుతీర్చుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే దంపతులు



కొయ్యూరు, అక్టోబర్, 27, ప్రభాతవార్త



'వరాలు ఇచ్చే కల్పవల్లి, కలలు నెరవేర్చే శ్రీశ్రీశ్రీ చింతాలమ్మ తల్లి' అంటూ వేలాదిమంది భక్తులు, అభిమానులు, పార్టీ శ్రేణుల నడుమ రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు ఆదివారం మండలంలోని చింతాలమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శిరీష కు ఎంత అనూహ్యంగా టిడిపి టికెట్ వరించిందో, అంతే అనూహ్యంగా ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీనికి 'అంతా ఆ చింతాలమ్మ తల్లి దయ' అని భావించారో ఏమో? తెలియదు గాని ఆదివారం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు సుద్దాలమ్మ ఘాట్ రోడ్డుకు విచ్చేసి ఆ తల్లికి సాంప్రదాయబద్ధంగా, శాస్త్ర యుక్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మొక్కు తీర్చుకున్నారు. అనంతరం సుమారు 15 వేల మందికి విందు ఏర్పాటు చేశారు. అంతేగాక ఆ సమయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ ఆవరణ అంతా తీర్థ మహోత్సవములా మారిపోయింది. ఈ సమయంలో పలువురు అభిమానులు పార్టీ కార్యకర్తలు నేతలు ఎమ్మెల్యే శిరీష దంపతులను కలిసి సమస్యలను విన్నవించారు. ఆలయ నిర్మాణానికి సాయం అందించమని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే దంపతులు రూ. 18,500లు ఆర్థిక సాయం అందించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి నేతలు గొలిసింగి సత్యనారాయణ, తోట దొరబాబు, కొట్టేటి భాస్కరరావు, కొర్రు రామమూర్తి, కినబెరి వరలక్ష్మి, బూదరాళ్ల పండు, చక్రి తదితర కార్యకర్తలు అభిమానులు నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పాడేరు పాన్ షాప్ దొంగతనానికి ప్రయత్నించిన దొంగలు:

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాత పాడేరు లో షేక్ నజీర్ పాన్ షాప్ లో దొంగతనం చేయడానికి దొంగలు ప్రయత్నించారు.వివరాల్లోకి వెళితే..పాత పాడేరు నివాసం ఉంటున్న షేక్ నజీర్ పాన్ షాప్ నిర్వహిస్తున్నారు.ఐతే శనివారం రాత్రి 11 గంటలు సమయంలో పాన్ షాప్ దొంగతనానికి ముందుగా తాళం వేసి ఉన్న గెడను ఇనప రాడ్డుతో మెట్టిగించారు.ఆసమయంలో అటువైపుగా వస్తున్న వ్యక్తులను గమనించి దొంగలు అక్కడ నుంచి పారారు అయ్యారని స్థానికులు పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

అనకాపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త




ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. స్థానిక నర్సింగ్ రావు పేట లో ఉన్న శ్రీ కొలపర్తి అప్పారావు ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం నకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గౌ"శ్రీ" పాకలపాటి రఘువర్మ గారు హాజరై సమావేశంను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రం లోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. శాసనమండలి వేదిక కొన్ని సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వంలో ఆశించిన స్థాయిలో గత ప్రభుత్వ స్పందన లేక కొన్ని సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయన్నారు. వాటన్నిటినీ పరిష్కరించి తీరుతామన్నారు. ప్రభుత్వం కూడా అనుకోవడంగా ఉన్నందున అన్ని ఉపాధ్యాయ సమస్యల్ని పరిష్కరించి చూపిస్తామన్నారు. స్థాయికి మించిన హామీలు, స్థాయికి మించిన మాటలు చెప్పాల్సిన పనిలేదన్నారు. రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఎప్పటి నుండే ప్రణాళికా యుతంగా ముందుకు వెళ్దామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో, స్థానికంగా ఉన్న పరిస్థితుల్లో ఎవరు సమస్యలు పరిష్కరించగలరో విజ్ఞులైన ఉపాధ్యాయులందరూ ఆలోచించగలరన్నారు. ఉపాధ్యాయుల తెలివైన నిర్ణయం తమకు శత శాతం అనుకూలంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటపతిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ్, జిల్లా నేతలు కె.శ్రీనివాసు, కరుణాకర్, టి.రామకృష్ణ, ధర్మారావు, దుర్గాప్రసాద్, ధనుర్జయి, జగన్మోహన్, డి నూకరాజు, కొణతాల గణేష్, నూకేష్ మరియు ఉమ్మడి జిల్లాల నుండి ఆయా మండలల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

### క్లాస్ మేట్ కుటుంబానికి...

## పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం

గొలుగొండ అక్టోబర్, 27 ప్రభాతవార్త



ఏ ఎల్ పురం హైస్కూల్లో 2001 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తన క్లాస్ మేట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఆదివారం ఎల్ పురం హైస్కూల్లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడు మృతి చెందాడని స్మరించుకొన్నారు. మృతి చెందిన ధారకొండ శ్రీనివాసరావు కుటుంబానికి పూర్వ విద్యార్థులందరూ 30 వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందించారు. తామంతా శ్రీనివాసరావు కుటుంబానికి అండదండగా ఆర్థిక భరోసా కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో... చదవటం మాకిష్టం

గొలుగొండ అక్టోబర్, 27 ప్రభాతవార్త



గొలుగొండ శాఖ గ్రంథాలయంలో ఆదివారం స్థానిక విద్యార్థులతో గ్రంథాలయ అధికారి రాజబాబు చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు ఆటల్లో నిమగ్నం కాకుండా చదవడంపై ఇష్టాన్ని పెంచుకునేలా ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చరిత్రను తెలియజేసే కథల పుస్తకాలు, ఆహ్లాదాన్ని కలిగించే చిట్టి కథలు తోపాటు మరిన్ని విజ్ఞాన పుస్తకాలను విద్యార్థులకు అందించి చదివిస్తున్నట్లు తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్

### అనకాపల్లి జిల్లా ఇన్చార్జిగా కోట్టగుల్లి రామారావు నియామకం

పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్17వ కార్యవర్గ సమావేశం తిరుపతి పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 26 జిల్లాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గౌరవ అధ్యక్షులు కోట్టగుల్లి రామారావుని రాష్ట్ర కార్యవర్గం అనకాపల్లి జిల్లా ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా తిరుపతి పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ మరియు రాష్ట్ర కార్యవర్గం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శంకర్రావు, రాష్ట్ర అధ్యక్షులు డి వి సత్యనారాయణ ,ఉపాధ్యక్షులు కే పాల్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శ్రీహరి రావు , కార్యదర్శి మాదన్న , ట్రెజరర్ శ్రీధర్ రవిబాబు మరియు 26 జిల్లాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీసీ హరీష్ , కోరమంట్ల నరసింహులు, అంబాల శ్రీనివాసరావు ,కే కృష్ణ, ,శ్రీనివాసరావు ,కే కోటేశ్వరరావు, రత్నాకర్ రావు, దస్తగిరి, ఎస్.కె అస్లం,, ఎం శ్రీనివాసరావు,వంతాల గోవింద్,దామోదర్, మరియు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## లక్షలు దాటిన ఆధార్ అప్ డేట్

## సమస్యలు తీరేదెప్పుడో..

( సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు పనిచేయకపోవడంలో నిర్లక్ష్యం))

రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త




మనిషి జీవితం నిత్యం ఆధార్ తో ముడిపడి ఉంది. పదేళ్లలోపు ఆధార్ అప్డేట్ కాకపోతే ఇన్ వాల్యుడ్, 12 సం. అయితే క్లోజ్ ఇది ఆధార్ నిబంధనలు గా చెప్పవచ్చు. 2010..15 సం. మధ్యలో ఆధార్ పొందినవారు ఆధారాలతో అప్డేట్ చేయించుకోవాల్సి ఉంది. జిల్లాలో గల 22 మండలాల్లో ఉన్న 73 సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు మంజూరైతే 46 మాత్రమే పనిచేస్తున్నాయి. రంపచోడవరం నియోజకవర్గంలో 30 సచివాలయాల కు ఆధార్ కేంద్రాలు మంజూరు అయితే 18 మాత్రమే పనిచేస్తున్నాయి. ఐటిడిఏ ద్వారా 12 మొబైల్ ఆధార్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా గణాంకాలు ప్రకారం 5 సం. నుండి 15 సం. లోపు వారు 69, 482 మంది, 15 సం. నుండి 17 సం. లోపు వారు 72, 972 మంది, 18 సం. దాటిన వారు 1లక్షా 42 వేల మందికి ఆధార్ అప్డేట్ చేయాల్సి ఉందని ప్రాథమిక సమాచారం. వీటిలో లక్షమంది రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని వారికి అప్ డేట్ చేయాల్సి ఉంది. చిన్నారులకు ఆధార్ అప్ డేట్ చేసే సందర్భంలో పత్రాలు ల్లో చిన్న చిన్న పొరపాట్లు వల్ల అప్ డేట్ కాక ప్రభుత్వ పథకాలను పొందలేక పోతున్నారు. జనన, మరణాలు, ఆస్థి మార్పిడి, పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి అఫిడవిట్ ను అడగటం జరిగేది. అల్లూరిజిల్లా ప్రస్తుత కలెక్టర్ దినేష్ కుమార్ పంచనామా, వ్యక్తిగత హామీ తో పత్రాలను ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిస్కారానికి కృషి చేసారు. సచివాలయాల్లో ఆధార్ సెంటర్లకు జిపిఎస్, ఐ డి లేక ఇతర సమస్యలు ఉన్నాయా అనే వాటిపై క్షేత్రస్థాయికి వచ్చి అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. సచివాలయాల్లో ఎన్నిరకాల సేవలు అందుతున్నాయో కనీస తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. ఆధార్ అప్డేట్, చిన్న, చిన్న తప్పులను సరి చేయడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లి రవాణా, డబ్బు, సమయాలను వృధా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం గడువు ఇస్తుందని అంటూ కాలం వెళ్లదీస్తే ఒక్కసారిగా నిలుపుదల చేస్తే పరిస్థితి ఏమిటో ఆలోచించ వలసిన అవసరం ఉంది. ఆధార్ క్యాంపులు అంటూ కాకుండా ప్రత్యేకంగా ఆధార్ సమస్యలపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయండి..

### పరిహారం- పునరావాసం కల్పించండి. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లకు జమాల్ ఖాన్ వినతి

చింతూరు, అక్టోబర్, 27, ప్రభాతవార్త





ముంపు మండలల్లోని పోలవరం నిర్వాసిత కుటుంబాలకు త్వరితగతిన పునరావాసం పరిహారం చెల్లించలని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు తెలుగుదేశం నాయకులు మొహమ్మద్ జమల్ ఖాన్ ఆదివారం విశాఖపట్నం గాజువాక లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పళ్ళ శ్రీనివాస్ యాదవ్ కలిసి వినతి పత్రం అందించారు. ఆదివారం గాజువాక లో ఉన్న శ్రీనివాస్ యాదవ్ను జమాల్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం, శ్రీకృష్ణుని చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సన్మానించినారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ జమాల్ ఖాన్ ను సన్మానించినారు. ముంపు మండలాల నుండి జమాల్ ఆధ్వర్యంలో తరలి వచ్చిన తెలుగుదేశం నాయకులు ముంపు మండల సమస్యలపై అధికారుల నిర్లక్ష్యంపై శ్రీనివాస్ యాదవ్కు వివరించారు. ముంపు మండలాల సమస్యల పై జమాల్ ఖాన్ వివరిస్తూ వరదల కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, భారీ వర్షాలకు పేద మధ్యతరగతి వారి ఇల్లు కోల్పోయి నష్టపోతున్నారని ప్రతి సంవత్సరం సంభవించే వరదలు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని దానితోపాటు ఈ ప్రాంత గిరిజనులు సాగు చేస్తున్న పంట పొలాలు కూడా ముంపు కు గురై రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని తెలిపారు. కేవలం వర్షాధారిత పంటలు మాత్రమే సాగు చేయడం జరుగుతుందని లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి పథకాలు అందుబాటులో లేకపోవడం, గత ప్రభుత్వం ఏర్పాటులో నిర్లక్ష్యత కారణంగా వ్యవసాయం రంగం కుంటు పడిందన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులు భారీ వర్షాలు,వరదలకు పూర్తిగా దెబ్బతిని అత్యావసర సమయాలలో ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి కూడా లేదన్నారు. గతంలో కళ్యాణమస్తు, షాదీ ముబారక్ వంటి ఉండేవని వైసీపీ ప్రభుత్వం ఆపివేయడంతో ఎంతోమంది ముస్లిం మైనారిటీ హిందూ వివాహ సమయాల్లో ఎంతో ఆశగా ఎదురు చూసిన పథకం అంద ని ద్రాక్ష గానే మిగిలిపోయిందని ఆ పథకాలను మరల కొనసాగించాలని కుటుంబాలు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో అధికారంలోకి వచ్చినాక మీ కష్టాలను తీర్చే బాధ్యత తమదేనని హామీ ఇవ్వడం జరిగిందని నమ్మకాన్ని వమ్ము చేయకుండా మాటపై నిలబడి ప్రజా హామీకి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా ఆయన క్లుప్తంగా వివరించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ యాదవ్ ఈ విషయాలను సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించే టందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పళ్ళ శ్రీనివాస్ యాదవ్ ను కలిసిన వారిలో నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కర్, మాజీ ఎంపీటీసీ పోడియం అప్పారావు, రసూల్, ముత్యాలశ్రీరామ్, పసుపులేటి సాల్మన్ రాజు, పొదిలి రామారావు, సీలం తమ్మయ్య, తుర్రం ముత్తయ్య, కురసం ప్రసాద్, అణిగి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



గొలుగొండ అక్టోబర్, 27 ప్రభాతవార్త

స్థానిక బీసీ బాలుర వసంత గృహాన్ని నర్సీపట్నం ఏబి సి డబ్ల్యు ఓ గోపీనాథ్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను వసతి గృహాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మడ్డ అప్పారావు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ పట్నాల కృష్ణ కుటుంబాన్ని ఆదుకున్న స్వర్ణకార సంఘం...

ఎలమంచిలి, అక్టోబర్, 27, ప్రభాతవార్త



పట్నంలోని స్వర్ణకార వృత్తి చేస్తూ ఇటీవలే మృతి చెందిన పట్నాల కృష్ణ కుటుంబానికి స్వర్ణకార సంఘం లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసినట్లు స్వర్ణకార వర్తక సంఘం అధ్యక్షుడు సున్నం నాగేశ్వరరావు తెలిపారు స్వర్గీయ కృష్ణ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు దీనికి సహకరించిన స్వర్ణకార వర్తక సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

### చింతాలమ్మ తల్లికి మొక్కులను తీర్చుకొన్న ఎమ్మెల్యే దంపతులు



రంపచోడవరం, రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త

ఎన్నికల్లో గెలుపొంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొక్కులు తీర్చుకొంటామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, విజయ్ భాస్కర్ దంపతులు కొయ్యూరు మండలం చింతాలమ్మ తల్లికి మొక్కుకొన్నారు. ఆదివారం చింతాలమ్మ తల్లికి ఎమ్మెల్యే దంపతులు మొక్కులను తీర్చుకున్నారు. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో డప్పులతో అమ్మవారి ఆలయానికి చేరుకొన్నారు. ఆంజనేయ స్వామి, షిర్డీసాయిబాబాలకు ముందుగా పూజలను చేశారు. అమ్మవారికి దీప, దూప, నైవేద్యాలతో పూజలను చేసి పట్టు వస్త్రాలను. సమర్పించారు. అనంతరం జరిగిన విందు కార్యక్రమానికి రంపచోడవరం, చింతూరు డివిజన్లతో బాటు పాడేరు, కొయ్యూరు ప్రాంతాల నుండి భారీగా టిడిపి, జనసేన, బిజెపి పార్టీలవారు, అభిమానులు తరలివచ్చి ఎమ్మెల్యే దంపతులు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును స్వీకరించారు. చింతాలమ్మతల్లి గుడి ప్రాంతమంతా జనసంద్రంలో తిరునాళ్ళను తలపింపజేసింది.

### బిసి వసతి గృహా విద్యార్థినులకు రగ్గులు పంపిణీ

రాజవొమ్మంగి అక్టోబర్, 27, ప్రభాతవార్త



రాజవొమ్మంగి బి.సి. బాలికల వసతి గృహంలో ఉంటూ మూడో తరగతి నుండి పదోతరగతి వరకూ చదువు కుంటున్న 55 మంది విద్యార్థినులకు రగ్గులు వచ్చాయి. వాటిని వెల్ఫేర్ ఆఫీసర్ దుర్గా భవాని విద్యార్థినులకు పంపిణీ చేశారు. చలితీవ్రత పెరుగకుండా ముందుగానే అధికారులు రగ్గులను పంపించారని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాపారత్నం, గన్నమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రోడ్లపై కుక్కలు.. ఇళ్లపై కోతులు..!

### శునక, వానరాలతో హడలెత్తిపోతున్న ప్రజలు





కొయ్యూరు, అక్టోబర్, 27, ప్రభాతవార్త

నిత్యం రోడ్లపై కుక్కలు, జిల్లా పైకప్పులపై కోతులు స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. మండల కేంద్రమైన రాజేంద్రపాలెం తో పాటు, చుట్టుపక్కల గ్రామాలైన సింగవరం, కొయ్యూరు, కాకరపాడు, సురేంద్ర పాలెం, చీడిపాలెం గ్రామాలతో పాటు మండలంలోని పలు పంచాయతీలలో ప్రస్తుతం కుక్కలు, కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. మండల కేంద్రంలో అయితే ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. దీనితో మైనర్లు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రోడ్డుపై అడుగెట్టడానికి భయపడిపోతున్నారు. కోతులను, కుక్కలను నియంత్రిస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చిన హామీలను ఎన్నికల తరువాత పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్యపై విన్నవించిన వారు పట్టించుకున్న దాఖలాలు కనబడలేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కుక్కలు, కోతులను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ల ఓటర్ల నమోదు కార్యక్రమం



పాడేరు, అక్టోబర్, 27 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ల ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా శాఖ సభ్యులు మరియు మండల శాఖ సభ్యులు కలిసి పాడేరు మండల పరిధిలో గల టి డబ్ల్యూ ఏ హెచ్ స్కూల్ బాలికల కందమామిడి, టిడబ్ల్యూఏహెచ్ స్కూల్ మోదపుట్టు, కేజీబీవీ పాడేరు, ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ పాడేరు, ఏపీ రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల గర్ల్స్ పాడేరు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పాడేరు, గవర్నమెంట్ హై స్కూల్ పాడేరు ఉన్నత పాఠశాలను సందర్శించి ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు ఆర్ జగన్ మోహన్ రావు , జిల్లా కార్యవర్గ సభ్యులు బి సోంబాబు, ఎస్ శాంత కుమారిగారు పాడేరు మండల అధ్యక్షులు కె పోతురాజు , ప్రధాన కార్యదర్శి వి బైరావమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి "కొలనాటి"



నక్కపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం 17వ కార్యవర్గ సమావేశానికి మనలోని నక్కపల్లి చెందిన ఎలక్ట్రికల్ అసోసియేషన్ కోశాధికారి కొలనాటి సాయి, పలువురు ప్రతినిధులతో ఆదివారం తిరుపతి లో జరుగుతున్న సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల నలుమూలల నుంచి హాజరయ్యారు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. ఆ చర్చల్లో సాయి పాల్గొని అనకాపల్లి జిల్లా తరఫున పలు విషయాలను సమావేశంలో వారి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు కనికెళ్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లంక వేదాపాత్రుడు లు కలిసి సాయి కొలనాటి చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర కమిటీతో అనుబంధ సంస్థల అనకాపల్లి జిల్లా ఎలక్ట్రికల్ యూనియన్ ని అన్ని మండలాల్లో కూడా కలుపుకుంటూ ముందడుగు వేద్దామని రాష్ట్ర నాయకత్వం ఆదేశించడం సంతోషిదాయకమని సాయి అన్నారు.

## కారు ఢీ: పారిశుద్ధ్య కార్మికుడు మృతి..

నక్కపల్లి, అక్టోబర్, 27, ప్రభాతవార్త



నక్కపల్లి జాతి రహదారిపై శనివారం రాత్రి కారు ఢీకొట్టిన సంఘటనలో పారిశుద్ధ్య కార్మికుడు మృతి చెందాడు. నక్కపల్లి కి చెందిన లోడ సూర్యారావు(58) ,నక్కపల్లి మేజర్ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కాళ్ళ కృత్యాలు తీర్చుకునేందుకు జాతీయ రహదారి మీదకు వచ్చి రోడ్డు దాటుతుండగా విశాఖపట్నం నుంచి తుని తుని వైపు వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొట్టిన ప్రమాదంలో సూర్యారావు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని విశాఖపట్నం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. బంధువులు ఫిర్యాదు మేరకు సీఐ కే కుమార్ స్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులను ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వీసం నానాజీ, కార్యదర్శి పివిపి రాజశేఖర్, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, తదితరులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## బాణసంచా నిల్వలు, తయారీ విక్రయాలకు అనుమతులు తప్పనిసరి



**విజయనగరం అక్టోబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**

దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా పేలుళ్ల ప్రమాదాలు జరగకుండా బాణసంచా నిల్వ ఉండే గొడౌన్లు విక్రయించే లైసెన్స్ షాపులు తాత్కాలిక బాణసంచా విక్రయ షాపుల వద్ద వ్యాపారులు తప్పనిసరిగా ముందుస్తు జాగ్రత్తలు, రక్షణ చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు చేపట్టాలని సంబందిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదివారం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా విక్రయించేందుకు విక్రయదారులు తప్పనిసరిగా సంబందిత అధికారుల నుంచి తాత్కాలిక అనుమతులు పొందాలనానరు. తాత్కాలికంగా బాణసంచా విక్రయాలు చేపట్టే వ్యాపారులు తమ తాత్కాలిక షాపులను నివాస ప్రాంతాలకు ఆసుపత్రులకు దూరంగా ఉండే విధంగా పట్టణ, గ్రామ శివారుల్లో బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే షాపులు ఏర్పాటు చేయాలన్నారు. షాపుల మద్య తప్పనరిగా 15 మీటర్లు నిర్థిష్ట దూరం ఉండాలన్నారు. బాణసంచా అనుమతులు ఉన్న షాపుల నుంచి మాత్రమే తాత్కాలిక లైసెన్స్‌లు పొందిన విక్రయిదారులు బాణసంచాను కొనుగోలు చేయాలన్నారు. షాపుల వద్ద ప్రమాదాల నియంత్రణకు ఇసుక బస్తాలు, నీటి టబ్బులు, ఫైర్ నియంత్రికలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. షాపుల వద్ద ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా ఉండి ఒకేసారి కొనుగోలు చేయకుండా చూసుకోవాలన్నారు. గొడౌన్లు వద్ద వెలుగు ఉండే విధంగాను లోపలకు, బయటకు వెళ్ళే:దుకు వేర్వేరుగా ద్వారాలు ఉండే విధంగా చూడాలన్నారు. గొడౌన్లలో సురక్షితమైన వైరింగ్, ఫైర్ అలారమ్ ఉండే విధంగా షాపు యజమానులు చర్యలు చేపట్టే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షాపు యజమానులు బాణసంచా విక్రయించే షాపులు, నిల్వ ఉండే గొడౌన్లు, తాత్కాలిక షాపుల వద్ద ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలని లైసెన్స్‌లో అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

## వెయ్యి ఫారం పాండ్స్ నిర్మాణం లక్ష్యం

**రామభద్రపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**



మండలంలో వెయ్యి పారం పాండ్స్ నిర్మాణానికి లక్ష్యంగా పెట్టుకున్నామని జాతీయ ఉపాధి హామీ పథకం ఎపివో గొలగాని త్రినాధరావు తెలిపారు. మండల పరిధిలోని కొండకెంగువ గ్రామంలో శుక్రవారం ఫారం పాండ్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 34 ఫారం పాండ్స్ వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. మిగిలినవి మార్చి 31లోగా పూర్తి చేస్తామన్నారు. భూగర్బ జలాలు పెంచడానికి వర్షపు నీరు ఇంకిప చేయడానికి వీటి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఒక్కొక్క ఫారం పాండ్స్ నిర్మాణానికి 60 వేలు ఖర్చు చేస్తామని తెలిపారు. మ్యాజిక్ ఫోక్ ఫిట్స్ ప్రతి పంచాయతీలో 50 నుంచి వంద నిర్మించాలని దీని కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ తదతరులు పాల్గొన్నారు.

## పాత రేల్వే గేటు ప్రాంతంలో ఆండర్ బ్రిడ్జి నిర్మించండి



**గరివిడి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

పాతరేల్వేగేటు ప్రాంతంలో అండర్ బ్రిడ ఇజ నిర్మించాలని స్థానిక వ్యాపారులు, ప్రజానీకం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడుకి వినతి పత్రం అందించారు. పాత రైల్వేగేటు ప్రాంతంలో అండర్ బ్రిడ్జి లేక పోవడం వల్ల వాహన దారుల ప్రజానీకం తీవ్ర అవస్థలు అనుభవించి రైల్వే వంతెన దాటి వెళ్ళాల్సి వస్తుందని వారు వాపోయారు. రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అనంతరం గరివిడి రెండు ప్రాంతాలుగా విడిపోయే పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. పట్టాలు ఇరువైపులా రక్షణ గోడ నిర్మించడం వల్ల ఇరు కాలనీల ప్రజలు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గరివిడి ప్రజానీకం ఆవేదన చెందారు. తక్షణమే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు ముక్తకంఠంతో విన్నవించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి వెంకటరావు ఇక్కడ అండర్ బ్రిడ్జి నిర్మాణ విషయంలో ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు టిడిపి రాష్రట కార్యదర్శి కిమిడి రామ మల్లిక్‌నాయుడుకి స్థానిక వ్యాపారులు, ప్రజానీకం విన్నవించారు. ఈ కార్యక్రమంలో శీరపు శ్రీను, వర్తక, వ్యాపార ప్రతినిధి వాసు, ఇతర వ్యాపారులు, స్థానిక వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు దృష్టికి సమస్య తీసుకెళతానని స్థానికులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## 14న అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీట్

**పార్వతీపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే నెల 14న మెగా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాధ్యాయులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 14 బాలల దినోత్సవం రోజున మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జిల్లాలోని ప్రతి పాఠశాలలో చేపట్టాలన్నారు. ఒక పండుగ వాతావరణంలో పేరెంట్ టీచర్స్ సమావేశాలు జరగాలని తెలిపారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడం మొదలైన ఫలితాలు సాదించడం పాఠశాల అభివృదిధ కోసం సరికొత్త ఆలోచనలు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. సమావేశాల్లో విద్య, క్రీడలు, న్యూట్రీ గార్డెన్, మైస్కూల్, మై ఫైడ్ వంటి అంశాలపై చర్చించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పదోతరగతి ఫలితాల్లో గత రెండేళ్ళుగా రాష్ట్రంలోనే జిల్లాను ప్రధమ స్థానంలో నిలిపార,ఇ ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో ఈ ఏడాది కూడా జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఇందుకు ఈ సమావేశాలు దోహదపడతాయని కలెక్టర్ అన్నారు. మై స్కూల్ మై ఫైడ్ ఇప్పటికే జిల్లాలో కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లబిస్తుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో మెగా ఈవెంట్స్‌ను ఉపయోగించుకోవాలని ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ప్రదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యం



**చీపురుపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

మంలంలోని గ్రామాల వారీగా మౌలిక వసుతుల కల్పించడమే ప్రదాన ధ్యేయంగా మండల పరిషత్ నిధులు ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీషలు అన్నారు. ఆదివారం చీపురుపల్లి మండల రామలింగాపురంలో సుమారు పది లక్షల రూపాయల వ్యయం తో సిసి రోడ్లు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల వారీగా పనులను గుర్తించి సమస్యలు ఉన్నచోట తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, మురికి కాలువల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు ఇప్పిలి అనంతం, జిల్లా వెఎస్సార్ సిపి నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, మాజీ పిఎసిఎస్ ప్రెసిడెంట్ బెల్లాన త్రినాద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీపురుపల్లి మండలంలో ఉన్న 19 గ్రామ పంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మండల పరిషత్, జిల్లా పరిషత్ ద్వారా చేపడుతున్నామన్నారు. ఇప్పిలి రాము, గవిడి సురేష్, బెల్లా రమణ, పాండ్రంకి వాసు, అప్పలనాయుడు, గణేష్ పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలో ప్రత్యే బహుమతి అందుకున్న నందిని

**సాలూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**




పార్వతీపురంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర యంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పట్టణానికి చెందిన కొల్లి నందిని ప్రత్యేక బహుమతిని దక్కించుకుంది. సమాజం కోసం విజ్ఞానం నినాదంతో జనవిజ్ఞాన వేదిక జిల్లాస్థాయిలో ప్రతిభ పరీక్ష నిర్వహించారు. సాలూరు ఉన్న కొల్లి అప్పలనాయుడు మున్సిపల్ హైస్కూల్ తరపున మరో ఇద్దరు విద్యార్థులతో కలిసి హాజరైన తొమ్మిదోతరగతి విద్యార్థిని నందిని ప్రతిబా పరీక్షలో పాల్గొంది నఅంతరం నిర్వహించిన ప్రశ్నా విభాగంలో ప్రత్యేక బహుమతిని దక్కించుకుంది. జిల్లా విద్యాశాఖాధికారి తిరుపతి నాయుడు చేతుల మీదుగా ప్రత్యేక బహుమతి అందుకుంది అన్నింటిలోను ప్రతిభ చూపెడుతున్న నందిని పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## బ్రాహ్మణ సంఘం సభ్యులకు ఉచిత బీమా



**శృంగవరపుకోట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

విశాఖ బ్రాహ్మణ సంక్షేమం సంఘంలో వందమంది సభ్యులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించామని సంఘం అధ్యక్షుడు వి.హరినాద్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సంగంలో ఉన్న రెండు వందల మంది సభ్యులలో సంఘం ఉపాధ్యక్షుడు సి.హెచ్ ఎఇఎస్వీ సతీష్ తన సొంత నిధులతో వంద మంది సభ్యులకు పది లక్షల ప్రమాదం బీమా చేయించినట్లు ఆయన తెలిపారు.

## లక్ష్మీపురంలో గ్రామదేవత పండుగ



**మెంటాడ, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

మండలంలో లక్ష్మీపురం గ్రామ దేవత పండుగ ఘనంగా జరిగింది. ఈ పండుకు సుమారు వెయ్యి మంది పైగా గ్రామానికి బందువులు చుట్టాలు రావడంతో ఘర్షణలు, గొడవలు జరగకుండా ముందుస్తు మద్యపానం గ్రామంలో అమ్మరాదని గత రెండు రోజుల దండోరా వేశారు. గ్రామ పెద్దలు మాటలు పెడచెవిన పెట్టి అమ్మకాలు జరిపారో 20 వేలు రూపాయలు జరిమానా అని తెలియజేయడం జరిగింది. తద్వారా గ్రామంలో అంతా సక్రమంగా జరగాలని రగామ ప్రజలు ప్రత్యేకమైన పూజలు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో చిన్న, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## నెల్లిమర్ల అభివృద్దికి ప్రణాళిక బద్దంగా కృషి



**నెల్లిమర్ల, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

నెల్లిమర్ల నగర పంచాయతీ అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళుతున్నట్లు తెలుగుదేశంపార్టీ నెల్లిమర్ల మండల కిమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్ స్పష్టం చేశారు. నగర పంచాయతీ పరిధిలోని 13,14 వార్డుల్లో ఆయన ఆదివారం పర్యటించారు. గాంధీనగర్ కాలనీలో పార్క్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీకి చెంది రెబల్‌స్టార్ యూత్ ప్రతినిధులు ఆనంద్‌కుమార్‌ని కలిసి ప్రభుత్వ స్థలాలు అక్రమణకు గురికాకుండా చూడాలని పార్క్ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి యువకుల కోసం జిమ్‌ని ఏర్పాటు చేయాలని స్థానికుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆనంద్‌కుమార్ స్పందించారు. పార్కును అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమణకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆనంద్‌కుమార్ చెప్పారు. పార్కుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రదానంగా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సిమెంటు రోడ్డు సిసి కాలువలు మొదటి దశలో నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి ఆదినారాయణ, మడుమంచి లక్ష్మణరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూగబోయిన సంచార గ్రంథాలయం

**చీపురుపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**



రెడ్డి రమణ ఆయన పేరు వింటే స్వచ్ఛంద సేవ గుర్తుకొస్తుంది. చిన్న పెద్ద ముసలి, ముతక, అనాధ, యువత, అనే తేడా లేకుండా అందరి గుండెల్లో స్వచ్ఛంద సేవకుడిగా సంచార గ్రంథాలయం ద్వారా విద్యార్థులకు యువతకు, అక్షర సంపాదనను అందించే ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రమణ అకాల మరణంతో చీపురుపల్లి పట్టణంలో విషాదచాయలు అలుముకున్నాయి. చీపురుపల్లితో పాటు గరివిడి, గుర్ల, మెరకముడిదాం విజయనగరం జిల్లాలో పలు ప్రాంతాలకు పరిచయస్తుగా స్వచ్ఛంద సేవకుడుగా గుర్తింపు పొందిన రెడ్డి రమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో తలకు బలమైన గాయమై విజయనగరం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చంఎదారు. సంస్థ ఆధ్వర్యంలో కొన్ని వేల మొక్కలు నటే జీవం పోసిన రమణ గుండె ఒక్కసారి ఆగిపోవడంతో పలువురు ప్రముఖుల సైతం రమణ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి పట్టణంలోని శివారు సిటీ కేబుల్ కార్యాలయం నుంచి యువకులు సామాజిక కార్యకర్తలు రమణ అభిమానులు బారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి రమణ మృతదేహాన్ని ఆగ్రహారం వరకు తరలించారు. రమణ మృతదేహం ర్యాలీతో చీపురుపల్లి పట్టణంలోని ప్రదాన రహదారులు కిటకిటలాడాయి. సమాజ సేవకే జీవితాన్ని అంకితం చేసిన రహన కుటుంబాన్ని సామాజిక వాదులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అక్రమంగా తరలిస్తునన 50 మద్యం బాటిల్ సీజ్ వ్యక్తి అరెస్టు

**రామభద్రపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

మండలంలో హెడ్‌క్వార్టర్‌లో గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద ఒక వ్యక్తి అనుమాన స్పదంగా తిరుతుండగా ఎస్.ఐకి అనుమానం వచ్చి ప్రశ్నించగా యాభై మద్యం బాటిల్ అక్రమంగా తరలిస్తునన వ్యక్తి కొత్తరేగ గ్రామానికి చెందిన వ్యక్తి ఇది గమనించిన ఎస్.ఐ వ్యకి ంతని అరెస్టు చేసి అతని వద్ద ఉనన యాభై మద్యం బాటిల్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినుట్ల ఎస్.ఐ వెలమల ప్రసాదరావు చెప్పారు.

## ఘనంగా పోలీసు వారోత్సవాలు

**బొబ్బిలి, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ ఆదేశాల మేరకు బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐ కటకం సతీష్‌కుమార్, ట్రాఫిక్ ఎస్.ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కూడలిలో ఆనందో బ్రహ్మ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులతో నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం వాహనదారులకు అవగాహన కల్పించారు. పోలీసు సంఘ విద్రోహ శక్తులుతో యుద్ధం జరిగేటప్పుడు ఉపయోగించే ఆయుధాలు, డాగ్ విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. .ఈ కార్యక్రమంలో మింది విజయ్‌మోహన్,గంగాధర్‌మాష్టర్,దూపం వాసు తదితర ఉత్సా వంతులు పోలీసుఅమరవీరులు సేవలను కొనియాడారు. వీరందరకు డిఎస్పీ శ్రీనివాసరావు సన్మానించారు.

## కబ్జాలకు పాల్పడతే చర్యలుతీసుకొంటాం

**బొబ్బిలి:అక్టోబర్27ప్రభాతవార్త:**

కబ్జాలకు ఎవరైనా పాల్పడితే చర్యలుతప్పవుఅని తాహాశీల్దార్ శ్రీను హెచ్చరించారు.గ ఆదివారం బిఎస్ఆర్ ప్రాపర్టీస్ యాజమాన్యం కబ్జా చేసిన చెరువును తాహాశీల్ధార్ ఎం శ్రీను రెవిన్యూ యంత్రాంగం వెంటనే స్పందించి ప్రభుత్వ హెచ్చరిక బొర్డులు అమరిచ్చారు. కజ్జాకు గురాయన బాగాన్ని చదును చేసి హెచ్చరిక బోర్డులు అమర్చారు. ఈకార్యక్రమంలో సిఐ పార్టీకార్యవర్గం సబ్యులు కోటఅప్పన్న తదితరులు సాల్గొన్నారు.

## మరి ఇలా అయితే ప్రమాదాలు జరగవా?

**శృంగవరపుకోట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**



మరి ఇలా అయితే ప్రమాదాలు జరగవా మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ చీడిపాలెం గ్రామంలో ఈ దృశ్యం చోటు చేసుకుంది. పక్క పక్కనే రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఇక విద్యుత్ వైర్లు అయితే ఒకదానిపై మరోకటి దర్శనమిస్తున్నాయి గాలులు సమయంలో ఈ రెండు స్తంబాల వైర్లు కలిసిపోయి పెద్ద ప్రమాద వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని ఏ సమయంలో ఏం జరుగుతుందోనని గ్రామస్తులు బయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై చాలాసార్లు విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్ళామని అయినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## "కిక్" ఏదీ!!



**సాలూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**

ఎట్టకేలకు కూటమి సర్కార్ కొత్త మద్యం విధానం అమలులోకి రావడం లైసెన్స్ దక్కించుకున్న లిక్కర్ కింగ్‌లు వెంటనే ప్రైవేటు వైన్‌షాపులు ఏర్పాటు చేయడం చక చక జరిగింది. కాకపోతే మద్యం రేట్లు తగ్గి నాణ్యమైన మద్యం దొరుకుతుందని ఎంతగానో ఎదురు చూసిన మందుబాబులకు ప్రైవేటు వైన్‌షాపులలో అవే బ్రాండ్లు పాత రేటు ఉండటంతో ఖంగు తిన్నారు. ఎందుకంటే ప్రైవేటు వైన్‌షాపుల్లో 99కే క్వార్టర్ ఉంటుందని ఎంతో ఆశగా వెళ్ళిన మద్యం ప్రియుల మీద ప్రభుత్వం నీళ్ల జల్లడంతో నిరాశకు లోనయ్యారు. అంతేకాకుండా జై బ్రాండ్ల స్థానంలో ప్రీమియం బ్రాండు ఉంటాని టిడిపి కూటమి సర్కార్ ఎంతో నమ్మించిందని ఫీలవుతున్నారు. ఇప్పటికైనా తమ కష్టాలు తీరుతాయి ఆకున్న మందుబాబులు ఎంతో ఉత్కంఠభరితంగా ఎదురు చూశారు కాని చేసేది లేక పాత ధరకే కా ర్వటర్ కొంటూ ఊసురుమంటున్నారు. ఈ ప్రభుత్వంలో కూడా ఇదే పాలసీ కొనసాగితే రాబోయే రోజులలో బారీ మూల్యం చెల్లించుకుంటుందని మద ం ప్రీయులు ఊగిపోతున్నారు.

### ఎక్సైజ్ శాఖ సిఐ వివరణ ..

ఈ విషయాన్ని సాలూరు ఎక్సైజ్ సి.జి.దాస్‌వద్ద ప్రస్తావించగా పాత ప్రభుత్వం సరుకు ఈ వారం రోజుల్లో క్లియర్ అవుతుందన్నారు. అంతేకాకుండా ఈ నెలాఖరులోగా ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చి రేట్లు కూడా తగ్గే సూచనలు ఉన్నాయని వివరణ ఇచ్చారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన మంత్రి కొండపల్లి

**విజయనగరం అక్టోబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిఖ సాయం పొందిన గజపతి నగరం నియోజకవర్గంలో బొండపల్లి మండలం మరువాడ గ్రామానికి చెందిన వెల్దుర్తి సత్యం (70)కు రూ.2.215 లక్షలు విలువైన చెక్కును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. వెలు ్దర్తి సత్యం తీవ్రమైన కడుపునొప్పితో విజయ నగరంలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా వైద్య సహాయం కోసం మంత్రి శ్రీనివాస్ సిఫార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖ్వా చేసుకోగా, వారికి రెండు లక్షల ఇరవై ఒక్క వెయ్యి ఐదు వందల రూపాయలు ఆర్థిక సాయం లభించింది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా వెల్దుర్తి సత్యం తీసుకున్నారు. తన ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందటం సంతోషదగ్గ విషయమన్నారు. నాలాంటి వృద్దులు అబాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం దక్కడం శుభపరిణామని సత్యం తెలియజేశారు. అదేవిధంగా బొండపల్లి మండలానికి చెందిన గుల్లిపల్లి నవ్య, సురేష్ దంపతులకు 2.28 లక్షలు విలువైన చెక్కును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. విశాఖపట్నంలోని మెడికవర్ ఆసుపత్రిలో గుల్లిపల్లి నవ్య నెలలు నిండిన మగ బిడ్డకు జన్మనిచ్చింది. మగబిడ్డ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా వైద్య సహాయం కోసం మంత్రి శ్రీనివాస్ సిఫార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.2.28 లక్షలు ఆర్థిక సాయం లభించింది. తమ ఆర్థిక పరిస్థితులు దృష్టా ర్థా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందటం సంతోషించదగ్గ విషయమని ఆ దంపతులు తెలియజేశారు.

## ఉద్యాన రైతుకు బిందు సేద్యం వరం



**విజయనగరం అక్టోబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**

ఉద్యాన రైతులకు బిందు సేద్యం ఒక వరమని, దీనిని ప్రతి రైతు వినియోగించుకుని లబ్ది పొందాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు రైతులకు తొలి విడత బిందు తుంపసేద పరికరాలను పంపిణీ చేశారు. ఈ పరికరాల వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ బిందు సేద్యం వలన భూగర్బ జలాల పరిరోణతో పాటు విద్యుత్ వినియోగం, సాగు ఖర్చులో ఆదా అవుతుందని రైతుకు రాబడి అధికంగా వర్తిస్తుందని తెలిపారు. నీటి వసతి ఉన్నవారి ఎవరైనా ఈ పథకం కింద సూక్ష్మనీటి సేద్య పరికరాలు పొందుటకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఐపిపిడి లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామరావు, వ్యవసాయ ఉద్యాన అధికారులు రైతులు పాల్గొన్నారు.

## వెదురు అక్రమ దారులకు అడ్డే లే(రా)దా?

**మక్కువ, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**



మండలంలోని అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా వెదురు రవాణా సాగుతున్నప్పఇకీ అటవీ అధికారులకు ఎవరికి పట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని రిజర్వ్ ఫారెస్టు అటవీ ప్రాంత అంత అక్రమంగా నరికివేతకు గురై అక్రమ రవాణా కొన్నేళ్ళుగా కొనసాగుతూ వస్తుంది. గిరిజనులకు జీవనాధారంగా ఉనన వెదురు కాలా అక్రమార్కుల పాలన పడే గిరిజనుల పొట్ట కొడుతుందని పలువురు ఆవేదన చెందుతున్నారు. కొంతమంది రైతుల ముసుగులో అటవీ సిబ్బంది సహాయ సహకారాలతో కూడా ఈ విధమైన దందా కొనసాగుతున్నప్పటికీ సంబందిత అధికారులు పట్టించుకోలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిజమైన రైతులకు అవసరమని వెదురు తెచ్చుకుంటే వారిని అడ్డగించి కేసులు పెడతామంటూ బెదిరింపులు ఇదీ ఎక్కడ న్యాయమని పలువురు రైతులు కూడా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి వెదురు అక్రమ రవాణాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రణస్థలం, అక్టోబర్ 27ప్రభాతవార్త

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేదని ప్రముఖ సంఘ సేవకులు మేకా శ్రీనివాస్ అన్నారు. మండలం కేంద్రంలోని రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-1984 విద్యా సంవత్సరంలో ఆయనతో పాటు కలిసి చదివిన విద్యార్థులతో అదే పాఠశాలలో ఆదివారం ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. సుమారు 40ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. 40ఏళ్లు తరువాత బాల్య మిత్రులందరినీ ఒకేచోట కలవడానికి ఎంతగానో శ్రమించిన తోటి విద్యార్థి మేకా శ్రీనివాస్‌ను తోటి విద్యార్థులంతా అభినందించారు.

## రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా శ్రీనివాసరావు

రణస్థలం, అక్టోబరు 27ప్రభాతవార్త



రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా నారాయణశెట్టి శ్రీనివాసరావు ఏకగ్రీవం గా ఆదివారం ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళింగ కోమట్ల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నాను. కళింగ కోమట్ల సంఘం ద్వారా తాను చేపట్టిన సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కులం కన్నా సమాజం గొప్పదని, సమాజం కన్నా దేశం గొప్పదనే భావనతో తాను పని చేస్తానని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన మహిళ హోంగార్డుకు మెరుగైన వైద్యం అందించాలి

### -హోంగార్డును పరామర్శించిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

ఆముదాలవలస, అక్టోబర్ 27 ప్రభాతవార్త



శనివారం ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళ హోంగార్డు తమ్మినేని రేవతిని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పరామర్శించారు. ఈ మేరకు మెరుగైన చికిత్స హోంగార్డు రేవతికి అందించాలని వైద్యాధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. శనివారం సరుబుజ్జిలి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో జొన్నవలస గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి హోంగార్డు రేవతి తీవ్రంగా గాయపడింది. ఆముదాలవలసలో హాస్పిటల్‌లో ప్రథమ చికిత్స అందించిన అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాలతో మెరుగైన వైద్యం అందించేందుకు శ్రీకాకుళం పట్టణంలో మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి గాయపడిన హోంగార్డును పరామర్శించేందుకు పట్టణంలోని మెడికవర్ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదంలో గాయపడిన రేవతిని పరామర్శించి ప్రమదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను ఆసుపత్రి వైదు ్యలను జిల్లా ఎస్పీ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎవరూ ఆందోళన చెందవద్దని, అవసరమైతే ఇంకనూ మెరుగైన వద్యం అందిస్తామని, గాయపడిన వారిని శ్రద్ధగా చూసుకోవాలని సూచించారు. రేవతిది మున్సిపాలిటీలో ఒకటవ వార్డు జగ్గుశాస్త్రులపేట గ్రామం. జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ సి.హెచ్.వివేకానంద, సీఐలు ఇమ్మాన్యుల్‌రాజు, ఉమామహేశ్వరరావు ఉన్నారు.అడిగి తెలుసుకున్నారు.

## ఇదేనా..! ప్రజలకు మీరన్న దీపావళి కానుక

### పేదలపై 6వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం మోపడం -వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆముదాలవలస, అక్టోబర్ 27 ప్రభాతవార్త



రాష్ట్రంలో గల పేద, మధ్య తరగతి ప్రజలపై అదనపు సర్దుబాటు చార్జీల పేరున 6వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం మోపడం అన్యాయమని, ఇది చంద్రబాబు మార్క్ పాలన అని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. స్థానిక ఆముదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు తనకు అధికారం ఇస్తే విద్యుత్ చార్జీలు పెంచనని ఊదరకొట్టిన వ్యక్తి, అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే మాట మార్చి విద్యుత్ చార్జీలు పెంచుకోవడానికి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు అనుమతులు ఇచ్చారని రవికుమార్ పేర్కొన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ప్రతిసారి విద్యుత్ చార్జీలు భారీగా పెంచడం పరిపాటి అని గతంలో విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసనగా ర్యాలీ తీసిన రైతులపై కాల్పులు జరిపించిన బషీర్‌బాగ్ ఘటన ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని రవికుమార్ అన్నారు. ప్రశ్నిస్తానని రాజకీయాల్లోకి వచ్చిన పవన్‌కళ్యాణ్ తన పదవిని కాపాడుకోవడం కోసం రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను నిలదీయకుండా చంద్రబాబు మోచేతి నీళ్లు తాగుతున్నారని, కనీసం జనసేన కార్యకర్తలకు జరుగుతున్న అవమానాలను కూడా పవన్‌కళ్యాణ్ పట్టించుకోవడం లేదని రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ ఐదు నెల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రచార విభాగం శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో తారాస్థాయికి రాజకీయ కక్షలు

శ్రీకాకుళం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



పలాస నియోజకవర్గంలో రాజకీయ కక్షలు తారాస్థాయికి చేరాయి. పోలీస్‌స్టేషన్‌లోనే వైసీపీ నేతలపై టీడీపీ వర్గీయులు దాడి చేశారు. శనివారం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అనుచరుడు వైసీపీ నేత అల్లు రమణపై టీడీపీ వర్గీయులు హత్యాయత్నానికి ప్రయత్నించారు. టీడీపీ నేత దాడి నుంచి తప్పించుకున్న మాజీ మంత్రి అప్పలరాజు అనుచరుడు అల్లు రమణ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కాశీబుగ్గ స్టేషన్‌కు వెళ్లాడు. దాడికి ప్రయత్నించిన కత్తితో పాటు ఫిర్యాదు ఇవ్వడానికి స్టేషన్‌కు వచ్చిన వైసీపీ నేతలు అల్లు రమణ, మొదలవలస మన్మథరావులపై టీడీపీ నేతలు దాడి చేశారు. మన్మథరావు చొక్కా చింపి విచ్చలవిడిగా కొట్టారు. అల్లు రమణపై కూడా పిడిగుద్దులు కురిపించారు. ఈ సంఘటన జరుగుతున్న సమయంలో టీడీపీ సీనియర్ నేతలు కూడా అక్కడే ఉన్నారు. వీరభద్రపురంకు చెందిన టీడీపీ నేత కొర్ల విష్ణుచౌదరి ఈ దాడి చేసినట్లు వీడియోల ద్వారా తెలుస్తోంది. పోలీస్ స్టేషన్‌లో దాడి జరిగినప్పుడు కేవలం ఒకే ఒక కానిస్టేబుల్ మాత్రమే అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో 15 మందికి పైన సిబ్బంది ఉన్నా మిగతా వారు అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా వేడుక చూసినట్టు అనిపిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న స్థానికంగా ఉన్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలుసుకున్న పోలీసులు గృహనిర్బంధంలో ఉంచడానికి ఆయన ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. దీంతో జిఎంఈలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడి కొంత సమయం ఆ ప్రాంతమంతా కార్యకర్తలు మరియు పోలీసులతో గందరగోళంగా మారింది. పోలీస్‌స్టేషన్‌లోనే కొట్టడాన్ని ఒకింత ఆశ్చర్యం కలిగిస్తుందని స్థానిక ప్రజలు గుసగుసలు ఆడుకుంటున్నారు.

## నవంబర్ నుంచి నైపుణ్య గణన : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



నవంబర్ మొదటి వారం నుంచి జిల్లాలో నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్)కు శ్రీకారం చుడుతున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నైపుణ్య దేశంలోనే తొలిసారి మన రాష్ట్రంలో చేయబోతున్న ఒక గొప్ప ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 29వ తేదీన జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, దీని కోసం మాస్టర్ ట్రైనర్ల ఎంపిక ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. పూర్తిస్థాయి శిక్షణ అనంతరం వారంతా మండల, మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో మండలస్థాయిలో ఉన్న సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇస్తారని, సంబంధిత వివరాలు నైపుణ్యం అనే అప్లికేషన్ (యాప్) ద్వారా సేకరిస్తారన్నారు. పరిశ్రమల అవసరాలు మానవ వనరుల వివరాలు బేరీజు వేసుకుని తగిన ప్రణాళికలు రూపొందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో వున్న 15 నుంచి 59 వయసు మధ్య ఉన్న నైపుణ్యం గల వ్యక్తుల వివరాలు సేకరించి తద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ గణన పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, జిల్లా ఉపాధి అధికారిని నోడల్ అధికారులుగా నియమించామని, సచివాలయ సిబ్బందిని ఇందులో భాగస్వాములుగా చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

కోటబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



ఉచిత ఇసుక ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పలువురు తెలుగుదేశం నాయకులు ఆదివారం పాలాభిషేకం చేశారు. కోటబొమ్మాళి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## దీపావళి పండుగ జరుపుకునే సందర్భంలో ప్రజలకు జిల్లా పోలీస్ వారి సూచనలు

శ్రీకాకుళం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



దీపావళి పండుగ జరుపుకునే సమయంలో ఎంత కాంతి, ఆనందాన్ని ఇస్తుందో, వికటిస్తే అంతే చీకటిని, విషాదాన్ని తెచ్చిపెట్టి అవకాశం ఉంది. ప్రమాదాలేమీ లేకుండా కేవలం వేడుకగా సంబరంగా దీపావళి పండుగ జరుపుకొనుటకు ముఖ్యంగా పిల్లల విషయంలో మరియు కళ్లు, చెవులు, శరీరంను కాపాడుకునే విషయంలో జిల్లా పౌరులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి కోరారు. బాణాసంచా అమ్మకాలు అనుమతులు పొందిన తర్వాతే అమ్మకాలు చేయాలి. బాణాసంచా అక్రమంగా తయారుచేయడం, నిల్వ ఉంచడం, అమ్మడం, కొనడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం. అట్టి చర్యలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయి. గుర్తింపు పొందిన, నాణ్యమైన బాణాసంచాను అమ్ముతున్న షాప్ వద్ద కొనడం శ్రేయస్కరం. పెద్దశబ్దాలతో పేలే టపాకాయలు కాకుండా చాలా తక్కువ శబ్దంతో వెలుగులు కురిపించే వాటిని కాల్చడం మంచిది. కాలని, పేలని బాణాసంచాపై వంగి చూడడం చేయకూడదు. బాణాసంచా వంటగదుల్లోనూ, పొయ్యి, గ్యాస్ సిలెండర్లు ఉన్న ప్రాంతాల్లో ఉంచకూడదు. పిల్లలు కాలుస్తున్నప్పుడు పెద్దలు పక్కనే ఉండి జాగ్రత్తగా వారిని చూసుకోవాలి. బాణా సంచా కాల్చే సమయంలో ముందు జాగ్రత్తగా బకెట్‌లో నీళ్లు, ఇసుకను పక్కనే ఉంచుకోవాలి. ఒక సమయంలో ఒక క్రాకర్ను మాత్రమే వెలిగించాలి సరిగా కాల్చని బాణాసంచా మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదు. బాణాసంచా కాల్చే ప్రదేశంలో మండే పదార్థాలు ఉంటే వాటిని వెంటనే తొలగించాలి. బాణాసంచా కాల్చే సందర్భంలో చర్మం కాలితే కంగారు పడకుండా తొలుత గాయంపై నీళ్ల ధారగా పడేలా కడగాలి. మంట తగ్గేవరకు అలా కడిగి అప్పుడు వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లాలి. ప్రమాదవశాత్తు కంటికి ఏదైనా గాయం అయినప్పుడు ఒక కన్ను మూసి ప్రమాదానికి గురైన కంటి చూపును స్వయంగా పరీక్షించి చూసుకోవాలి. ఏ మాత్రం తేడా ఉన్నా వెంటనే కంటి వైద్యున్ని సంప్రదించాలి. కాలిన గాయాలు తీవ్రమైతే బాధితులకు ఒక్కోసారి శ్వాస సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. అలాంటప్పుడు కంగారు పడకుండా వీలైనంత త్వరగా వైద్యుని దగ్గరకు తీసుకు వెళ్లాలి.

## అ'పూర్వ' కలయిక

### పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంతబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మండలంలో నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1982-83వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్తులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులతో జరిగిన ఈ సంబరానికి ఆనాటి ఉపాధ్యాయులు చెన్నూరు విజయనందరాజా, రామకృష్ణారావు శర్మ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులందరినీ గుర్తు పెట్టుకుని ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని బొమ్మాన రవికుమార్, లోపింటి రాజశేఖరం, పివిఎస్ గిరిధర్‌రావు, కొంచాడ దామోదరరావు, కె.పి.రంగారావు, డి.బేబి, ప్రకాష్‌లు దగ్గరుండి నిర్వహించారు.

## గంజాయితో పట్టుబడ్డ నలుగురు అరెస్ట్

ఆముదాలవలస, అక్టోబర్ 27 ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణ పరిధిలోని కంద్రవీధి దారిలో ఉన్న స్మశానవాటిక వద్ద గంజాయితో నలుగురు వ్యక్తులను ఎస్‌ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారితో పాటుగా ఉన్న మరో ముగ్గురు తప్పించుకుని పారిపోయినట్లు వారిని గుర్తించామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని డిఎస్‌పి వివేకానంద తెలిపారు. ఆదివారం డిఎస్‌పి వివేకానంద విలేకర్లతో మాట్లాడుతూ అరెస్ట్ అయిన వారిలో శ్రీకాకుళం షేక్ అరీఫ్, పర్లాకిమిడికి చెందిన సాకిపల్లి పవన్, కంద్రవీధికి చెందిన కారుణ్య జగదీష్‌లతో పాటు ఓ మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై వెంకటేష్‌కు అందిన సమాచారం మేరకు కంద్రపేట వెనుక ఉన్న స్మశానవాటిక వద్దకు గంజాయి తీసుకు వస్తారని సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకుని అనుమానిత వ్యక్తులను గుర్తించి పట్టుకునే లోపు ముగ్గురు వ్యక్తులు తప్పించుకు పారిపోయినట్లు డిఎస్పీ వివరించారు. వారి వద్ద నుంచి 5 కేజీల 200 గ్రాములు గంజాయి పట్టుకుని వారి స్నేహితులతో స్మశానవాటిక వద్ద ఉండగా సమాచారం మేరకు ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు వివరించారు. వారి వద్ద నుంచి 18 వందల నగదు, రెండు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లు, ఒక కీప్యాడ్ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని చిన్న వయసులో మత్తుకు బానిసై జీవితాలు పాడు చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు నిత్యం గస్తీ తిరిగి మాదకద్రవ్యాలు తరలిస్తున్న వారిని పట్టుకుంటున్నామని వివరించారు. మైనర్ బాలుడుని జువైనల్ కోర్టుకు తరలించినట్లు వారిని కోర్టుకు తరలిస్తున్నామని తెలిపారు.

## వీరఘట్టంలో ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

వీరఘట్టం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



వీరఘట్టం మేజర్ పంచాయతీలో రెండో రోజు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఆదివారం 13, 14 వార్డుల పరిధిలోని షరాబులవీధి, కుమ్మరివీధి, బీసీ కాలనీ, హరిజన వీధుల్లో పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అకుంఠిత దీక్షతో ముందుకు సాగి శతశాతం సభ్యత్వ నమోదు కార్యక్రమం అయ్యే విధంగా కృషి చేయడమే కాకుండా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో పాలకొండ నియోజకవర్గం ఉండాలని వారంతా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంపు శేఖర్, వాకముళ్ల అప్పలరాజు, సాదు నారాయణరావు, వాకముళ్ల గోపాలరావు, రాజేష్, వెంకీ మరియు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిక్సూచి పుస్తకాన్ని ఆవిష్కరించిన డీఈఓ

వీరఘట్టం, అక్టోబర్ 27 ప్రభాతవార్త



ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులు కోసం తయారు చేసిన దిక్సూచి పుస్తకాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.తిరుపతినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం సులభతరంగా సులువైన పద్ధతిలో చదవడానికి వీలుగా ఈ పుస్తకాన్ని తయారు చేయడం జరిగిందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ పుస్తకంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఉప విద్యాశాఖాధికారి రాజ్‌కుమార్, డీసీఈబీ సెక్రటరీ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు, సమగ్ర శిక్ష ఏఎస్ఓ హరిప్రసాద్ మరియు ఫోరమ్ ప్రతినిధులు సతీష్‌కుమార్ రావేళ్ల సంతోష్‌కుమార్, శైలజ, రాజారావు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీని వీడి టీడీపీలోకి చేరిన 15 కుటుంబాలు

సంతకవిటి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు, సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను ఆధ్వర్యంలో ఆదివారం సంతకవిటి మండలం, కాకరాపల్లి పంచాయతీ, కాకరాపల్లి గ్రామం నుంచి మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వావిలపల్లి రామకామేశ్వరరావు, వావిలపల్లి సీతారాం, వావిలపల్లి శ్రీరాములు, వావిలపల్లి బాలకృష్ణ, వావిలపల్లి రామకృష్ణ, చాపల సోమేశ్వరరావు, లోలుగు చిన్నంనాయుడు, గేదెల ఆదినారాయణ, ముంజేటి అప్పారావు, ముంజేటి ధర్మారావు వీరితో పాటు 15 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరాయి. వారికి కోళ్ల అప్పలనాయుడు పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దన్నాన భావనారాయణ, వావిలపల్లి సూరిబాబు, కాకరాపల్లి పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అక్షయ పాత్రకు గిరిజన ఆశ్రమ పాఠశాలలు పగ్గాలు

సీతంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త



జిల్లాలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలు పోస్ట్మెట్రిక్ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మినీ గురుకులాలు నిర్వహణ అక్షయపాత్రకు కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనసంక్షేమ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రాజెక్ట్ అధికారులు డీడీలు సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గురుకుల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులతో ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిడ్‌డే మీల్స్ తరహాలో గిరిజన వసతి గృహాలు కూడా విద్యార్థులకు అందజేసే భోజనం అక్షయపాత్ర నిర్వహణకు అప్పగించడానికి అవసరమైన సాధ్యసాధ్యాలను సమావేశంలో ప్రస్తావించినట్లు అధికారులు స్పష్టం చేశారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలో 74 గిరిజన వసతి గృహాల్లో 15వేల మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 3 నుంచి 5వ తరగతి వరకు భోజన నిర్వహణ కింద రూ.1250 లు, 6 నుంచి 10 తరగతి వరకు రూ.1400లు, ఆపై చదువులకు రూ.1600లు మెనూ చార్జీలు కింద ప్రభుత్వం నెలకు ఒక్కొక్క విద్యార్థికి చెల్లిస్తుంది. రూపాయికే కిలో బియ్యం, సబ్సిడీ కింద అందజేస్తున్నారు. వారంలో రెండు రోజులు చికెన్, ఐదు రోజులు ఉడకబెట్టిన గుడ్డు, పాలు, అరటిపండు నాణ్యమైన భోజనం అందజేయవల్సి ఉంది. వీటి నిర్వహణ పాఠశాలకు చెందిన డిప్యూటీ వార్డెన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అయితే విద్యార్థులకు అందజేసే మెనూ సక్రమంగా అమలు జరగడం లేదని అనేక ఆరోపణలు రావడంతో అక్షయపాత్రకు వీటి నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్లయితే కొంత వరకు ఇబ్బందులు తప్పుతాయని మెనూ అమలు సక్రమంగా లేని పక్షంలో వారిని ప్రశ్నించే అవకాశం ఉంటుందని నిరుద్యోగులకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని జిల్లాలో ఒకే తరహాలో మెనూ అమలు జరుగుతుందని భావనకు ప్రభుత్వం వచ్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు ఇప్పటికే సిద్ధమయ్యారు. అక్షయపాత్ర నిర్వహణ వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిసింది. ఈ విషయమై గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ప్రశ్నించగా అక్షయపాత్రకు నిర్వహణ బాధ్యతలు అప్పగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన ్న మాట వాస్తవమేనని ఆయన స్పష్టం చేశారు.

## అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపిన స్పందన ఫౌండేషన్

సంతబొమ్మాళి, అక్టోబర్ 27 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం బడేకుప్పన్నపేటకు చెందిన కేపీ స్పందన ఫౌండేషన్ నేడు జబ్బు బారిన పడి ప్రమాదానికి గురై, కష్టాల్లో ఉండి పూట గడవటం కష్టమైన అభాగ్యులకు సాయం అందించారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్రకు చెందిన సింతిరి శ్రీరాములు కుటుంబానికి, టెక్కలి ఎన్టీఆర్ కాలనీకి చెందిన సవర ఆనందరావు కుటుంబానికి ఒక నెలకు సరిపడా 25 కేజీల బియ్యంతో పాటు 35 రకాల నిత్యావసర వస్తువులు, తక్షణ మందుల ఖర్చుల నిమిత్తం 2వేలు రూపాయలు అందజేశారు. ఈ సాయాన్ని బడే శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చారు. సమస్య ఏదైనా సత్వరమే స్పందించి సాయం అందించడమే మా లక్ష్యమని అధ్యక్షులు షన్ముఖరావు, సర్పంచ్ భూషణరెడ్డి మరియు శివారెడ్డి, సూర్య ప్రకాష్, సింహాచలం మరియు ఇతర సభ్యులు తెలియజేశారు.

## చెకుముకి సైన్స్ పోటీల్లో జలుమూరు మోడల్ స్కూల్‌కు జిల్లా ఫస్ట్

జలుమూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు సందర్భంగా పరీక్షలు నిర్వహించారు. జెవివి జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి గొంతు గిరిధర్ చెకుముకి సైన్స్ సంబరాలను ఆవిష్కరించారు. చెకుముకి పోటీలలో 30 మండలాలు రెండు పట్టణాల నుంచి 72 టీంలతో 216 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జిల్లా స్థాయి విజేతలుగా ప్రభుత్వ విభాగం నుంచి ప్రథమస్థానం జలుమూరు మండలం కరవంజి మోడల్ స్కూల్ విద్యార్థులు రావాడ హేమ శిరీష (10వ తరగతి), రండి ఎర్రంనాయుడు (9వ తరగతి), తర్ర ధరణి (8వ తరగతి) విజయం సాధించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్‌పట్నాయక్, ఉపాధ్యాయులు బి.లక్ష్మీనారాయణ, కృష్ణారావు, కోర్ని నారాయణరావు, సంగీత, గిరి, బి.శోభారాణి, లుకలాపు భవాని అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులు నవంబర్ 9, 10 తేదీల్లో రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాల పోటీల్లో పాల్గొంటారని కామేశ్వరరావు, గిరిధర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ప్రసాదరావు, చెకుముకి సంబరాలలో జిల్లా ఫస్ట్ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అనారోగ్య బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

జలుమూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని అల్లాడ గ్రామానికి చెందిన మొజ్జాడ కృష్ణవేణి అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న ఆమెకు 50వేలు సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందించి ఆదుకున్నారు. చల్లవానిపేట, లింగాలవలస సర్పంచ్‌లు పంచరెడ్డి రామచంద్రరావు, దుంగస్వామిబాబు, వంశధార మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కింజరాపు సత్యనారాయణ, నాయకులు, సనపల రమణమూర్తి, బుద్ది నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమలు కాని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు

సీతంపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త

మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ పార్వతి ఆదేశాలు అమలు కాని పరిస్థితి నెలకొంది. సీతంపేట మండలం దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దురు వైద్యాధికారులు విధులు నిర్వహించవల్సి ఉన్నప్పటికీ ఒకరే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. రెండో వైద్య అధికారిని బత్తిలి నుంచి దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటేషన్‌పై బత్తిలి పిహెచ్‌సి నుంచి నియామకం చేయడం జరిగిందని డిఎంహెచ్‌ఓ స్పష్టం చేశారు. అయినప్పటికీ ఇంత వరకు ఎవరు జాయిన్ అవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో తానే విధులు నిర్వహిస్తున్నానని ప్రస్తుత వైద్యాధికారి డాక్టర్ భాను ప్రతాప్ స్పష్టం చేశారు. దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 12 సబ్‌సెంటర్లు ఉండగా వీటి పరిధిలో 128 గ్రామాలు 22వేల జనాభా ఉన్నారు. ప్రతిరోజు వివిధ ఆరోగ్య సమస్యలపై 50 వరకు రోగులు వైద్య నిమిత్తం ఆసుపత్రికి వస్తున్నారు. వీటితో పాటు ఒక వైద్య అధికారి, 104 అంబులెన్స్‌కు విధులు నిర్వహించి మరో వైద్యాధికారి ఆసుపత్రిలో రోగులకు సేవలు అందజేయవల్సి ఉంది. అయినప్పటికీ ఒక్క వైద్యాధికారి విధులు నిర్వహించడం పూర్తిస్థాయిలో ఆసుపత్రిలో సేవలు అందజేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి రెండో వైద్యాధికారి నియామకం చేపట్టి ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ వెంకునాయుడు కోరారు.

## సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

శ్రీకాకుళం, అక్టోబర్ 27 ప్రభావతార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులతో శ్రీకాకుళం జిల్లాలో గ్రాండ్ హోటల్‌లో యూనివర్శిటీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులు వారి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డీన్ ప్రఫుల్ కుమార్‌పండా మాట్లాడుతూ స్కిల్ నైపుణ్యత కల్పించే పెద్దపెద్ద కంపెనీల్లో ఉద్యోగం కల్పిస్తున్నామని అన్నారు. ఇలా మరెన్నో ఉద్యోగాలు, వ్యాపారాలకు శిక్షణ ఇస్తామని తెలిపారు. దానితో పాటు ఉద్యోగ నియామకాలు, విద్యా సంబంధమైన సమస్యలు గురించి వివరించారు. స్మార్ట్ వ్యవసాయం, పవువైద్యం, ఫార్మశి, నర్సింగ్, ఇంజనీరింగ్‌తో పాటు కొన్ని విభాగాలకు చెందిన కోర్సులు మా యూనివర్శిటీలో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా డీన్ ప్లేస్మెంట్ కామేశ్వరరావు కంపెనీల గురించి, ఉద్యోగాల గురించి వివరించారు.

28-10pg10exHNJ.qxd OK:28-10pg10exHNJ.qxd 1/1/02 5:53 AM Page 1



# రెజ్లింగ్‌లో భారత్‌కు మూడు పతకాలు



**ఢిల్లీ:** ప్రపంచ అండర్-23 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు పతకాల పంట పండింది. ఒక్క ఆదివారం రోజునే వివిధ విభాగాల్లో 3 పతకాలు భారత్ రెజర్లకు దక్కగా, మరో పతకం ఖాయమైంది. అంతకు ముందు శుక్రవారం భారత్ రెజ్లర్లు 2 కాంస్యాలు గెలుచుకున్నారు. దీంతో ఓవరాల్‌గా భారత్ ఖాతాలో 5 పతకాలు చేచాయి. అల్బేనియాలో జరుగుతున్న రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ మహిళా రెజ్లర్ అంజలి 59 కేజీల విభాగంలో రజత పతకం కైవసం చేసుకుంది. మహిళల 59 కేజీల విభాగం సెమీ ఫైనల్లో ఇటలీకి చెందిన అరోరా రూసోపై విజయం సాధించిన అంజలి, తుది పోరులో ఉక్రెయిన్ రెజ్లర్ సోలోమియా చేతిలో ఓటమిపాలు కావడంతో రెండో స్థానంలో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 55 కేజీల పురుషుల విభాగంలో చిరాగ్ ఫైనల్‌కు దూసుకెళ్లి మరో పతకం ఖాయం చేశాడు. 55 కేజీల గ్రీకో రోమన్ విభాగంలో రామచంద్ర మోర్ కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. అంతేకాకుండా మహిళల 68 కేజీల విభాగంలో మౌని క సైతం కాంస్యత పతకాన్ని చేజిక్కించుకుంది. ఇక పురుషుల 55 కేజీల ఫైన ల్లో కిర్గిస్తాన్‌కు చెందిన అడిమాలిక్ కరాచొవ్‌తో చిరాగ్ తలపడనున్నాడు. 18 ఏళ్ల చిరాగ్ ప్రికార్వర్టర్ ఫైనల్లో 6-0తో జపాన్‌కు చెందిన ఒజావా గుకుటోపై గెలిచాడు. క్వార్టర్స్‌లో కజికిస్తాన్‌కు చెందిన లబుస్ లబాటిరోవ్‌పైన, సెమీ ఫైనల్లో కజికిస్తాన్‌కే చెందిన అలాన్ ఒరల్‌బేక్‌పై గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. అభిషేక్ 61 కేజీలు, సుజీత్ 70 కేజీల విభాగంలో కాంస్య పతకా కోసం పోటీ పడనున్నారు.

## ప్రపంచ టీటీ ఛాంపియన్‌షిప్‌లో..
# క్వార్టర్ ఫైనల్లోకి మనిక బత్రా

### నిరాశ పరిచిన శ్రీజ





**ఢిల్లీ:** ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ స్టార్ మహిళా టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మనిక బత్రా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అయితే తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజకు మాత్రం నిరాశే ఎదురైంది. తొలి రౌండ్‌లోనే శ్రీజ పరాజయం పాలైంది. ఫ్రాన్స్‌లోని మౌంట్‌పలియెర్‌లో జరుగుతున్న ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో మనిక తన కన్నా ఎంతో మెరుగైన స్థానంలో ఉన్న రొమేనియా స్టార్ బెర్నాడెట్ సాక్స్‌కు షాకిచ్చింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక 3-1 (11-9), 6-11, 13-11, 11-9)తో టోర్నమెంట్ 8వ సీడ్ ప్రపంచ 14వ ర్యాంకర్ బెర్నాడెట్‌ను కంగుతినిపించింది. ఇద్దరు చెరో గేమ్ గెలిచి పోటాపోటీగా దూసుకెళ్తున్న తరుణంలో 3వ గేమ్‌లో మనిక పోరాటపటిమ మ్యాచ్‌లో గెలిచేందుకు దోహదం చేసింది. రెండు గేమ్ పాయింట్లను కాపాడుకున్న ఆమె ప్రత్యర్థిని ఓడించి 2-1తో అధిక్యంలో నిలిచింది. 4వ గేమ్‌లోనూ ఇదే ఆట తీరును కొనసాగించి మ్యాచ్‌లో గెలిచింది. మెరుగైన రొమేనియర్ క్రీడాకారిణిని 29 నిముషాల్లోనే ఓడించింది. ఈ మ్యాచ్‌కు ముందు ముఖాముఖీ పోటీల్లో 5-5తో సమంగా నిలువగా, తాజా విజయంతో భతర్ ప్లేయర్ 6-5తో పై చేయి సాధించింది. పారిస్ ఒలిపింక్స్‌లోనూ భారత్ స్టార్ 3-2తో బెర్నాడెట్ సాక్స్‌ను ఓడించింది. ఇక తొలి రౌండ్ పోరులో శ్రీజ 2-3 (11-6, 7-11, 1-11, 11-8, 8-11)తో ప్రపంచ 13వ ర్యాంకర్ ప్యూర్టోరికోకు చెందిన అడ్రియాన డియాజ్ చేతిలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్‌లోలన మనిక, చైనాకు చెందిన ప్రపంచ 21వ ర్యాంకర్ క్వియన్‌తో తలపడనుంది. మరో ప్రిక్వార్టర్స్‌లో ఆమ ఎ 3-0తో చైనాకే చెందిన టాప్ షీడ్ వాంగ్ యిది ని ఓడించింది.



# జోహర్ కప్ హాకీలో భారత్‌కు కాంస్యం

**ఢిల్లీ:** సుల్తాన్ జోహర్ కప్ అండర్-21 అంతర్జాతీయ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో భారత్‌జట్టు కాంస్య పతకం కైవసం చేసుకుంది. మలేషియా వేదికగా జరిగిన జోహర్ కప్ పోరులో భారత్ జట్టు షూటౌట్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి కాంస్యం ఖాతాలో వేసుకుంది. గోల్‌కీపర్ విక్రమ్‌జిత్ సింగ్ ప్రత్యర్థి మూడు గోల్స్ ప్రయత్నాలును అడ్డుకోవడంతో భారత్ జట్టు విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్టు రెండేసి గోల్స్ చేయగా, ఫలితం తేల్చేందుకు నిర్వహించిన షూటౌట్‌లో భారత్ 3-2తో గెలుపొందింది. షూటౌట్‌లో భారత్ తరపున గుర్‌జోత్ సింగ్, మన్‌మీత్‌సింగ్, సౌరభ్ ఆనంద్ గోల్ కొట్టారు. అంతకు ముందుకు భారత్ తరపున దిల్ రాజ్ సింగ్ 11వ నిముషంలోను, మన్‌మీత్ సింగ్ 20వ నిముషంలోను ఒక్కో గోల్ చేయగా, న్యూజిలాండ్ తరపున బ్రౌన్ 51వ నిముషంలోనూ, జాంటీ ఎల్మ్స్ 57వ నిముషంలోనూ చెరో గోల్ చేశారు. ఆరంభం నుండి మ్యాచ్‌పై పట్టు కొనసాగించిన భారత్ జట్టు చివరి క్వార్టర్‌లో ప్రత్యర్థికి కోలుకునే అవశాం ఇంచ్చింది.

# వరల్డ్ టెస్ట్‌లో భారత్ సంక్లిష్టం

### 6 మ్యాచ్‌ల్లో గెలిస్తేనే ఫైనల్‌కు ఛాన్స్



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో ఓటమి టీమిండియాను సంక్లిష్ట పరిస్థితుల్లో నెట్టేసింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో వరుసగా మూడోసారి ఫైనల్‌పై కన్నేసిన టీమిండియాకు బ్యాక్ టు బ్యాక్ ఎదురు దెబ్బ తగిలింది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో టీమిండియా ఫైనల్ ఛాన్స్‌లు మరింత కష్టాల్లో పడ్డాయి. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిలో టీమిండియాపై ఓటమి ప్రభావం చూపింది. పట్టికలో టీమిండియా అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ పాయింట్ల పర్సంటేజ్‌లో తగ్గుదల చోటు చేసుకుంది. ఇప్పటి వరకూ ఆడిన 13 టెస్టుల్లో 8 విజయాలు సాధించింది. మరో4 మ్యాచ్‌లో ఓడి, ఒకటి డ్రాగా ముగించింది. దీంతో టీమిండియా ఖాతాలో 98 పాయింట్లు ఉన్నాయి. అయితే న్యూజిలాండ్‌తో పోటమి ఫలితంగా పాయింట్ల పర్సంటేజ్ 68.06 నుండి 62.82 శాతానికి పడిపోయాయి. రెండోస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా 62.50 శాతంతో భారత్ దరిదాపులకు చేరింది. ఈ రెంటి మధ్య కేవలం 0.32 శాతం మాత్రమే తేడా ఉంది. ఈ నేపధ్యంలో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే ఏదైనా మ్యాజిక్ జరగాల్సిందే. ఎందుకంటే ఫైనల్‌కు చేరడానిక టీమిండియాకు ఇంకా మిగిలిన 6 మ్యాచ్‌లన్నింటిలోనూ విజయం సాధించాల్సి ఉంది. అందులో స్వదేశంలో న్యూజిలాండ్‌తో 1 మ్యాచ్, ఆస్ట్రేలియా గడ్డపై 5 టెస్టులు ఆడాల్సి ఉంది. భారత్ ఇతరుల ఫలితాలపై ఆధారపడకుండా వరుసగా మూడోసారి ఫైనల్‌కు అర్హత సాధించాలంటే 70 శాతం పాయిట్ల పర్సంటేజ్ ఉండాల్సిందే. అటే మిగిలిన 6 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్‌లోనూ టీమిండియా ఓడిపోకూడదు.ఇందులో 5 గెలిచి, 1డ్రా చేసుకున్నా భారత్ జట్టు 71.05 పాయింట్ల శాతానికి చేరుకుని నేరుగా ఫైనల్‌లోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. అలాగ 6 మ్యాచ్‌ల్లో 4 గెలిచినా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. కానీ ఇక్కడ ఇతర జట్ల ఫలితాలు ఆధారంగా ఉంటాయి. న్యూజిలాండ్‌తో చివరి టెస్టు, ఆస్ట్రేలియాపై 3-2తో భారత్ గెలిస్తే ఈ శాతం 64.04 శాతంగా ఉంటుంది. అయితే ఇక్కడ శ్రీలంకపై ఆస్ట్రేలియా 2-0తో గెలవాల్సి ఉంటుంది. అలాగే 6 మ్యాచ్‌ల్లో భారత్ 5 కంటే తక్కువ గెలిచినా, దక్షిణాఫ్రికా తదుపరి అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలవకూడదు. ఎందుకంటే దక్షిణాఫ్రికా తదుపరి 5 మ్యాచ్‌లు గెలిస్తే ఆ శాతం 69.44 శాతంగా ఉంటుంది. ఇందువల్ల భారత్ జట్టు ఫైనల్ రేస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ లెక్కన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని భారత్ 4-0 లేదా 5-0తో కైవసం చేసుకోవాలి. అది దాదాపు అసాధ్యమే అవుతుంది. లేదా 2 మ్యాచ్‌లో విజయం సాధించి, మిగిలిన 4 టెస్టులను డ్రా గా ముగించుకుంటే 60 వృాతం పాయింట్ల పర్సెంటేజ్‌తో ఉంటుంది. అయితే అప్పుడు ఇతర జట్ల ఫలితాపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 4వ స్థానంలో కొనసాగుతోంది. 10కి గాను 5 మ్యాచ్‌ల్లో నెగ్గి, మరో 5 టెస్టుల్లో ఓడింది. దీంతో ప్రస్తుతం 60 పాయింట్లు, 50.00 శాతం పర్సంటేజ్‌తో ఉంది. న్యూజిలాండ్ ఇంకా 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ఫైనల్ అవకాశాలు ఉంటాయి.

# వెస్టిండీస్ విజయం

### 8 వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

**ఢిల్లీ:** శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల్లో 8 వికెట్ల తేడాతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన వెస్టిండీస్ ఘన విజయం సాధజంచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తొలుత శ్రీలంకను బ్యాటింగ్‌కు అహ్వానించాడు. అయితే శ్రీలంక స్కోర్ 17.2 ఓవర్లలో 81-1 వద్ద వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించింది. ఆ తర్వాత దాదాపు రెండు గంటల తర్వాత మ్యాచ్ మళ్లీ తిరిగి ప్రారంభమైంది. మ్యాచ్‌కు 23 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత



ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 156 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కుశాల్ మెండీస్ 22 బంతుల్లో 56 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్, నిస్సాంక 56 పరులతో హాఫ్ సెంచరీలతో మెరిశారు. అనంతరం డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం వెస్టిండీస్ టార్గెట్‌ను 23 ఓవర్లలో 195 పరుగులుగా నిర్ణయించారు. ఈ భారీ లక్ష్యాన్ని వెస్లిండీస్ సునాయసంగా ఛేదించింది. 22 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి కరేబియన్లు ఊదిపడేశారు కాగా మూడేళ్ల తర్వాత విండీస్ వన్డే జట్టులోకి వచ్చిన ఓపెనర్ ఎవిన్ లూయిస్ విధ్వంసకర సెంచరీతో చలరేగాడు. కేవలం 61 బంతుల్లోనే 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో లూయిస్ 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, సర్ఫెన్ లూథర్ ఫర్డ్ 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50 పరుగులు చేసి మెరుపు హాఫ్ సెంచరీ సాధించాడు. ఇక ఈ ఓటమితో వెస్టిండీస్ వైట్‌వాష్ నుండి తప్పించుకుంది. అదే విధంగా తొలి 2 వన్డేల్లోనూ విజయం సాధించిన శ్రీలంక 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది.

# వాణిజ్యం

# ఆఫీస్ స్పేస్‌కు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** కార్యాలయ వసతుల లీజింగ్ (ఆఫీస్ స్పేస్)కు బలమైన డిమాండ్ కొనసాగుతోంది. సెప్టెంబరు త్రైమాసికంలో దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రముఖ పట్టణాల్లో 24.8 మిలియన్ చదరపు అడుగుల మేర (ఎస్‌ఎఫ్‌టి) ఆఫీస్ లీజింగ్ నమోదైంది. క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 66శాతం పెరిగింది. ఆఫీస్ స్పేస్ లీజింగ్ మార్కెట్ చరిత్రలో త్రైమాసికం వారీ ఇది రెండో గరిష్ట స్థాయి. ఈ యేడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో 66.7 మిలియన్



ఎస్‌ఎఫ్‌టి మేర లీజింగ్ నమోదైంది. పూర్తి యేడాదికి 80 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి దాటి పోతుందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ సంస్థ అంచనా వేసింది. గతేడాది టాప్-8 పట్టణాల్లో 74.5 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజు లావాదేవీలు నమోదయ్యాయి. 2018లో 49.1 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి, 2019లో 67.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి, 2020లో 46.6 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి, 2021లో 50.4 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి, 2022లో 72 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి చొప్పున లీజింగ్ నమోదైంది.

జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ మార్కెట్ గణాంకాలతో కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఒక నివేదికను విడుదల చేసింది. మార్కెట్ మూలాలు బలంగా ఉండడంతో భారతఆఫీస్ మార్కెట్లో లీజింగ్ అసాధారణ స్థాయిలో కొనసాగుతోంది. టాప్-8 పట్టణాల్లో వేకెన్సీ రేటు తక్కువగా ఉండడం ఆఫీస్ వసతులకు బలమైన డిమాండ్‌ను సూచిస్తోంది అని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఇండియా సిఇఒ అన్షుల్ జైన్ తెలిపారు. ఈ వృద్ధిలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జిసిసిల) కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆవిష్కరణలు, వృద్ధికి కీలక అవుట్ సోర్స్ మార్కెట్‌గా భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తున్నాయని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక తెలిపింది. ఇటీవలి కాలంలో సగటు త్రైమాసికం లీజింగ్ 20 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంటోందని, 2024 మొత్తం మీద లీజింగ్ 80 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిని దాటుతుందని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ టెనెంట్ రిప్రజెంటేషన్ ఎండి వీరబాబు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో సరఫరా పరిమితంగా ఉన్నట్లు చెప్పారు. సమీప కాలంలో సరఫరా పెరగొచ్చని, అయినా సరే డిమాండ్ ఎక్కువగా ఉంటుందన్నారు. టాప్-8 పట్టణాల్లో వేకెన్సీ రేటు 17.1 శాతంగా సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైంది. ఇది 14 త్రైమాసికాల కనిష్ట స్థాయి కావడం విశేషం. జూన్ త్రైమాసికంతో పోలిస్తే 0.60 శాతం మేర వేకెన్సీ రేటు తగ్గింది. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్ పట్టణాల గణాంకాలు ఈ నివేదికలో ఉన్నాయి.

# యుపిఐ వర్సెస్ యుపిఐ వాలెట్ మధ్య తేడా?

**ముంబై, అక్టోబరు 27:** దేశంలో నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఐ చెల్లింపుల విధానం అంతకంతకూ వృద్ధి చెందుతోంది. మొబైల్ నంబర్ ద్వారా బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకుని సులభంగావినియోగించుకునే అవకాశం ఉండడంతో చాలామంది ఈచెల్లింపుల విధానంలోకి మారారు. ఇంకా మారుతున్నారు. దీంతో జేబులో నగదు తీసుకెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో యుపిఐ చెల్లింపుల విధానాన్ని మరింత సురక్షితంగా, సులభంగా మార్చడంలో భాగంగా ఎన్‌పిసిఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఎప్పటికప్పుడు మార్పులు తీసుకుంటోంది. ఇందులో భాగంగా చిన్న చిన్న లావాదేవీల కోసం 'యుపిఐ వాలెట్' విధానాన్ని ఈ మధ్యే ప్రవేశ పెట్టింది. యుపిఐపేమెంట్లతో పోలిస్తే యుపిఐ వాలెట్ పేమెంట్లు మరింత సౌకర్యవంతంగా, పలు విధాలా సురక్షితంగా ఉంటాయి.



యుపిఐలో వినియోగదారుడు తన బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. యుపిఐ వాలెట్‌లో బ్యాలెన్స్‌ను యుపిఐ నుంచి ట్రాన్స్‌ఫర్ చేసుకోవాల్సి ఉంటుంది. యుపిఐలో బ్యాంకు ఖాతాలను అనుసంధానించుకుంటే, యుపిఐ వాలెట్‌లో యుపిఐకి లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. యుపిఐ విధానంలో ట్రాన్స్‌ఫర్ చేసే నగదు బ్యాంకు ఖాతాల నుంచి కట్ అవుతుంది. అయితే యుపిఐ వాలెట్‌లో మాత్రం వాలెట్ నుంచి అవతలి వ్యక్తి బ్యాంకు ఖాతాకు బదిలీ అవుతుంది. యుపిఐ వాలెట్‌ను ఉపయోగించి చిన్న చిన్న లావాదేవీలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఒక ట్రాన్సాక్షన్‌లో గరిష్టంగా రూ.1000 మాత్రమే పంపించే అవకాశం ఉంటుంది. ఒక రోజులో గరిష్టంగా రూ.10వేల వరకు పంపించవచ్చు. కాబట్టి ఇందులో సైబర్ మోసాలు జరిగినా రిస్క్‌లో ఉండే డబ్బు తక్కువగా ఉంటుంది. ఇక యుపిఐ వాలెట్‌లో యుపిఐ మాదిరిగా డబ్బు బదిలీ చేసే ప్రతిసారీ పిన్‌ను ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. దీంతో చెల్లింపులను వేగంగా, సులభంగా చేసేందుకు అవకాశం ఉంది. కిరాణా దుకాణాలు, టీస్టాల్ వంటి చిన్న ఖర్చులకు యుపిఐ వాలెట్ ప్రయోజకరంగా ఉంటుంది. మొత్తంగా యుపిఐ వాలెట్ పరిధి తక్కువే అయినా భద్రత, సౌలభ్యం విషయంలో కాస్త మెరుగనే చెప్పుకోవాలి.

# ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై సంస్థల శ్రద్ధ

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఇటీవల కీలక కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగులు పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకోవడం దేశీయ కార్పొరేట్ రంగంలో కీలక చర్చకు దారితీసింది. దీంతో చాలా కంపెనీలు ఉద్యోగుల శ్రేయస్సు, ఉత్పాదకత పై ప్రభావాన్ని చూపే వారి మానసిక ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించాయి. ఇప్పటికే పలు కంపెనీలు ఆఫీసు ఒత్తిడిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోగా, ఇటీవలి ఘటనలతో మరి కొన్ని కంపెనీలు ఈ అంశంపై దృష్టిసారించాయి. ఉద్యోగులు ఇతర కంపెనీలకు వెళ్లకుండా, సంస్థ వృద్ధికి ఆటంకం కలగకుండా ఉండేందుకు తగిన వాతావరణం కల్పించాలని భావిస్తున్నాయి. దానికోసం మెంటల్ హెల్త్‌డేస్, కౌన్సిలింగ్ సర్వీసెస్‌తో పాటు మేనేజర్లు తమ టీమ్‌కు సరైన సూచనలు చేసేవిధంగా శిక్షణ అందించడం మొదలు పెట్టాయి. అంతేకాకుండా ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా రహస్యంగా కౌన్సిలింగ్, సపోర్ట్ ఇవ్వడం కోసం ఎంప్లాయి అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఇఎపి) వంటి కార్యక్రమాలని అమలు చేస్తున్నాయి. దీనిద్వారా ఉద్యోగులకు అవసరమైన సహాయాన్ని, వారితో పాటు కుటుంబసభ్యులకు కూడా సహకారం అందిస్తున్నాయి. 24 గంటల పాటు ఇఎపి కౌన్సిలింగ్ సపోర్ట్ ఉద్యోగులకు లభిస్తుందని అన్నారు. గత సంవత్సరం మెంటల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ కోషియంట్ ఎట్ వర్క్‌ప్లేస్ 2023 సర్వే, దేశంలోని కార్పొరేట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ల గురించి అధ్యయనం చేసింది. దాదాపు 48శాతం కార్పొరేట్ ఉద్యోగులు తాము మానసిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నట్లు చెప్పారు. వారిలో 56శాతం మహిళా ఉద్యోగులు మరింత ఎక్కువ ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా 35-45 యేళ్ల వయస్సు గలవారు దాదాపు 50శాతం మంది ఒత్తిడి వల్ల వారు ఉత్పాదకతలో వెనుకబడి ఉన్నారని అధ్యయం పేర్కొంది. ఈ ఒత్తిడి




అత్యధికంగా ఇ-కామర్స్ రంగంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ రంగంలో 64శాతం మంది ఉద్యోగులు సవాళ్లు ఉన్నాయని చెప్పారు. ఇతర ప్రభావిత రంగాలలో ఎఫ్‌ఎంసిజి 56శాతం, ఆటోమొబైల్, హెల్త్‌కేర్ 55శాతం, హాస్పిటాలిటీ 53శాతం, బిపిఒ 47శాతం, బ్యాంకింగ్ 41శాతం, విద్య 39శాతం, ఈట్ 38 శాతం మంది ఆయా కంపెనీల్లో పని ఒత్తిడి ఉన్నట్లు ధృవీకరించారు.

# స్టాక్ మార్కెట్‌పై జెరోధా సిఇఒ సలహాలు!

**ముంబై, అక్టోబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇటీవల భారీగా పడిపో తున్న నేపథ్యం లో స్టాక్‌బ్రోకింగ్ సంస్థ జెరోధా వ్యవస్థాపకుడు నితిన్ కామత్ ఇన్వెస్టర్లకు సలహా ఇచ్చారు. సరైన రిస్క్ మేనేజ్‌మెంట్‌తోనే స్టాక్ మార్కెట్లో లాభాలు పొంద వచ్చన్నారు. మార్కెట్ ట్రెండ్‌కు తగిన వ్యూహం అనుసరించిన వారు త్వరగా నష్టపోతారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తన ట్విటర్‌లో కొన్ని అంశాలను పంచుకున్నారు. 'ఈక్విటీ మార్కెట్లో దాదాపు 20 యేళ్ల అనుభవం ఉంది. సరైన రిస్క్ మేనేజ్‌మెంట్ లేనివారు లాభాలు ఆర్జించడం ఇప్పటి వరకు చూడలేదు. మార్కెట్ ట్రెండ్‌కు తగిన ప్రణాళిక లేకుండా ట్రేడింగ్ చేసేవారు త్వరగా నష్టపోతారు. మార్కెట్ రిస్క్‌లకు తగిన విధంగా పోర్ట్‌ఫోలియోను నిర్వహించాలి. లేదంటే డబ్బు సంపాదించడం కష్టం. రిస్క్ తక్కువగా తీసుకుంటే రిటర్నులు కూడా అందుకు అనుగుణంగానే తక్కువ ఉంటాయి. అలాగని ఎక్కువ రిస్క్ తీసుకోవడం ప్రమాదం. కొన్నిసార్లు మొత్తం డబ్బు నష్టపోవాల్సి వస్తుంది. కాబట్టి రిస్క్ నిర్వహణ చాలా ముఖ్యం. పోర్ట్‌ఫోలియో ఆధారంగా రిస్క్ మేనేజ్‌మెంట్ ఉండాలి. ఇది ట్రేడర్, ఇన్వెస్టర్ క్రమశిక్షణపై ఆధారపడి ఉంటుంది అని కామత్ అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా ఎన్నికలు, పెరుగుతున్న ఎఫ్‌ఐఐ అమ్మకాలు వెరసి స్టాక్ మార్కెట్‌లు ఇటీవల భారీగా నష్టపోతున్నాయి. దీర్ఘకాలంలో రాబడులు ఆశించే ఇన్వెస్టర్లకు ఇలా మార్కెట్‌లు నష్టపోతుండడం మంచి అవకాశంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో మరిన్ని ఎక్కువ స్టాక్‌లు తక్కువ ధరకే లభించే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

# దేశంలో డిజిటల్ చెల్లింపుల హవా

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** గతంలో బయటకు వెళితే జేబులో డబ్బులు పెట్టుకుని వెళ్లేవారు. అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు ఎటిఎం కార్డును ఉంచుకునేవారు. కానీ ఇప్పుడు కేవలం స్మార్ట్‌ఫోన్ జేబులో ఉంటే చాలా అన్ని పనులూ చక్కబెట్టవచ్చు. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటే అన్ని రకాల షాపింగ్‌లు చేయవచ్చు. పేదవారి నుంచి సంపన్నుల వరకూ తమ పరిధిలో డిజిటల్ లావాదేవీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో గత మూడేళ్లలో డిజిటల్ చెల్లింపపులు దాదాపు రెట్టింపు అయ్యాయని ఆర్‌బిఐ నివేదిక చెబుతోంది. దేశంలో జరుగుతున్న డిజిటల్ చెల్లింపులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధ్యయనం చేసింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరిగాయని వెల్లడించింది. ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, గడచిన మూడేళ్లలో డిజిటల్ చెల్లింపులు రెట్టింపు అయ్యాయి. అయితే నగదు చెల్లిం పులు ఇప్పటికీ 60శాతం ఉండడం విశేషం. 2021 మార్చి ముగింపునాటికి 14 నుంచి 19 శాతంగా ఉన్న డిజిటల్ చెల్లిం పులు 2024 మార్చి నాటికి దాదాపు 40 నుంచి 48శాతానికి చేరాయి. అంటే దాదాపు మూడేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. ఆర్‌బిఐ కరెన్సీ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన ప్రదీప్ భూయాన్ తెలిపిన వివరాల ప్రకారం, 2021 జనవరి-మార్చి మధ్య కాలంలో ప్రైవేట్ వినియోగంలో నగదు చెల్లింపుల వాటా 81 నుంచి 86 శాతం నమోదైంది. అదే 2024లో అదే సమయానికి 52 నుంచి 60శాతానికి పడి పోయింది. ఫిజికల్, డిజిటల్ చెల్లింపు రీతులను అధ్యయనం చేసే క్యాష్ యూసేజ్ ఇండికేటర్ ద్వారా ఈ విషయాన్ని అధ్యయ నం చేశారు.



దీని ద్వారా 2011 నుంచి 2024 వరకూ ప్రజల ఖర్చు వివరాలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం 2016లో 500, 1000 రూపాయల నోట్లను రద్దు చేసిది. ఆ సమయంలో యుపిఐ విధానాన్ని అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఆర్థిక లావాదేవీలకు ఇబ్బంది కలుగకుండా ఈ చర్యలు తీసుకుంది. అయితే 2020లో కొవిడ్ సమయంలో డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్నాయి. వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే లావాదేవీలలో యుపిఐ వాటా 2020-2021లో 33శాతం ఉండేది. అది 2023-24 నాటికి 69శాతానికి గణనీయంగా పెరిగిపోయింది. సాధారణంగా నగదు చెల్లింపులు జరిగినప్పుడే చిల్లర సమస్య ఎక్కువగా ఉంటుంది. ఆ విషయంలో వ్యాపారస్తుడు, కొనుగోలుదారుడి మధ్య వాగ్వాదాలు కూడా జరిగేవి. డిజిటల్ పేమెంట్ విషయంలో ఆ ఇబ్బంది ఉండదు. డబ్బులను ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయడం చాలా సులువుగా ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.